



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శనివారం, 31 జనవరి 2026

పేజీలు 16




## నేడు అనంతలో
# తారల సందడి..

ఆర్డిటి స్టేడియం వేదికగా శ్రేయాస్ గ్రాండ్ ఆధ్వర్యంలో అనంత ప్రీమియర్ లీగ్..

నాలుగు జట్లలో 60 మంది క్రికెట్ ఆడనున్న కళాకారులు..

ఉదయం 7:45 గంటలకు మ్యాచ్ ప్రారంభం.. ఎల్లో వర్సెస్ గ్రీన్ జట్ల మధ్య తొలి మ్యాచ్..

బహుమతుల ప్రధానానికి హాజరుకానున్న సినీ హీరోలు శ్రీకాంత్, తరుణ్

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** అనంతపురం క్రీడా గ్రామం వేదికగా శ్రేయాస్ గ్రాండ్ ఆధ్వర్యంలో క్రికెట్ అసోసియేషన్ తెలుగు టెలివిజన్ జట్లు అనంత ప్రీమియర్ లీగ్ లో పాల్గొననున్నాయి. శుక్రవారం సాయంత్రం స్థానిక రైల్వే స్టేషన్ వద్దనున్న శ్రేయాస్ గ్రాండ్ హోటల్లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కళాకారులు లోహిత్, ప్రభాకర్, బిగ్ బాస్ భరణి, నందు, కల్కి రాజ్, శ్రీరామ్, శివ తదితరులు మ్యాచ్ వివరాలను వెల్లడించారు. నాలుగు జట్లుగా 60 మంది కళాకారులు అనంత ప్రీమియర్ లీగ్ లో పాల్గొననున్నారు. లాటరీ పద్ధతి ద్వారా మ్యాచ్ల నిర్వహణను ఎంపిక చేశారు. తొలి మ్యాచ్ శనివారం ఉదయం 7:45 గంటలకు ఎల్లో వర్సెస్ గ్రీన్ జట్ల మధ్య జరగనుంది. 11:30 గంటలకు రెండో మ్యాచ్ రెడ్ వర్సెస్ బ్లూ జట్ల మధ్య జరుగుతుంది. ఈ రెండు మ్యాచ్లలో విజేతగా నిలిచిన జట్లు

# ఐసిడిఎస్ లో నిజాయితీకి పాతరే!




- ధర్మవరంలో అవినీతి తిమింగలాలకు కూటమి రెడ్ కార్పెట్
- వైసిపి ముసుగులో ఆ సామాజిక వర్గ అధికారులు నిలువుదోపిడి
- నిక్కచ్చిగా వ్యవహరించే బీసీ ఉద్యోగులకు బదిలీ వేటు
- కూటమి ద్వారా ఉపశమనం పొందాలని చూసిన ఉద్యోగులకు నిరాశే
- కూటమి ప్రభుత్వంలోనూ ఆ ఉద్యోగులదే పై చేయి

“ శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: సత్య సాయి జిల్లాలోని ధర్మవరం పుట్టపర్తి నియోజకవర్గం కూటమి ప్రభుత్వ పాలన ఉందా లేదా వైసిపి పాలన సాగుతోందా అన్న అనుమానాలు జిల్లాలోని ప్రతి ఒక్కరిలో రేకెత్తిస్తున్నాయి. కూటమి ప్రభుత్వంలోని నాయకుల వ్యవహారం చూస్తుంటే ఇది నిజమని చెప్పక తప్పదు. ఈ రెండు నియోజకవర్గాల్లో నీతి నిజాయితీకి తావు లేదనిపిస్తోంది. ఇప్పటికీ వైసీపీ ప్రభుత్వంతో అంటగాగిన ఉద్యోగులే చలామణి కావడమే కాదు... పెత్తనం కూడా వారిదే సాగుతూ ఉండడం... వారి పెత్తనాన్ని గాని వారి అవినీతిని గాని ప్రశ్నించిన తోటి ఉద్యోగులను చిత్రహింసలు గురి చేయడం అవసరమైతే ఉన్నతాధికారులకు వారిపై లేనిపోనివి నూరి పోసి బదిలీలు సస్పెండ్లు చేయించడం పరిపాటిగా మారుతోంది. ”

గత ప్రభుత్వ హయాంలో ఎందరో ఉద్యోగులు నానా బాధని పడ్డారు. వైసిపి సామాజిక వర్గానికి చెందిన ఉద్యోగుల చేతిలో నలిగిపోయారు... ఎప్పుడు ఎప్పుడు ప్రభుత్వ మారుతుందా మన కష్టాలు తీరుతాయని భావించిన వారు ఎందరో. అయితే కూటమి ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు నాయకులు తీసుకుంటున్న నిర్ణయాలు ఆ ఉద్యోగుల్లో తీవ్ర ఆవేదన ఆందోళన కలిగించేలా వ్యవహరిస్తున్నారు. తమ నియోజకవర్గంలో అవినీతి అక్రమాలకు తావివ్వకుండా నీతి నిజాయితీగా వ్యవహరించే అధికారులకు పెద్దపీట వేయాల్సింది పోయి అవినీతి తిమింగలాలకు తమ నియోజకవర్గాల్లో రెడ్ కార్పెట్ వేయడం పలువురిలో ఆందోళన ఆగ్రహావేశాల వ్యక్తం అయ్యే పరిస్థితి ఏర్పడింది.

### వైసిపి వీరవిధేయులదే హవా?

టిడిపి జనసేన బిజెపి పార్టీలతో కూడిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వైసిపి వీర విధేయ అధికారులదే హవా కొనసాగుతున్నడం ఇప్పటికీ పలువురులో ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అవినీతి అక్రమాల్లో ముందుండే వైసీపీ వీరయ్య అధికారులకే కూటమి నాయకులు ముందుండి తమ నియోజకవర్గం లోకి ఆహ్వానిస్తుండడం పలువురిలో ఆగ్రహ వేషాలు వ్యక్తం అవుతున్నాయి. అంతకు ఈ రెండు నియోజకవర్గాల్లో కూటమిపాలన ఉందన్న విషయాన్ని ఎప్పుడో ఆ కూటమి నాయకులు కార్యకర్తలు మరిచిపోయారని ఆ కార్యకర్తలే పేర్కొంటుండడం గమనార్హం.

02

## వేపరాల చెరువులో
# రూ.కోటి విలువైన మట్టి దోపిడీ

- అడ్డగించిన రైతులు, చెరువు ప్రెసిడెంట్
- తనిఖీ చేసిన రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం
- వెయ్యి టిప్పర్ల మీటర్ల మట్టి తరలింపు
- లెక్కలు తేల్చిన జలవనరుల శాఖ అధికారులు
- జేసీబీని సీజ్ చేసిన పోలీసులు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** అవినీతికి, అక్రమాలకు కాదేది అనర్హం అనే చందంగా రాయదుర్గం నియోజకవర్గంలో దందాలు సాగుతున్నాయి. అందులో భాగంగా మట్టి దందా కూడా ఒకటి. గురువారం రోజున డి.హీరేహాళ్ మండలంలోని హులికల్లు గ్రామ చెరువులో అక్రమ మట్టిదందాకు బ్రేక్ పడకముందే వేపరాల చెరువులో మట్టి దందా బహిర్గతం అయింది. చెరువుల నుండి రాత్రివేళ ట్రిప్పర్లతో కర్నాటకలోని మొలకాల్మూరుకు అక్రమంగా మట్టి తరలిపోతోంది. ఈ దందా అందరికీ తెలిసీ జరుగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. చెరువులో మట్టిని భూమి సారవంతం కోసం రైతులు తమ పొలాల్లోకి వేసుకోవాలంటే సవాలక్ష ఆంక్షలు పెట్టే అధికారులు ఇతర రాష్ట్రాలకు తరలిపోతుంటే చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.



అక్రమ మట్టి తవ్వకాలపై కొలతలు వేయిస్తున్న అధికారులు

02

## ఆరోగ్యశ్రీ పేరుతో..
# అక్రమ వసూళ్లు

- వారి మామూలు వారికి అందుతున్నాయని విమర్శలు
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో దౌర్భాగ్యం
- ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని గైనిక్ విభాగంలో వసూళ్ల పర్వం





02

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ జనవరి 30

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా లో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గైనిక్ విభాగంలో ఏకంగా ఆరోగ్యశ్రీ పేరుతో క్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. కొందరు సిబ్బంది ఏకంగా గైనిక్ విభాగానికి సంబంధించి ప్రసాదం జరిగిన అనంతరం ప్రభుత్వం ద్వారా లభించే 6000 రూపాయల కోసం ఇక్కడ అడ్మిషన్ అయిన వెంటనే వంద రూపాయలు మొదలుకుని సంబంధిత గర్భిణీ యొక్క వివరాలను అప్ లోడ్ చేయడానికి మరో రెండు వందల రూపాయలతో ఏకంగా బహిరంగ వసూళ్లకు పాల్పడుతున్న ఘటన తీవ్ర దుమారం రేపింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఈ వ్యవహారం అత్యంత యదేచ్ఛగా సాగుతున్న నేపథ్యంలో దీని వెనక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఉన్నతాధికారుల ప్రమేయంతోనే ఈ వ్యవహారం సాగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అంటేనే ఇక్కడి ఉన్నతాధికారుల వసూళ్ల పర్వం ఏమాత్రం ఆగడం లేదు.**

### ఆసుపత్రికి వస్తే పీక్కు తింటున్నారు..

కిందిస్థాయి సిబ్బంది మొదలుకొని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో లక్షల రూపాయలు జీతం తీసుకునే సిబ్బంది ఉద్యోగులతో సహా ప్రతి ఒక్కరూ ఇక్కడ వసూళ్లకు పాల్పడుతున్నారు. దొరికిన వాడు దొంగ దొరకనివాడు రాజా అనే తీరుగా ఇక్కడి




వ్యవహారం సాగుతోంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ అత్యంత దౌర్భాగ్యంగా కొనసాగుతున్న నేపథ్యంలో ఆరోగ్యశ్రీ పేరుతో యధేచ్ఛగా వసూళ్లకు పాల్పడుతున్నారు. అధికారులు కూడా దీనిలో తమ మామూలు వస్తే చాలు అన్నట్లుగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో వారి వ్యవహారం చాకచక్యంగా సాగుతోందని విమర్శిస్తున్నారు.



## పెనుకొండ ఆర్డీఓ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : పెనుకొండ పట్టణం లోని ఆర్డీవో కార్యాలయాన్ని శుక్రవారం శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో వివిధ విభాగాలను తనిఖీ చేయడం జరిగింది చేయడం. కార్యాలయంలోని రికార్డు రూమ్‌ను కలెక్టర్ స్వయంగా పరిశీలిం చారు. పాత రికార్డులు భద్రపరచడమే కాకుండా, కార్యాలయం ప్రాంగణాన్ని, రికార్డు గదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకుసూచించారు. పారదర్శకతను పెంచేందుకు ప్రతి ఫైల్‌ను తప్పనిసరిగా 'ఈ-ఆఫీస్' ద్వారానే పంపాలని సిబ్బందిని ఆదేశించారు. ఉద్యోగుల హాజరు పట్టికను తనిఖీ చేసి, సిబ్బందికి సమయపాలన పాటించాలని ఆదేశించారు.

## ఆరోగ్యశ్రీ పేరుతో..

# అక్రమ వసూళ్లు

▸▸ మొదటి పేజీ తరువాయి

### వ్యవహారం ఇలా సాగుతోంది

నగరంలోని రాణి నగర్ కు చెందిన వాణి అనే గర్భిణి ఈ నెల 20వ తేదీన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రసవం కోసం చేరింది. చేరిన వెంటనే ఆమెకు సంబంధించి వివరాలు అప్ లోడ్ చేయాలని వంద రూపాయలను ఇప్పించుకున్నాడు. అనంతరం ఈనెల 25వ తేదీన ఫోన్ పే కు రెండు వందల రూపాయలు వేయించుకున్నాడు. త్వరలోనే 6వేల రూపాయలు పడతాయని చెప్పి వాటికి సంబంధించిన జిరాక్స్ మొత్తం ఇప్పించుకున్నాడు. అసలు ప్రభుత్వం అందించే వాటికి ఇక్కడి ఆరోగ్యశ్రీ కి సంబంధించిన సిబ్బంది ఎలా వసూలు చేస్తారంటూ విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సంబంధిత అధికారులు కేవలం తమ క్యాబిన్లలో సేద తీరుతున్నారే తప్ప పట్టించుకునే నాథులు కరువయ్యారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో ఇంతటి దౌర్భాగ్యమైన పరిస్థితికి ఇక్కడి ఉన్నతాధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని విమర్శిస్తున్నారు.

## రోడ్డు భద్రత నియమాలు

# తప్పనిసరిగా పాటించాలి

– ఎస్కేయూ ఫార్మసీ కళాశాలలో విద్యార్థుల అవగాహన ర్యాలీ



**అనంతపురం మేజర్ న్యూస్ :** జాతీయ రహదారి మాస ఉత్సవాలలో భాగంగా శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఎన్ ఎస్ ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో శుక్రవారం రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఉపకులపతి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ ర్యాలీలో బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది, పరిశోధన విద్యార్థులు పోలీసులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ ద్వారా ప్రజలకు రోడ్డు భద్రత నియమాలను పాటించడం, హెల్మెట్ , సీటుబెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు. యువత రోడ్డు భద్రత విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో రోడ్డు భద్రతపై మరింత చైతన్యం పెంపొందించడమే లక్ష్యంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ ర్యాలీలో ఆర్టీవో సునీల్ , విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఈ. రమేష్ బాబు , ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. సోమశేఖర్ , ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. రామచంద్ర, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. పి. సత్య సౌమ్య , ధనుంజయ్, జోష్ణ , ఉష, హేమంత్, ఫార్మసీ, ఇంజనీరింగ్ బోధన, బోధనేతర సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్‌లో నిజాయతీకి పాతరే !

( మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికీ వైసిపి వారికే పనులు జరుగుతున్నాయి తాము ఏ కార్యాలయానికి వెళ్లిన అధికారులు కానీ కనీసం కిందిస్థాయి సిబ్బంది సైతం మాట్లాడితే దిక్కు దివాణం లేదంటూ వాపోయే పరిస్థితి నిత్యం ఇక్కడ చోటు చేసుకుంటుంది.



### ధర్మవరం చేరుకున్న ఐసిడిఎస్ అవినీతి తిమింగలాలు....

ధర్మవరం నియోజకవర్గానికి బదిలీపై వెళ్లి ఎంత తిన్న ఎంత దోచుకున్న ఎంత అవినీతికి పాల్పడిన అడిగే దిక్కు లేరని విషయాన్ని గ్రహించిన కొందరు అధికారులు కిందిస్థాయి సిబ్బంది గ్రహించినట్లు ఉంది. అందుకే కాబోలు నీతి నిజాయితీని వెళ్లగొట్టి బత్తలపల్లి ధర్మవరం ఐసిడిఎస్ క్లస్టర్లకు రానే వచ్చారు. ఇందులో ఓ మహిళ ఐసిడిఎస్ అధికారిని ఇక్కడ పనిచేసిన అనుభవాలు ఉన్నట్టు తెలుస్తోంది. తనకున్న పలుకుబడితో ఇక్కడ పనిచేస్తున్న అధికారిని తరిమికొట్టి ఇక నేనే నియంతనంటూ బాహాటంగా చెప్పుకునే పరిస్థితి ఇక్కడ ఏర్పడింది. ఈ అధికారిని ఎక్కడ పనిచేసిన వివాదాస్పదమే. పనిచేసిన చోటల్లా భారీ ఎత్తున అవినీతి అక్రమాలు సాక్షాలతో బయటపెట్టిన అవినీతి అధికారిని పై చర్యలు తీసుకోకపోవడం విచారకరం. ఇకనుంచి రాజకీయ అవినీతి పెత్తనానికి తెర లేపేందుకు ఓ అంగన్వాడి టీచర్ ద్వారా సర్వం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. రెండు ప్రజా సంఘాల మధ్య విభేదాలు సృష్టించేందుకు కూడా ప్రయత్నాలు సాగిస్తున్నట్లు సమాచారం. ఈ అధికారిని పనిచేసిన పుట్టపర్తి నల్లచెరువు ఓ డి సి క్లస్టర్లలో భారీ ఎత్తున అవినీతి అక్రమాలు చేయడంతో పాటు అదనంగా నిధులు కాజేశారన్న విమర్శలు ఉన్నాయి.

**నీతి నిజాయితీకి పాతర....** సత్య సాయి జిల్లా ఐసిడిఎస్ శాఖలో నీతి నిజాయితీకి తావు లేకుండా పోయింది. అందుకు ఇటీవల జరుగుతున్న పరిణామాలే ప్రధాన కారణంగా భావించవచ్చు. ఇక్కడ కొందరు అధికారులు అవినీతికి దూరంగా ఉన్న కష్టతరంగా మారింది. అవినీతిని ఎదిరించిన అందుకు ఫలితం బదిలీలు సస్పెండ్ లే. గతంలో జిల్లా శిశు సంక్షేమ శాఖలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదు. ప్రస్తుత జిల్లా ఉన్నతాధికారిని బదిలీపై వచ్చిన తర్వాత ఆమె తీసుకుంటున్న నిర్ణయాలు ఆ శాఖను భ్రష్టు పట్టించేలా ఉన్నాయి. ఈ ఉన్నతాధికారిని తన సామాజిక వర్గాన్ని ఏకం చేసి వైసిపి ముసుగు ధరించి ఆ మేడం చేస్తున్న అవినీతి అక్రమాలు వేధింపులు అన్నీ ఇన్ని కావు. తమ అవినీతి అక్రమాలను వ్యతిరేకిస్తే జిల్లా ఉన్నతాధికారులకు లేనిపోనివన్నీ నూరిపోసి బదిలీ వేటు వేయించడం లేదంటే చిత్రహింసలు కురిచేయడం పరిపాటిగా మారింది. వారి అవినీతి అక్రమాలకు కంట్లో నలుసుగా మారిన ఓ అధికారిని బదిలీ చేయించడం కోసం ఆ ఉన్నతాధికారిని చేసిన ప్రయత్నం చూస్తుంటే ఏ స్థాయిలో తెగించారన్నది స్పష్టమవుతుంది.

### ప్రజా సంఘాన్ని ఎరగవేసి....

జిల్లాలోని ఓ సిడిపిఓని బదిలీ చేయించడం కోసం వారు చేసిన నాటకం రక్తి కట్టిస్తోంది. తమకు అనుకూలంగా ఉండే పత్రికలతో పాటు ఓ ప్రజా సంఘాన్ని తమ సామాజిక వర్గాన్ని, ధర్మవరం రావడానికి ఇష్టపడ్డ మరో సిడిపిఓ, ఓ అంగన్వాడీ కార్యకర్తను చేరదీసి పక్క ప్రణాళికతో పలు ఆరోపణలు గుప్పించేలా చేసి బదిలీ వేటు వేయించడం ద్వారా పైశాచిక ఆనందం పొందే పరిస్థితి ఆ మేడం లో ఏర్పడడం పలువురిలో ఆగ్రహాన్ని తెప్పిస్తోంది.

# వేపరాల చెరువులో రూ.కోటి విలువైన మట్టి దోపిడీ

▸▸ మొదటి పేజీ తరువాయి



రాయదుర్గం మండలంలో అతిపెద్ద చెరువుగా పేరున్న వేపరాల చెరువు కింద ఆయకట్టు భూములు కూడా ఉన్నాయి. ఈ చెరువులో రేయనక,పగలనక అక్రమార్కులు జేసీబీలు, హిటాచీలతో మట్టిని తవ్వి, ట్రిప్పర్లతో రాత్రిపూట విచ్చలవిడిగా కర్నాటకకు తరలించి అక్రమార్జనకు పాల్పడుతున్నారని వేపరాల గ్రామస్థులు, రైతులు వాపోతున్నారు. అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోకపోవడంతో చెరువు ప్రెసిడెంట్ మరియు రైతులు, గ్రామస్థులు రాత్రి మట్టి తినే అక్రమార్కులను పట్టుకోవడానికి ప్రణాళిక వేసుకున్నారు. అందరూ కలిసి చెరువు వైపు వెళు తున్న రైతుల గురించి , ముందుగానే అక్కడక్కడ నియమించుకున్న అనుచరుల ద్వారా తెలుసుకున్న అక్రమ మట్టిదందాగాళ్లు ట్రిప్పర్లను బయటకు పంపించేశారు. అయితే జేసీబీ మాత్రం దొరికిందని రైతులు తెలిపారు. నిత్యం పది ట్రిప్పర్లతో సుమారు 50 నుండి వంద ట్రిప్పులు కర్నాటకకు తరలిస్తున్నారని రైతులు వన్నూరప్ప, వీరేష్, సురేష్ తో పాటు చెరువు ప్రెసిడెంట్ రాఘవేంద్ర గౌడ్ ఆరోపించారు. గత వారం రోజుల క్రితం కూడా రాత్రి పూట ట్రిప్పర్లను, జేసీబీని పట్టుకుని అధికారులకు అప్పగించి వెళ్లామని, అయినా ట్రిప్పర్లు రాత్రంతా మట్టిని తరలించాయని , దీనిపై ఎవరిని తప్పు పట్టాలో అంతర్మథనంలో పడిపోయామన్నారు.

అయినా వెనకడుగు వేయకుండా ఈ సారి కూడా రాత్రిపూట పట్టుకున్నా, రెవెన్యూ అధికారులకు సమాచారమిచ్చి, వారు పంపిన వీఆర్‌ఎ లతో కలిసి రాత్రంతా మేము కూడా కాపలా కాశామన్నారు. శుక్రవారం ఈ విషయాన్ని అధికారులకు సమాచారమిచ్చి వారు వచ్చే వరకు ఇక్కడే ఉన్నామన్నారు. దీంతో రెవెన్యూ శాఖ తరపున తహసీల్దార్ నాగరాజు, డీటీ శ్యాంరాయ్, ఆర్ ఐ రామాంజినేయులు, జలవనరుల శాఖ ( మైనర్ ఇరిగేషన్) డీఈ గీతాలక్ష్మి, జేఈ హరి, ఎస్ఐ ప్రసాద్ చెరువును పరిశీలించి ఒకచోట కొలతలు వేశారు. కొలతలు వేసిన ఒక చోట మాత్రమే 3,190 క్యూబిక్ మీటర్లు మట్టిని తరలించినట్లు అధికారులు లెక్కతేల్చారని వెల్లడించారు. అయితే ఇలాంటి గుంతలు ఇంకా నాలుగు చోట్ల ఉన్నాయని మొత్తం 9వేల క్యూబిక్ మీటర్ల మట్టిని తరలించారని, సుమారు 2వేల ట్రిప్పర్లకు పైగా మట్టి కర్నాటకకు తరలిపోయిందని రైతులతో పాటు చెరువు ప్రెసిడెంట్ ఆరోపించారు. ఈ మట్టిని కర్నాటకలోని మొలకాల్మూరులో రూ.11 వేలకు ఒక ట్రిప్పర్ ప్రకారం అమ్ముకుని సొమ్ముచేసుకుంటారని ఆరోపించారు. మేము అటకాయించిన జేసీబీని పోలీసులు సీజ్ చేశారని వారు తెలిపారు.

### 3,190 క్యూబిక్ మీటర్ల మట్టి తరలించారు

– గీతాలక్ష్మి జలవనరుల శాఖ డీఈ



గత నాలుగు రోజుల క్రితం చెరువును పరిశీలించి అక్రమంగా తరలించిన మట్టి ని కొలతలు వేసి లెక్కించాము. 2,540 క్యూబెక్ మీటర్ల మట్టి తరలిపోయింది. అదే చోట ఈ మధ్య అదనంగా తవ్విన గుంతలను శుక్రవారం మరొక్కమారు కొలతలు తీశాము. 650 క్యూబిక్ మీటర్లు తవ్వినట్లు గుర్తించాము. మొత్తం 3,190 క్యూబెక్ మీటర్ల మట్టి తరలిపోయినట్లు మా కొలతల్లో తేలింది. టిప్పర్ కు 4 క్యూబెక్ మీటర్ల ప్రకారం అయితే 797 టిప్పర్ల మట్టి తరలిపోయిందని అంచనా వేశాము. సంబంధించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ఉన్నతాధికారులకు నివేదిస్తాం.

### కఠిన చర్యలు తీసుకుంటాం

– నాగరాజు, తహసీల్దార్, రాయదుర్గం



ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని కర్నాటకకు తరలిస్తే సహించేది లేదు. రైతులు, లేదా ఇతర ప్రభుత్వ పనుల అవసరాల కోసం సంబంధిత జలవనరుల శాఖ లేదా రెవెన్యూ అధికారులతో అనుమతులు తీసుకుని, నిబంధనల మేరకు మాత్రమే మట్టిని తవ్వి తీసుకెళ్లవచ్చు. అలా కాకుండా అక్రమంగా తవ్వి, కర్నాటకకు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. మొదటి సారి అయితే అపరాధ రుసుం విధిస్తాం. పదే పదే చేస్తూ పట్టుబడితే వాహనాలను సీజ్ చేసి, తరలించే వారిపై కఠిన చర్యలకు ఉపక్రమిస్తాం.

## కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని

# ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యూటీ ఎంపిడిఓ



**నల్లమాడ,మేజర్ న్యూస్ :** మండల డిప్యూటీ ఎంపిడిఓ హాజీ వలి శుక్రవారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను అతనికి చేపట్టడం జరిగింది. వంటగది, విద్యార్థులకు మెనూ ఎలా అందిస్తున్నారు అన్న విషయాలను ఎస్ఓ లక్ష్మీతో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలని, నూరు శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు ప్రణాళిక ఏర్పాటు చేసుకొని విద్యార్థినీలకు బోధన అందించాలని తెలిపారు. విద్యార్థినుల పట్ల జాగ్రత్త వహించి మంచి విద్యాబోధన అందించాలని సూచిం చారు. వంట సిబ్బం దికి పలు సలహాలు సూచనలు తెలియజేసినట్లు వివరించారు. కార్యక్రమంలో కస్తూర్బా బాలికల విద్యాలయం సిబ్బంది ఉన్నారు.

# షేక్షానిపల్లిలో బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** భారతరత్న బిఆర్ అంబేద్కర్ మన దేశానికి రాజ్యాంగం రూపంలో ఒక గొప్ప బహుమతిని అందజేశారని శాసనమండలి సభ్యులు వై శివరామిరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని షేక్షాన్నిపల్లిలో గ్రామ సర్పంచ్ పల్లి లింగన్న ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కు ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు హాజరైన ఆయనను సర్పంచ్ పల్లి లింగన్న, గ్రామస్తులు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. తొలుత ఎమ్మెల్సీ గ్రామ పొలిమేర వద్ద ఊరు వాకిలి స్వాగత ద్వారాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు ఎలాంటి తారతమ్యం లేకుండా సమన్యాయం పొందుతూ, స్వేచ్ఛ, సమానత్వం అనే హక్కులను డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ప్రసాదించారని కొనియాడారు. నలుగురికి సాయం చేయాలన్న సర్పంచ్ పల్లె లింగన్న ఆశయాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. పార్టీలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. త్వరలోనే గెరిల్లా యుద్ధ వీరుడు వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించాలన్న సర్పంచి లింగన్న ఆలోచన గర్వనీయమన్నారు. స్వాతంత్రానికి మునుపు బ్రిటిష్ వారు మన సంపదను దోచుకునే క్రమంలో వడ్డే ఓబన్న, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఆంగ్లేయులతో గెరిల్లా పోరాటం చేసినట్లు చెప్పారు. సర్పంచ్ పల్లి లింగన్న తన సొంత నిధులతో గతంలో మహాత్మా గాంధీ, ప్రస్తుతం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ, గ్రామంలో ఊరు వాకిలి స్వాగత ద్వారం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మంచి మార్గంలో వెళ్లే ప్రతి ఒక్కరిని పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సత్యప్ప, రాజశేఖర్ గౌడ్, రామచంద్రనాయక్, హనుమన్న, వైకాపా నాయకులు నెరమెట్ల తిప్పారెడ్డి, ఎంపీటీసీ వెంకటేశులు, మాజీ ఎంపీటీసీ విజయ్ కుమార్, ముష్టూర్ ఎర్రి స్వామి, మహాలింగ, కోనాపురం హనుమంతు, ఎర్రి స్వామి, ఆకుకూర నాగరాజు, మస్తాన్, బన్నెల ఈరన్న, మీనుగ పెద్దన్న, బసవరాజ్, పురుషోత్తం, (ఖుషి) ఆమిద్యాల వెంకటేశులు, పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీనివాస విద్యానికేతన్‌లో "సైన్స్ ఎక్స్పో" కార్యక్రమం





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో "సైన్స్ ఎక్స్పో" శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల కరస్పాండెంట్ వేముల శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు సుమా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా డిప్యూటీ డిఈఓ మల్లారెడ్డి, ఎంఈఓ హరికృష్ణ, ఎస్సై శివా, ఎంపీడీవో టి లక్ష్మీనారాయణ, డిటి మధుసూదన్ రావు, టిడిపి నాయకులు మల్లికార్జున, సర్పంచ్ రామ్మోహన్, శివలింగారెడ్డి పాల్గొని కార్యక్రమం నిర్వహించారు, శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు 200రకాల సైన్స్ ప్రయోగాలను, మోడల్స్ ను అద్భుతంగా ప్రదర్శించారు. విద్యార్థులు నిర్వహించిన ఆకృత్యాలను ముఖ్య అతిథులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, మండలంలోని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొని తిలకించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివ మాట్లాడుతూ నేను గతంలో చాలా మండలాల్లో పనిచేశానని, కానీ మండల స్థాయిలో ఇంత క్రమశిక్షణ, కార్పొరేటర్ స్థాయిలో విద్యాబోధన, తక్కువ ఫీజులు ఎక్కడ చూడలేదని, ఈ పాఠశాలకు కార్పొరేట్ ర్యాంకు ఇచ్చిన తక్కువే అన్నారు. జిల్లా టిడిపి నాయకులు మల్లికార్జున మాట్లాడుతూ ఈ పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు దగ్గర నేను చదివానని, అలాగే నా కూతుర్లు, నా మనవరాలు మూడు తరాలు వారు ఇదే పాఠశాలలో చదువుకున్నారని, ఈ పాఠశాల చరిత్ర అమోఘమని, ఈ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, ప్రభుత్వ ఉద్యోగస్తులుగా స్థిరపడ్డారని, ఈ పాఠశాలలో డబ్బు కన్న చదివే ముఖ్యమని, మండల స్థాయిలో కార్పొరేటర్ విద్యా బోధన అందించే పాఠశాల శ్రీనివాస్ పాఠశాల అని, చదువుకే ప్రాముఖ్యత ఇచ్చే పాఠశాల అన్నారు. ప్రతి సంవత్సరం 10వ తరగతిలో 100% ఉత్తీర్ణశాతం రావడం జరుగుతుందన్నారు. క్రమశిక్షణ, ఉత్తీర్ణ



శాతము, కరస్పాండెంట్ కృషి, టీచర్ల కృషి అమోఘమన్నారు. ఇలాంటి విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులలో మేధా సంపత్తి వృద్ధి చెంది, మేధాశక్తి పెంచుకుంటారన్నారు. కరస్పాండెంట్ శ్రీనివాసులు మాట్లాడుతూ మా పాఠశాలలో విద్యార్థులకు క్రమశిక్షణ విద్యా బోధన ప్రత్యేక శిక్షణ ఉంటుందని, విద్యార్థులను తీర్చిదిద్దడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. మాకు డబ్బు కన్నా విద్యార్థులు శ్రేయస్సు, వారు చదివే ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి సహకరించండి

**ప్రజా వేదికలో పలు వినతులు**



**గుత్తి, మేజర్ న్యూస్ :** మునిసిపాలిటీ పరిధిలో నేటి చేట్నేపల్లిలో ప్రభుత్వం పాఠశాల అభివృద్ధికి సహకరించాలని టిడిపి సీనియర్ నాయకులు రాజేంద్ర ప్రసాద్ గౌడ్ వినతిపత్రం అందజేశారు. శుక్రవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం అయిన తనయుడు గుత్తి, పామిడి ఇంచార్జీ గుమ్మ నూరు ఈశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చేట్నేపల్లిలోని జిల్లా పరిషత్ పాఠశాల నందు 1వతరగతి నుండి 9వ తరగతి వరకు ఉన్న పాఠశాలకు 10వ తరగతి విద్యాబోధనకు అనుమతులు వచ్చినప్పటికీ పాఠశాల యందు అదనపు గదులు ఆటస్థలం లేనందున ఇబ్బందులు పడుతున్నారు వివరించారు. ( ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పుణ్యవతి, కమీషనర్ జబ్బర్ మీయా, టిడిపి పట్టణ అధ్యక్షుడు యంకే చౌదరి, మార్కెట్ యార్డు చైర్మన్ ప్రతాప్, అసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చికెన్ శీనా, మండల ప్రధాన కార్యదర్శి పల్లా సాంబ యాదవ్, లాయర్ సోమ శేఖర్ తో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెదేపా తాడిపత్రి పట్టణ అధ్యక్షులు ఎంపిక





తాడిపత్రి, మేజర్ న్యూస్: తెదేపా తాడిపత్రి పట్టణ అధ్యక్షులుగా చిక్కేపల్లి ఖాదర్ బాషా, షేక్ ఇమామ్ హుస్సేన్ లను ఎంపిక చేసినట్లు శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు ఒక ప్రకటన విడుదల చేశాయి. వీరిలో తెలుగు యువత పట్టణ అధ్యక్షుడిగా ఖాదర్ బాషా, పట్టణ మైనారిటీ అధ్యక్షుడిగా షేక్ ఇమామ్ హుస్సేన్ ఎంపికయ్యారు. గత వైఎస్ఆర్సిపి పార్టీ పరిపాలనలో వీరిపై అనేక దాడులు,అక్రమ కేసులు బనాయించడం జరిగింది. అయితే జేసీ కుటుంబం పై ప్రేమ, తెలుగుదేశం పార్టీ మీద అభిమానం తో సమస్యలు ఎదుర్కొన్నారు. దీంతో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి, మైనారిటీ మీద ఉన్న ప్రేమ అభిమానాలతో ఈ పదవులు ఎంపిక చేయడం జరిగింది అన్నారు.

# చాబాలలో ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి

**హాజరైన ఎంపీడీవో శివాజీ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో గౌస్ సాహెబ్**



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** ఆంగ్లేయుల కబంధహస్తాల నుంచి దేశానికి స్వాతంత్రాన్ని సాధించి పెట్టిన జాతిపిత మహాత్మా గాంధీకి యావత్ భారతావని రుణపడి ఉందని ఎంపీడీవో శివాజీ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో గౌస్ సాహెబ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని చాబాల పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మల్లెల జగదీష్ ఆధ్వర్యంలో జరిగిన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ జగదీష్ తో కలిసి వారు మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఇటీవల గణతంత్ర దినోత్సవం లో భాగంగా గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న డిజిటల్ అసిస్టెంట్ వి. హనుమేష్ కు ఉత్తమ అవార్డు వచ్చినందుకు ఆయనను అభినందించి, ఘనంగా పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారి నాగరాజు, వెల్ఫేర్ అసిస్టెంట్ శంకర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రమోద్, గ్రామ వ్యవసాయ సహాయకులు మేకల భీమేష్, ఆరోగ్య కార్యకర్తలు వరలక్ష్మి, పావని, ఆశా కార్యకర్తలు లింగమ్మ, ధనలక్ష్మి, మల్లిక, క్లబ్ మిత్ర నెట్టికల్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి, యావత్ భారత జాతికి స్వేచ్ఛా స్వాతంత్రాలు అందించిన జాతిపిత మహాత్మా గాంధీ యావత్ భారత జాతి రుణపడి ఉన్నామని పంచాయతీ అభివృద్ధి అధికారి మహమ్మద్ రఫీ, వార్డు సభ్యులు నిరంజన్ గౌడ్, ఎంపీటీసీ సభ్యులు వన్నూరు సాబ్ అన్నారు. శుక్రవారం స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ ఆవరణంలో జాతిపిత విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతిపిత మహాత్మా గాంధీ ఆశయ స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉక్కీసుల గోపాల్, సామాజిక కార్యకర్త లెనిన్ బాబు, పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు .

# కేజీబీవీ స్కూల్‌లో 'స్పర్శ' అవగాహన కార్యక్రమం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక కేజీబీవీ పాఠశాల నందు కుష్టు వ్యాధిపై స్పర్శ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు మల్లికార్జున ముఖ్యఅతిథిగా పాల్గొనగా, అనంతరం అధికారులు నాయకులు మాట్లాడుతూ జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు గ్రామాలలో కుష్టి వ్యాధి పై సర్వే చేసి, వ్యాధిగ్రస్తులు గుర్తించి వారికి చికిత్స చేపట్టడం జరుగుతుందని, వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంపై విద్యార్థులకు క్విజ్ నిర్వహించడం జరిగింది. మొదటి బహుమతి అక్షయ, రెండో బహుమతి శ్రీ లాస్య మూడో బహుమతి పల్లవికి టిడిపి నాయకులు మల్లికార్జున బహుమతులు అందించడం జరిగింది. అనంతరం కుష్టి వ్యాధుల పట్ల ఎలాంటి వివక్ష చూపకూడదని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ సిబ్బంది, డిపిఎంఓ నీలకంఠ, సూపర్వైజర్స్ వెంకటరమణ, సి హెచ్ ఓ పద్మావతి, పి హెచ్ ఎన్ సరోజ ఏఎన్ఎం రాధమ్మ, భారతి, ఎం ఎల్ హెచ్ పి హెచ్ భవాని హెల్త్ అసిస్టెంట్, అజయ్, గోవిందు మరియు ఆశా వర్కర్స్ పాల్గొనడం జరిగినది.

# బార్లకు రీ నోటిఫికేషన్స్

**- ఫిబ్రవరి 4 వరకు దరఖాస్తుల స్వీకరణ**

**- 5న లాటరీ పద్ధతిలో బార్ కేటాయింపు**

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని ఒక బారుకు రీ-నోటిఫికేషన్ జారీ చేస్తూ జిల్లా కలెక్టర్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తాడిపత్రి ఎక్సేంజ్ సీఐ గడ్డం నాయుడు ఒక శుక్రవారం ప్రకటనలతో తెలిపారు. ఫిబ్రవరి 4వ తేదీ సాయంత్రం 6గంటల వరకు దరఖాస్తులను స్వీకరిస్తారన్నారు. దరఖాస్తు రుసుము రూ.5 లక్షలు, ప్రాసెసింగ్ ఫీజు రూ.10,000 మొత్తం -రూ.5,10,000 నాన్ రిఫండబుల్ మొత్తాన్ని డీడీ రూపంలో చలానా చెల్లించాలని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను ఫిబ్రవరి 5వ న జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ తీసి కేటాయించటం జరుతుతుందని తెలిపారు.

### వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి

## బ్రహ్మోత్సవాలు ప్రారంభం

### ధ్వజారోహణతో ప్రారంభమైన బ్రహ్మోత్సవ పూజలు



**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** రాయదుర్గం మండలం మల్లాపురం గ్రామంలో వెలిసిన శ్రీ విప్లమలై లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు శ్రీరామ్మూర్తి స్వామి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యం స్వామి పురోహితులు హరిప్రసాద్ భరద్వాజ్ బృందం ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి ఉదయం సుప్రభాత సేవ పంచామృతాభిషేకం నిత్య బలిహరణ శ్రీ భగవత్ వాసుదేవ పుణ్యాహం



రక్షాబంధన అంకురార్పణ కలసస్తాపరాధనా ధ్వజారోహణ భరితాడన మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం గావించారు. సాయంకాలం శ్రీవారి నిశ్చయ తాంబూలా స్వీకరణ మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బి ఎన్ తిప్పేస్వామి ఉపాధ్యక్షులు ధర్మారెడ్డి కోశాధికారులు జిఎం నరసింహులు ఎస్సారెస్ సత్యనారాయణ కార్యదర్శి గురు రాఘవేంద్రప్రసాద్ అకౌంటెడ్ వెంకటేశులు ప్రచార కార్యదర్శి కమలాక్షుడు కమిటీ సభ్యులు గుర్నాథరెడ్డి రామిరెడ్డి వెంకటరెడ్డి ఆనందరెడ్డి నరసింహులు తిప్పేస్వామి చౌడప్ప తదితరులు పాల్గొన్నారు

### కష్టం వచ్చినా దారి చూపే దేవుడు

## శ్రీ పట్టాభి రామయ్య



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:-** పట్టణ గుండెల్లో వెలిసిన శ్రీ పట్టాభి రామస్వామి దేవాలయం భక్తి, సంప్రదాయం, ఆధ్యాత్మికతకు చిరునామాగా నిలుస్తుంది. శ్రీరాముడి పట్టాభిషేక స్థితిలో దర్శనమిచ్చే అరుదైన ఆలయాల్లో ఇది ఒకటిగా పేరుగాంచినది. పట్టాభి రామస్వామి అంటేనే



ధర్మానికి ప్రతీక, సత్యం న్యాయం కరుణ సేవ ఇవన్నీ ఒకే రూపంలో దర్శనమిచ్చే దైవంగా భక్తులు భావిస్తారు. ఏ కష్టం వచ్చినా రామయ్యే దారి చూపుతాడనే నమ్మకం ఇక్కడ ప్రజల హృదయాల్లో బలంగా ఉంది. ఈ ఆలయంలో నిత్యం జరిగే పూజలు, అభిషేకాలు ఉత్సవాలు భక్తుల అపారమైన ఆధ్యాత్మిక శక్తిని నింపుతాయి. ముఖ్యంగా బ్రహ్మోత్సవాల సమయంలో కళ్యాణదుర్గం పట్టణం మొత్తం భక్తిమయంగా మారిపోతుంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి, అలాగే పక్క రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలివచ్చి శ్రీరాముని దర్శించుకుంటారు. ఇక్కడి స్థానికుల నమ్మకం ప్రకారం పట్టాభి రాముని మనస్ఫూర్తిగా ప్రార్థించిన వారికి, కుటుంబ సమస్యలు తీరుతాయి, ఉపాధి వ్యాపారాల్లో అభివృద్ధి కలుగుతుంది, ఆరోగ్య సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ ఆలయం కేవలం పూజ స్థలం మాత్రమే కాదు, భక్తుల ఆశలకు, నమ్మకాలకు,నిలువెత్తు సాక్ష్యం, శ్రీ పట్టాభి రామస్వామి కటాక్షం కళ్యాణదుర్గం ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆలయం మరెన్నో తరాలకు ఆధ్యాత్మికత వెలుగులు పంచాలని ఇక్కడ భక్తులు ప్రజలు కోరుకుంటున్నారు. ఇప్పుడు బ్రహ్మోత్సవాలు జరుగుతున్న సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు దేవినేని అవినాష్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ఇక్కడికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

## నేడు అనంతలో తారల సందడి..

( మొదటి పేజీ తరువాయి)

మధ్యాహ్నం 2. 30 గంటలకు జరగనున్న ఫైనల్ మ్యాచ్లో తెలపడనున్నాయి. 16 ఓవర్లుగా ఈ మ్యాచ్లు జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం 5:30 గంటలకు జరగనున్న బహుమతుల ప్రధానోత్సవానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సినీ కథానాయకులు శ్రీకాంత్, తరుణ్ హాజరుకానున్నారు. శ్రేయాస్ గ్రాండ్ హోటల్ యజమాని శ్రీకాంత్ రెడ్డి విశేష కృషిచేసి అనంత ప్రీమియర్ లీగ్ నిర్వహించడం పట్ల కళాకారులు హర్షం వ్యక్తం చేశారు.

## సురక్షిత ప్రయాణమే శ్రీరామ రక్ష

-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
-అతివేగం ప్రాణాంతకం
-హెల్మెట్ ధారణ కుటుంబానికి, ప్రాణానికి రక్షణ
-రోడ్డు ప్రమాదాల నివారణకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం
- ద్విచక్ర వాహన ర్యాలీలు పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్

**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** సురక్షిత ప్రయాణమే కుటుంబానికి శ్రీరామ రక్ష అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షే మ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. నిర్లక్ష్యం కుటుంబాలకు శాపం కాకుడదని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిం చాలని కోరారు. పెనుకొండలో జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల సంద ర్భంగా మంత్రితోపాటు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ప్రతినిధులు, అధికా రులు, కూటమి నాయ కులు బైక్ ర్యాలీ నిర్వ హించారు. పట్టణంలో వై జంక్షన్ నుంచి ఆర్డీవో కార్యాలయం ఈ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు, పట్టణ ప్రజలతో నిర్వహించిన సమావేశంలో మంత్రి సవిత ప్రసంగించారు. మనిషి జీవితం ఆయా కుటుంబాలకు ఎంతో ముఖ్యమన్నారు. ప్రయాణ సమయాల్లో భద్రత చర్యలు తీసుకోవడం ద్వారా ప్రాణానికి రక్షణ లభించడమే వాహన దారుల కుటుంబాలకు ఎంతో మేలు కలుగజేస్తాయన్నారు. మద్యం సేవించి డ్రైవ్ చేయడం, హెల్మెట్ లేకుండా ద్వి చక్రవాహనం నడపడం, సీట్ బెల్ట్ పెట్టు కోకుండా కారు నడపడం ఎంతో ప్రమాదకరమన్నారు. ప్రాణం పోయినా, శాశ్వత అంగవైకల్యం కలిగినా బాధిత కుటుంబాలకు తీరని నష్టం మిగిల్చుతా యన్నారు. అతివేగం ప్రాణాంతకమన్నారు. వాహనాలు నడిపే





సమయంలో చిన్నపాటి నిరక్ష్యంతో నిండు జీవితాన్ని బలి తీసుకోవడమే కాకుండా బాధిత కుటుంబాన్ని రోడ్డున పడేస్తుందన్నారు. సురక్షిత ప్రయాణమే కుటుంబానికి శ్రీరామ రక్ష అని స్పష్టం చేశారు. ప్రయాణ సమయాల్లో ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాని సూచిం చారు. కూటమి ప్రభుత్వం రోడ్డు భద్రతకు అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. అభివృద్ధిని, సంక్షేమాన్ని అమలుచేస్తూనే, ప్రజల ప్రాణ రక్షణ కోసం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కలిగి స్తోందని మంత్రి సవిత స్పష్టంచేశారు. జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడు తూ వేగవంతమైన ప్రయాణాలతో జరగరాని సంఘట నలు చోటుచేసుకుంటే బాధిత కుటుంబాలు రోడ్డున పడతాయ న్నారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. మనిషి ప్రాణం ఎంతో విలువైనదని, తిరిగి రానిదని అన్నారు.

### హెల్మెట్ ప్రాణానికి, కుటుంబానికి రక్షణ

రోడ్డు భద్రత వారోత్స వాల సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్, ఆర్డీవో ఆనందరావుతో కలిసి మంత్రి సవితి వాహనదారులకు ప్రమాదాలు, రోడ్డు భద్రతపై అవగాహన కలిగించారు. వై జంక్షన్ లో హెల్మెట్లు లేకుండా ద్విచక్ర వాహనం నడిపే వారిని గుర్తించి, హెల్మెట్లు అందజేస్తూ వారిని దుశ్శాలువతో సత్కరించారు. హెల్మెట్ ధారణ ప్రాణ రక్షణకు, కుటుంబానికి ఎంతో అవసరమో వివరించారు. హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనంపై వస్తున్న ముస్లిం దంపతులను ఆపి, కుటుంబ యజమాని ప్రాణం విలువ గురించి అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనంపై ఇంటి నుంచి బయటకు రాగానే హెల్మెట్ ధరించేలా భర్తను ఒప్పించాలని ముస్లిం మహిళకు సూచిం చారు. రూ.రెండు లక్షల విలువైన ద్విచక్ర వాహనం వస్తున్న యువకుడిని ఆపి హెల్మెట్ అందజేశారు. యువకుడి కుటుంబ సభ్యులకు మంత్రి సవిత స్వయంగా ఫోన్ చేసి, హెల్మెట్ ధరించేలా చూడాలని సూచించారు.

### బుల్లెట్ బండి మీద డుగ్గు... డుగ్గుమని...

అంతకుముందు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల ఉద్దేశాన్ని వివరిస్తూ చేపట్టిన బైక్ ర్యాలీలో మంత్రి సవిత పాల్గొ న్నారు. వై జంక్షన్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో హెల్మెట్ ధరించి, ముందు వరుసలో బుల్లెట్ వాహనాన్ని నడుపు తూ పట్టణ ప్రజల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో పట్టణంలో పలు విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు, పట్టణ ప్రజలు, అధికారులు, పలువురు ప్రజాప్రతి నిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

– సిడిఎంఏకు ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ విజ్ఞప్తి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులు, ఇతర విభాగాల ఉద్యోగులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) కు ఏపీ మున్సిపల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కు శుక్రవారం నగరంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు అజయ్ బాబు మాట్లాడుతూ



మున్సిపాలిటీల్లో పర్మినెంట్ ఉద్యోగులుగా పనిచేస్తున్న కార్మికులకు గతంలో అమలులో ఉన్న జీపీఎఫ్ సదుపాయం ప్రస్తుతం నిలిచిపోయిందని, దానిని వెంటనే పునరుద్ధరించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న అడిషనల్ వర్కర్స్, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పారిశుద్ధ కార్మికులకు ఈపీఎఫ్ మరియు ఈఎస్ఐ సదుపాయాలు కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ , ఔట్సోర్సింగ్ పారిశుద్ధ కార్మికులు వయసు పైబడి లేదా సేవలో ఉండగా మరణించిన సందర్భాల్లో, వారి కుటుంబాల జీవనోపాధి దృష్ట్యా కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. విధి నిర్వహణలో ఉన్న సమయంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు కూడా తప్పనిసరిగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. సీడీఎంఏ సానుకూలంగా స్పందిస్తూ కార్మికుల సమస్యలను పరిశీలించి దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎం. అజయ్ బాబు, వెంకటేశ్వర్లు, జే. పెద్దన్న, ఎం. రామాంజి, ఫెడరేషన్ ఉపాధ్యక్షులు కే.ఆర్. సురేష్, బి. పెద్దన్న, వెంకట నరసయ్య, శశి తదితరులు పాల్గొన్నారు.



### కుష్టు వ్యాధి లక్షణాలపై

## అవగాహన కల్పించాలి..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** కుష్టు వ్యాధి లక్షణాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, క్షయ అధికారి అనుపమ జేమ్స్ పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆరోగ్య సిబ్బందికి " స్పర్శ లెప్రసీ అవగాహన సదస్సు జరిగింది. ఫిబ్రవరి 13 వరకు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కుష్టు వ్యాధి లక్షణాలు గురించి అవగాహన కల్పిస్తారన్నారు. అనుమానిత కుష్టి వ్యాధి లక్షణాలు అంటే చర్మంపై స్పర్శలేని మచ్చలు, కనురెప్పలు మూతపడకపోవడం, చల్లని లేదా వేడి వస్తువులను గుర్తించలేకపోవడం, చేతుల నుండి వస్తువులు జారిపోవడం, తెలియకుండానే చేతులు, కాళ్లలో బొబ్బలు రావడం, చేతి వేళ్లు, కాలి వేళ్లు వంకర్లు తిరిగి అంగ వైకల్యం రావడం వంటి లక్షణాలు గల వ్యక్తులను గుర్తించి వ్యాధి నిర్ధారణ చేసి మందులు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా లెప్రసీ నోడల్ అధికారి గాయత్రి, పారా మెడికల్ ఆఫీసర్ రెడ్డి కుమార్ రెడ్డి, వైద్యాధికారులు నాగ దుర్గాదేవి, భవ్య యాదవ్, సిహెచ్ఓ శివరాం తదితరులు పాల్గొన్నారు.



## డిపోలోని సమస్యల పై వినతి

**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** కదిరి డిపోలో నెలకొన్న ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం 13 డిమాండ్లతో డిపో మేనేజరుకు నేషనల్ మజ్దూర్యూనిటీ అసోషియేషన్ నాయకులు బైరిశెట్టి సీనియర్ అసిస్టెంట్ ఎన్.చంద్ర శేఖర్ కు వినతిపత్రం అందజేశారు. బస్సుల కండిషన్ మెరుగుపరచాలని, బస్టాండులో ప్రయాణికులకు సౌకర్యాలు కల్పిం చాలని, మహిళలకు జి.వో నెంబరు 70 మేరకు పిల్లల సంర క్షణ లీవులు ఇవ్వా లని, డ్రైవర్లకు కె.ఎం.పి.ఎల్ వేధింపులు ఆపాలని, బస్సుల సంఖ్య పెంచాలని, రూట్ సర్వేలు నిర్వహించి సర్వీసులు పెంచాలని, ఖాలీలు భర్తీ చేయాలని, గ్యారేజిలో పనిముట్లు తెప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి బైరిశెట్టి, నాయకులు పుల్లారెడ్డి, శ్రీనివాసులు,రఘు, దూలం ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, విశ్వనాథ్, రహంతుల్లా, మల్లికార్జున,నాగరాజు, సోము తదితరులు పాల్గొన్నారు.




## మట్టి నమూనాల సేకరణ వేగవంతంగా చేపట్టాలి

### -జిల్లా వ్యవసాయ అధికారి ఎం. రవి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించి.. వివిధ పంటలను సాగు చేస్తున్న రైతుల భూముల నుండి.. మట్టి నమూనాలను వేగంగా స్వీకరించి.. జిల్లా కేంద్రంలోని భూసార పరీక్షలకు పంపించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎం రవి సూచించారు. శుక్రవారం ఆయన తన చాంబర్ లో ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు మేనేజర్ వి లక్ష్మనాయక్ తో సమావేశం నిర్వహించి.. మట్టి నమూనా సేకరణ లక్ష్యాలను నిర్దేశించారు. జిల్లాలో మార్చ్ 23 లోపల 23,711 మట్టి నమూనాలను సేకరించి భూసార పరీక్షలకు పంపించాలని, వారానికి 3,350 మట్టి నమూనాలను సేకరణ లక్ష్యంగా చేపట్టాలని నిర్దేశించారు. భూ కమతాలు ఉన్న రైతులందరూ సంబంధిత రైతు సేవ కేంద్రాల సిబ్బందితో ఏపీ ఎఫ్ఆర్ రిజిస్ట్రేషన్ చేసుకుని రైతు గుర్తింపు సంఖ్యను పొందాలని ఆయన తెలియజేశారు.

## ప్రభుత్వం మధ్యంతర భృతి ప్రకటించాలి

### – ఉపాధ్యాయ సంఘం నాయకులు..


**లేపాక్షి మేజర్ న్యూస్:-** ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించి 12వ పిఆర్సి కమిషన్ నియమించి , 30% మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలని ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మండల పరిధిలోగల పలు పాఠశాలలను వారు సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంఘం నాయకులు నర్సిరెడ్డి, సుందర్ రాజు లు మాట్లాడుతూ 11 వ పిఆర్సి కాల పరిమితి 2023 జూన్ నాటికి ముగిసిందని , జులై 1 2023 నుంచి 12 వ పిఆర్సి అమలు కావాల్సి ఉందని , ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు గడిచిన పిఆర్సి అమలు చేయడం లేదని ఉపాధ్యాయుల ఆర్థికంగా ఎంతో నష్టపోతున్నారని తెలిపారు. టెట్ విషయంలో ఇన్ సర్విస్ ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి టేట్ మీన్ కు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు ప్రభంజన్ రెడ్డి, మల్లికార్జున, శశిధర్ , ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# తిరుమల లడ్డులో కల్తీ నెయ్యి వాడారని సిబిఐ సిట్ నివేదిక



- వైసిపి మాత్రం చంద్రబాబు అబద్ధాలు చెబుతున్నాడు అనడం విడ్డూరం
- పాఠశాల స్థలంకు 5లక్షల రూపాయలు సొంత నిధులు ఇచ్చిన ఎమ్మెల్యే
- ఐదేళ్లు వైసీపీ అక్రమ సంపాదనకే పరిమితం... అభివృద్ధి ఎక్కడ?
- బీటీపి, పేరూరు ప్రాజెక్టులను వైసీపీ ప్రభుత్వం ఆపేసింది
- 125 రోడ్లకు ఎస్టిమేషన్ పంపితే అన్ని మంజూరు చేశారు
- ఉపాధ్యాయుడు బద్దె నాయక్ ను కొనియాడిన ఎమ్మెల్యే
- పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తాం – ఎమ్మెల్యే సురేంద్రబాబు



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** పవిత్రమైన తిరుమల దేవస్థానంలో గత వైసిపి ప్రభుత్వం లడ్డులకు కల్తీ వాడిందని సిబిఐ సీట్ నివేదికలో కల్తీ నెయ్యి వాడారు అంటే, వైసీపీ నాయకులు మాత్రం చంద్రబాబు నాయుడు అబద్ధాలు చెబుతున్నారంటూ అబాండలయడం ఎంతవరకు సమంజసమని ఎమ్మెల్యే సురేంద్రబాబు వైసిపి నాయకులు పై మండిపడ్డారు. మండల పరిధిలోని మాకోడికి గ్రామంలో నూతన పాఠశాల ప్రారంభానికి ఎమ్మెల్యే, సురేంద్రబాబు, జిల్లా విద్యాధికారి ప్రసాద్, ఉపాధ్యాయులు ప్రారంభించారు. అనంతరం బహిరంగ సభలో ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో అక్రమాలు తప్ప అభివృద్ధి ఎక్కడ జరిగిందని ఎమ్మెల్యే గత పాలకులపై మండిపడ్డారు. గత ప్రభుత్వం బీటిపి పేరూరు ప్రాజెక్టులను ఆపేయడం ప్రజలకు శాపంగా మారిందన్నారు. 125 రోడ్లకు ఎస్టిమేషన్ పంపితే దాదాపుగా అన్ని మంజూరు చేశారని సంతోషం వ్యక్తపరిచారు. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలను రూపురేఖలు తీర్చిదిద్దడానికి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ దృఢంగా పనిచేస్తున్నారని ఎమ్మెల్యే కొని ఆడారు. గవర్నమెంట్ పాఠశాలలను మంత్రి నారా లోకేష్ ప్రైవేట్ పాఠశాలలకు దీటంగా తీర్చిదిద్దారని, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేగా పని చేయడం నా అదృష్టం అన్నారు. మాకోడికి గ్రామంలో పాఠశాలకు గోపాలప్ప అనే రైతు స్థలం ఇవ్వడం విద్యార్థుల అభ్యున్నతకు కృషి చేసిన గోపాలప్పకు అభినందలు తెలిపారు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాఠశాల నూతన గదిని నిర్మించి విద్యార్థులకు బహుకరించడం తో చైర్మన్ బద్దే నాయక్ ను ఎమ్మెల్యే కొనియాడారు. వచ్చే ఆరు నెలలో ప్రతి గ్రామానికి నూతన రోడ్లను ప్రజల రుణం తీర్చుకుంటానని ఎమ్మెల్యే బహిరంగ సభలో పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో గ్రామాలలో పర్యటించినప్పుడు ఏదైతే ఎన్నికల సమయంలో చెప్పాము అదేవిధంగా అభివృద్ధి చేస్తున్నానని ప్రజలకు ఎమ్మెల్యే తెలిపారు. పార్టీలోకి అతీతంగా నియోజకవర్గ అని అభివృద్ధి చేయడమే నా ముఖ్య లక్ష్మని ఎమ్మెల్యే సురేంద్రబాబు బహిరంగ సభలో పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ మా కొడుకు గ్రామంలో పాఠశాల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఎమ్మెల్యే తన సొంత నిధులు ఇచ్చి గ్రామ అభివృద్ధితో పాటు, పాఠశాల స్థలం కొనుగోలు ఒక ఐదు లక్షల ఇవ్వడం ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు విద్యాశాఖ అధికారి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంపీటీసీ ప్రభాకర్ రెడ్డి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరమశించారు.





# కలెక్టర్ సారూ..! ఈ ఆస్పత్రి వైపు చూడరూ..!!

- పద్మావతి ఆస్పత్రి సీజ్ చేయరా?
- నోటీసులతోనే జిల్లా వైద్యధికారులు సరిపెడతారా?
- ప్రాణాలు పోతే ముడుపులతోనే సరిపుచ్చడం సరికాదు
- మరోమారు పసవ మరణాలు ఉండకూడదంటున్న ప్రజలు



**కదిరిటౌన్, మేజర్న్యూస్ :** రాష్ట్ర ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్ ప్రాతినిద్యం వహిస్తున్న శ్రీసత్యసాయి జిల్లాలోని కదిరి పట్టణంలోని పద్మావతి ఆస్పత్రిఇటీవల ఎన్పీకుంట మండలం జౌకుల గ్రామానికి చెందిన హరిణి అనే మహిళ ప్రసవం కోసం వస్తే వైద్యుల నిర్లక్ష్యం కారణంగా తల్లి,బిడ్డ మృతి చెందారు. ఈ ఆస్పత్రినందు గతంలో తల్లి,బిడ్డ మృతి చెందిన సంఘటనలు చాలానే జరిగాయి. అయినా కూడా ఆస్పత్రిని నేటికీ సీజ్ చేయలేదు. కారణంగా ఆస్పత్రి వైద్యులు జిల్లా వైద్యాధికారులను ప్రసన్నం చేసుకోవడం, ఆపై మళ్లీ యథాతతంగా వైద్యసేవలు చేయడం.. ప్రజల ప్రాణాలతోచెలగాటమాడడం ఆ వైద్యులకు అలవాటుగా మారిందని పట్టణ ప్రజలు కోడైకూస్తున్నారు.కదిరి పద్మావతి ఆస్పత్రి వైపు జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ దృష్టి సారించి.. ఆస్పత్రిని సీజ్ చేయాలని కదిరి పట్టణ వాసులు డిమాండ్ చేస్తున్నారు. కాగా శుక్రవారం పద్మావతి ఆస్పత్రిని జిల్లా వైద్యాధికారి ఫైరోజాబేగం, డిప్యూటీ డీఎంఅండ్హెచ్ఓ నాగేంద్రనాయక్, వైద్యులతో కలిసి తనిఖీ చేశారు. కాగా ఆస్పత్రిని పరిశీలించి, ఆస్పత్రిలో కనీస వసతులు కూడా లేకపోవడాన్ని గుర్తించారు. ఆపై ఆస్పత్రిలో కాన్పులు చేయుగది పైబిల్డింగ్ నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఆస్పత్రికి వచ్చే ప్రతి గర్భవతి మెట్లు ఎక్కాలి.. కనీసం పైకి వెళ్లడానికి మరోదారి కూడా లేదు. ఆస్పత్రిలో కనీస వసతులు కూడా లేకపోవడాన్ని గుర్తించారు. డీఎంహెచ్ఓ, అధికారులు పరిశీలించి, ఆస్పత్రికి తాళం వేసి.. ఇక్కడ ఇక కాన్పులు చేయబడవు అని రాసి తాళం వేయడం జరిగింది. ఆపై వైద్యులకు నోటీసులు ఇవ్వడం జరిగింది. గర్భవతులు, శిశువు మృతి చెందితే.. వారి బంధువులతో రాజీ కోసం ప్రయత్నించి.. ముడుపులిచ్చి చేతులు దులుపుకోవడం ఆస్పత్రి వైద్యులకు అలవాటుగా మారిందని పట్టణ వాసులు ఆరోపణగా ఉంది. పద్మావతి ఆస్పత్రిని సీజ్ చేస్తే ప్రజల ప్రాణాలకు ముప్పు ఉండదని, ఆస్పత్రిని సీజ్ చేయాలని పట్టణ వాసులు కోరుతున్నారు.జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ చొరవ తీసుకొని, ఆస్పత్రిని సీజ్ చేయాలని ఇప్పటికే ప్రజా సంఘాల నాయకులు సైతం డిమాండ్ చేస్తున్నారు.



# వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాలను, కుట్రలను తిప్పికొట్టండి

**పార్టీ నాయకులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం**
**వెంకటాపురంలో పార్టీ నేతల సమావేశం, ప్రజా దర్బార్**
**ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే సునీత**



**రామగిరి మేజర్ న్యూస్** గత కొన్ని రోజులుగా వైసీపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని, కుట్రలను బలంగా తిప్పికొట్టాలని పార్టీ నాయకులను, కార్యకర్తలను ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు ఆమెకు అర్జీలు ఇచ్చారు. ప్రతి ఒక్కరితో ఓపిగ్గా మాట్లాడి వారి సమస్యలను విన్నారు. కొన్ని సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలని అధికారులను ఫోన్ లో ఆదేశించారు. కొత్త పింఛన్లు, ఇళ్ల స్థలాల వంటి వాటిని త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. భూ సమస్యలు, నూతన పాసు పుస్తకాలు వంటి వాటి పై అర్జీలు రాగా.. సంబంధిత రెవెన్యూ అధికారులతో మాట్లాడి సమస్యల్ని పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కూడా సమావేశం నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. శనివారం రోజు జరగనున్న ఫించన్ల పంపిణీలో గ్రామ స్థాయి నాయకుడి దగ్గర నుంచి మండల నాయకుల వరకు ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. ఇటీవల తిరుమల లడ్డూ కల్తీతో పాటు పలు అంశాల్లో ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు పై వైసీపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించారు. కోట్లాది మంది హిందువులు పవిత్రంగా భావించే.. తిరుమల లడ్డూ తయారీలో 60లక్షల లీటర్ల నెయ్యిని కల్తీ చేశారని.. దీనిపై సిట్ బృందం సుప్రీం కోర్టుకు నివేదిక ఇచ్చిందన్నారు. ఈ విషయాన్ని తమకు అనుకూలంగా మార్చుకుని వైసీపీ నాయకులు ప్రచారం చేసుకుంటున్నారన్నారు. వీటితో పాటు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

# నేడే పెన్షన్ల పంపిణీ

**- మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలోని 40 వార్డుల లో శనివారం (31/1/2026) నేడు పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కమిషనర్ వెంకటరమణయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని 39 సచివాలయ ఉద్యోగులలో గల 280 మందిని ఎంపిక చేసి పెన్షన్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం పట్టణంలో 17,907 మందికి 7 కోట్ల 84 లక్షల 34 వేల 500 లను పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఈ పెన్షన్ లో 4,000, 6,000, 10,000, 15,000 రూపాయలు ప్రకారం పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ పెన్షన్ పంపిణీ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు లబ్ధిదారుల ఇండ్ల వద్దకే సచివాలయ ఉద్యోగులు చేరుకొని పెన్షన్ పంపిణీ చేస్తారని తెలిపారు. పెన్షన్ తీసుకునేవారు ఎటువంటి పరిస్థితుల్లో ఎవ్వరికీ కూడా లంచం ఇవ్వరాదని వారు స్పష్టం చేశారు. అలా ఎవరైనా అడిగిన ఎడల వెంటనే సమాచారము ఇవ్వాలని తెలిపారు. కావున పెన్షన్ దారులు కూడా సహకరించాలని తెలిపారు.

# వేగం వద్దు..
# ప్రాణం ముద్దు : ఎస్ఐ



**గుమ్మగట్ట మేజర్ న్యూస్ :** శుక్రవారం గుమ్మగట్ట మండలం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆటో స్థలము యందు వాహనాల ప్రమాదాలపై ఎస్ ఐ చిన్న రాయుడు ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు మరియు వాహన చోదకులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వాహన చోదకులకు వలు సూచనలతో పాటు జాగ్రత్తలను వివరించారు. మద్యం మత్తులో వాహనాలను నడపరాదని, మత్తులో డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలు జరిగే అవకాశం చాలా ఎక్కువగా ఉంటుందని, ముఖ్యంగా డ్రైవింగ్ చేసేటప్పుడు మన మీద ఒక కుటుంబం ఆధారపడి ఉంటుందనేది గుర్తు పెట్టుకుని జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. మోటారు వాహనాల చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ను పెట్టుకొని డ్రైవింగ్ చేయాలని, నాలుగు చక్రాల వాహనాలను డ్రైవింగ్ చేసే చోధకులు తప్పనిసరిగా సీటు బెల్ట్ ధరించాలని, వాహనాలను అతి వేగంగా నడవరాదనీ డ్రైవర్లకు ఎస్సై సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంకోసమే ఇలాంటి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. ప్రతి ఒక్క వాహన చోదకుడు రోడ్డు నీ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. ఎలిమెంట్ ధరించిన వారికి ఎస్సై గులాబీ పువ్వు ఇస్తూ వాహనదారులకు ఉచిత ఎలిమెంట్లు మండల కన్వీనర్ కాలువ సన్నన్న ఎస్ ఐ అందించడం జరిగింది.స్థానం .ఏ డ్రైవరు కూడా ట్రాఫిక్ ఆంక్షలను ఉల్లంఘించరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్ఐ చిన్నరాయుడు మండల కన్వీనర్ కాలువ సన్నన్న, గిరి మల్లప్ప, రాజు,హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు, కానిస్టేబుల్స్ , కార్తీక్ ,అమరేంద్ర, నాగార్జున, గంగాధర్, ప్రజలు ఆటో డ్రైవర్లు, మోటారు సైకిళ్ల వాహన చోదకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్ పరిశీలించిన తహసిల్దార్

**- శుక్రవారంరాత్రి అక్కడే నిద్ర**



**ధర్మవరంరూరల్ మేజర్ న్యూస్:**కలెక్టర్ ఆర్ డి ఓ ఆదేశాల మేరకు శుక్రవారం గుట్టకిందపల్లి బీసీ హాస్టల్ నందు తాసిల్దార్ ధర్మవరం పిఎల్ సురేష్ బాబు ఆకస్మిక తనిఖీ చేశారు. పిల్లలతో క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలతో హాస్టల్ వసతి ఎలా ఉంది టాయిలెట్స్ వంటశాల త్రాగునీరు తదితర సదుపాయాలను స్వయంగా పరిశీలించారు. పిల్లలతో కలిసి భోజనం చేశారు. హాస్టల్ వార్డెన్ విష్ణువర్ధన్ రెడ్డిని పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని పిల్లల బాగోగులను ఆరోగ్యపరంగా గాని విద్యాపరంగా గాని ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. పిల్లలతో కలిసి బీసీ హాస్టల్ నందు తాసిల్దార్ పిల్లలతో కలిసి శుక్రవారం రాత్రి హాస్టల్ నిద్ర చేశారు.

# ఆల్ ఇండియా సాఫ్ట్ బాల్ పోటీలకు
# కేహెచ్ డిగ్రీ కళాశాల విద్యార్థి ఎంపిక



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియా సాఫ్ట్ బాల్ పోటీలకు ధర్మవరం పట్టణంలోని కే.హెచ్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలకు చెందిన కే. ధనుష్ ( బి.కాం) తృతీయ సంవత్సరం ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ బి.ఆనంద్, ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ డిసెంబర్2025 లో ఎస్కే యూనివర్సిటీ నిర్వహించినటువంటి ఎంపికలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎస్కే యూనివర్సిటీ జట్టుకు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఎంపికైన ఈ విద్యార్థి మహారాష్ట్ర లోని సెయింట్ గాడ్జ్ బాబా అమరావతి యూనివర్సిటీ లో ఫిబ్రవరి 1 వ తేదీ నుండి ప్రారంభమయ్యేటువంటి ఆల్ ఇండియా సాఫ్ట్ బాల్ పోటీలకు ఎస్కే యూనివర్సిటీ జట్టు తరఫున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. విద్యార్థి కే. ధనుష్ ను కళాశాల ప్రిన్సిపల్ డా . కే ప్రభాకర్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ బి.ఆనంద్, వైస్ ప్రిన్సిపాల్ ఎస్. చిట్టెమ్మ. అధ్యాపకులు డా.బి గోపాల్ నాయక్ ఎ. కిరణ్ కుమార్, ఎస్.పావని, ఎం భువనేశ్వరి, వి.హైమావతి, ఎం.సరస్వతి, జి.మీనా, జి. ధనుంజయ, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంగరంగ వైభవంగా నవ దశ వార్షిక బ్రహ్మోత్సవాలు

**- శ్రీ గణపతి సచ్చిదానంద దత్త జ్ఞాన బోధ సభా ట్రస్ట్ కమిటీ సభ్యులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జనవరి 28వ తేదీ నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు నవదశ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ, శ్రీ గణపతి సచ్చిదానంద దత్త జాన బోధ సభా ట్రస్ట్ కమిటీ సభ్యులు మేటికల కులయప్ప, దత్త శివ, బిల్లే నాగప్ప, సాగ సురేష్, శంకర సంజీవులు, రంగా, శీనా, గుద్దటి రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడవ రోజున ఆలయంలో యాగశాల ప్రవేశము, ద్వార తోరణ ధ్వజ కుంభ పూజ, నిత్య హోమాలు, అర్చకులు సుదర్శన చార్యులు, నాగ నరసింహ, వారి శిష్య బృందం సాయి, అనిల్ కుమార్, హర్ష, వేణు, చరణ్ లతో కలిసి వేదమంత్రాలు మంగళ వాయిద్యాలతో పూజలు నిర్వహించారు అని తెలిపారు. తదుపరి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా కమిటీ ఆధ్వర్యంలో భక్తాదుల నేతృత్వంలో నిర్వహించారు. అనంతరం ఐదు వేల మంది అన్నదాన కార్యక్రమానికి నిర్వహించారు. తదుపరి సాయంత్రం స్వామివారు హనుమంత వాహనంలో పట్టణ పురవీధులలో ఊరేగించారు. వాహన ఉభయ దాతలుగా సి. కె. రత్న, సి కె గోవిందు– (మంజునాథ మహేశ్వరి సిల్క్స్) వారు వ్యవహరించారు అనంతరం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు, దాతలు, ఆలయ అభివృద్ధి కమిటీ, ఎస్ డి హెచ్ ఎస్ వాలంటీర్లు, మహిళా మండలి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం.



**కుందుర్పి మేజర్ న్యూస్** మండల కేంద్రంలోని ఏ ఎఫ్ ఎకాలజీ ఆధ్వర్యంలో రైతు కురుబ లక్ష్మణమూర్తి వ్యవసాయ తోటలో శుక్రవారం ప్రకృతి వ్యవసాయ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతు తన పొలంలో ఏర్పాటు చేసిన 62 రకాల చెట్లు పంటలను క్షేత్రస్థాయిలో రైతులు ప్రకృతి వ్యవసాయం అధికారులు సందర్శించారు. రసానిక మందులు వాడకం వాటి నష్టాలపై రైతులకు అవగాహన కల్పించారు అదేవిధంగా ప్రకృతి వ్యవసాయంతో రైతులకు జరిగే మేలు గూర్చి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టిఓ రామాంజనేయులు,ఫీల్డ్ ఆఫీసర్ వేమనారాయణ, వ్యవసాయ అధికారి సోనియా ఏఫ్ ఫెకాలజీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# రోడ్డు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు : ఎస్సై



**కుందుర్పి మేజర్ న్యూస్:** రోడ్డు నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి వాడికైనా జరిమానా తప్పదని కొందరికి ఎస్ఐ మహేష్ పేర్కొన్నారు. రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం మండల కేంద్రంలో స్థానిక బ్యాంక్ సర్కిల్లో శుక్రవారం ద్విచక్రవాహనదారులు,ఆటో డ్రైవర్లు,గ్రామ ప్రజలతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులందరికీ కచ్చితంగా హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులకు సీట్ బెల్ట్ తప్పనిసరి అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఒకటో తేదీ నుండి ఎలిమెంట్ ఉన్న వాహనదారులకు మాత్రమే పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ వేయడం జరుగుతుందని, వాహనదారులు ఎవరు రోడ్డు నిబంధనలు అధిక్రమించోదన్నారు. ప్రధానంగా వాహనాలు నడిపే సమయంలో ఫోన్లో మాట్లాడడం ప్రాణాంతకరం అని,ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే ఎంతటి వారి కైనా చర్యలు తప్ప అన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక పోలీసులు గ్రామ ప్రజలు వాహనాదారులు పాల్గొన్నారు.

# కుందుర్పి ఎంపీడీవోగా లక్ష్మీ శంకర్




**కుందుర్పి(మేజర్ న్యూస్)** కుందుర్పి మండల ఎంపీడీవో గా లక్ష్మీ శంకర్ శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ ఎంపీడీవో గా పనిచేస్తున్న మాధవి ట్రైనింగ్ సెంటర్ కి రిలీవ్ కావడంతో ఏవోగా పనిచేస్తున్న లక్ష్మీ శంకర్ ఎంపీడీవోగా పదవి బాధ్యతలు తీసుకున్నారు.



## హిందూ ధర్మాన్ని హిందూ దేవాలయాలను పరిరక్షించే బాధ్యత మనందరిపై ఉంది

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** హిందుత్వం పై దాడులు నిర్వహించే మతోన్మాదులను అణచివేయడానికి బిజెపి మరింత బలపడాల్సిన అవసరం ఉందని శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ తెలిపారు. శుక్రవారం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నుండి భారతీయ జనతా పార్టీలోకి పలువురు చేరారు. ఈ సందర్భంగా పుట్టపర్తి అర్బన్ కన్వీనర్ కళ్యాణ్ అధ్యక్షతన జిల్లా అధ్యక్షుడు శేఖర్ హరికృష్ణ శేషాద్రి నాయుడు , గ్రామీణ మండల కన్వీనర్ భాస్కర్ రెడ్డి,రాజారెడ్డి ఎస్ సి ఓ మార్చ గంగిశెట్టి నారాయణ సుదర్శన్ నాయుడు బాలగంగాధర్, సురేంద్ర పాల్గొని ప్రసంగించారు, ఈ సందర్భంగా ఆవుల సుబ్బరాయుడు , పుట్టపర్తి పట్టణానికి చెందిన కిరణ్, లాయర్ నాగార్జున,మీనాక్షి స్వప్న, మామిళ్ళకుంట క్రాస్ కి చెందిన వెంకట శివయ్య, కొత్తచెరువు విశ్రాంత ప్రొఫెసర్ శివప్రసాద్ పార్టీ లోకి చేరారు .వీరికి జిల్లా అధ్యక్షుడు శేఖర్ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు, ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ,ప్రధానిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి హిందుత్వాన్ని కాపాడుతూ , దేశ రక్షణకై ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని, సనాతన ధర్మాలను కాపాడడానికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. భారతీయ జనతా పార్టీ అంటే ప్రజలకు , దేశానికి సేవ చేసే పార్టీ అని ప్రతి ఒక్కరు దాన్ని గ్రహించి ఇటీవల దేశం కోసం ఎంతోమంది భారతీయ జనతా పార్టీపై మొగ్గు చూపుతున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా హిందూ దేవాలయాలను పరిరక్షించడం కోసం టీటీడీ నిధులను వె క్షించి దేవాలయాల అభివృద్ధి, దేవాలయాల పునరుద్ధరణ, నూతన దేవాలయాల నిర్మాణం, తదితర అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. దేశ రక్షణ కోసం బిజెపి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు .దేశ రక్షణ కోసం, తన ప్రాణాలు సైతం అర్పించే ప్రధాని మోడీ అని తెలిపారు. ఈ సందర్భంగా పెద్ద కమ్మవారి కి చెందిన ఆవుల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో నరసింహులు, కే వెంకటేష్, ఓబులేష్ ,లక్ష్మన్న, లక్ష్మి రామ్, నాయక్ ,సాయి గణేష్, ఈశ్వరప్ప, ఆ దెన్న తదితరులు పార్టీలకు చేరారు.

## గనిలో ప్రమాదం కార్మికుడు మృతి



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్** మండల పరిధిలోని లక్ష్యం పల్లి గ్రామ సమీపంలో గల సుమంత్ మినరల్స్ గని వద్ద జరిగిన ప్రమాదంలో తూర్పుగోదావరి జిల్లా ధవలేశ్వరం కి చెందిన దుర్గాప్రసాద్ (37) గురువారం రాత్రి జరిగిన ప్రమాదంలో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం డోజర్ డ్రైవర్ గోపాల్ వాహనంతో పైకి వెళ్లి డోజింగ్ పని ముగించుకొని తిరిగి వస్తుండగా బ్రేక్ విఫలం కావడంతో వాహనం అదుపు తప్పి దారి పక్కన ఉన్న పుత్రుడు దుర్గాప్రసాద్ కు తగిలింది ఆ వేగానికి కింద పడ్డ దుర్గాప్రసాద్ పైన డోజర్ పడటంతో తీవ్ర గాయాల పాలయ్యాడు సంఘటనా స్థలంలో ఉన్న వ్యక్తులు దుర్గాప్రసాద్ అంబులెన్స్ ద్వారా పామిడి వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు అక్కడి వైద్యులు తెలిపారు మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిపారు వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు..

## సత్యం - అహింస సందేశం తో ఎస్ వి జి ఎం కళాశాలలో గాంధీ వర్ధంతి కార్యక్రమం



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :-** ఎస్ వి జి ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహాత్మా గాంధీ 78వ వర్ధంతి (అమరవీరుల సంస్మరణ దినోత్సవం)ను ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ పీ.హర్షలత మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ త్యాగం అమూల్యమని, యువత ఆయన ఆశయాలను ఆచరించాలని పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్.కే.శ్రీధర్ మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహాలతో ప్రపంచానికి మార్గదర్శనం చేసిన మహనీయుడు గాంధీజీ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎం.వి.శేషయ్య, వెంకటేశులు, లీలావతి, ఎన్ ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

### మంత్రి సవిత పై వైసిపి జిల్లా అధ్యక్షురాలు

# ఉషశ్రీ చరణ్ ఫైర్

–నేతన్నలను మోసం చేసారంటు ఆగ్రహం

– నేతన్నకు తోడుగా కార్యక్రమంలో మాజీ మంత్రి ఉషశ్రీ



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లో ఎన్ని కల సమయంలో ఎన్నోహామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం విఫలమైందని వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ విమర్శించారు. మాజీ మంత్రి ఉషశ్రీ సోమందేపల్లి లో శుక్రవారం నేతన్నకు తోడుగా, వైసీపీ పార్టీ అండగా అనే కార్యక్రమం చేపట్టారు. ఉషశ్రీ చరణ్ ముందు గా స్థానికి చౌడేశ్వరి అమ్మవారిఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీ ప్రారంభించారు. కన్వీ నర్ గజేంద్ర ఆధ్వర్యం లో వైసీపీ శ్రేణులతో కలిసి ఆంజనేయ స్వామి గుడి, మారు తీనగర్, ఇందిరానగర్, గీతానగర్ మీదుగా నినాదాలు చేస్తూ ర్యాలీ చేసారు వైసీపీ శ్రేణులు, అనంతరం మీడియాతో మాజీ మంత్రి ఉషశ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడంలో విఫలమైనట్లు ఆరోపించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతన్నకు మోసం చేసారన్నారు. దేశంలో వ్యవసాయం తరువాత అంత పెద్ద వ్యవస్థ చేనేత రంగం అని, చేతి మగ్గం, మరగ్గాల పై కొన్ని లక్షలమంది జీవిస్తున్నారని, వారి భవిష్యత్తుని కూటమి ప్రభుత్వం నాశనం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు .ఉషశ్రీ, వైసీపీ హయాంలో నేతన్నకు ఏడాదికి 24 000 వేలు ఇచ్చేవారమని, ముడి సరుకుల ధరలను నియంత్రించి, నేతన్నలకు మా నాయకుడు జగన్ న్యాయం చేసారన్నారు. ఇక్కడే ఉన్న బీసీ,జోలి శాఖ మంత్రి సవితమ్మ నేతన్నలను పట్టించుకోలేదని, తను సవిత మీద కౌంటర్ ఇస్తే నా మీద రీ కౌంటర్ ఇచ్చే దమ్ములేక తన అనుచరులతో మాట్లాడి స్తోందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్ని నెరవేర్చేదమ్ము మీకు ఉందా సవితమ్మ అన్నారు. ఉషశ్రీ, ప్రతి చేనేతకు ఏడాదికి 24 వేలు ఇవ్వాలని, ముడి సరుకుల మీద రాయితీ ఇవ్వాలని, నాన్యమైన జరి అందించాలని, ప్రతి నేతన్న కుటుంబానికి 2 సెంట్లల ఇంటి స్థలం కేటాయించాలన్నారు, అదే విధంగా 2 సంవత్సరాలు కావాస్తున్న ఇంతవరకు నేతన్నకు 200 యూనిట్లు, మర మగ్గలకు 500 యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇవ్వలేదని, తాను, వైసీపీ శ్రేణులు నేతన్న కోసం ర్యాలీ, ధర్నాచేస్తా అని తెలిసి అప్పటికి అప్పుడు ప్రెస్ మీట్ పెట్టి ఏప్రిల్ 1 నా నేతన్నలకు ఉచిత కరెంటు ఇస్తామని మంత్రి సవిత చెప్పిందన్నారు. నేతన్నలను, మర మగ్గల వారిని, ప్రజలను చెవిలో పూలు పెట్టి, ఎప్రెల్ 1 నా అందరిని ఫూల్స్ చేయాలనీ మంత్రి సవిత చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేసారు. మాజీ మంత్రి ఉషశ్రీ, కూటమి ప్రభుత్వం స్పందించకుంటే ప్రజలు, నేతన్నల తరుపున నేను, వైసీపీ శ్రేణులు పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరసింహా మూర్తి, జడ్పీటీసీ అశోక్,వైస్ ఎంపీపీ వెంకటనారాయణరెడ్డి,ఉపసర్పంచ్ వేణు, ఎంపీటీసీ పూల నగప్ప, లక్ష్మి నరసప్ప, వైద్య విభాగ అధ్యక్షుడు డాక్టర్ బాబు,పట్టణ అధ్యక్షులు గోవిందమ్మగారి శ్రీనివాసులు,యువజన నాయకుడు జిత్తురెడ్డి, బ్రాహ్మణపల్లి, జూలూకుంట సర్పంచులు జీలనఖాన్,గూడూరు రమేష్,వార్డు మెంబర్లు లక్ష్మిరెడ్డి, శ్రీకాంత్, యూత్ నరసింహమూర్తి,సోడాల్ బాబు, మురళి, పట్టణ ఉపాధ్యక్షుడు గట్టమంజు, బండ శివ, ట్రాక్టర్ శ్రీరాములు, మురళి తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలి

- ప్రతి ఒక్కరికీ మెరుగైన సేవలు అందించాలి
- లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు
- గైనకాలజీలతో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ నాగేంద్రనాయక్



**కదిరి, మేజర్‌న్యూస్ :** గర్భవతులు ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని, అవసరమైతేనే సీజేరియన్ చేయాలని గైనకాలజిస్టులకు డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ సూచించారు. శుక్రవారం పట్టణంలోని ఏరియా ప్రభుత్వాసుపత్రి నందుజిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్, జిల్లా వైద్యాధికారిణి ఫైరోజాబేగం ఆదేశాల మేరకు కదిరి డివిజన్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ నాగేంద్రనాయక్ డివిజన్‌లోని గైనకాలజీలతో సమావేశం నిర్వహించారు. డివిజన్ పరిధిలో ప్రైవేటు సెంటర్లలో గర్భస్థలింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని, ఆపై సెంటర్లను సైతం సీజ్ చేస్తామన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకుఅన్నివసతులు కలిగివుండాలని సూచించారు. అలాగే ప్రతి గర్భవతి వివరాలను నమోదు చేయాలని, సెంటర్ నోటీస్ బోర్డులో ఫీజుల వివరాలను నమోదు చేయాలన్నారు.అలాగే బిల్‌బుక్ మెయింటైన్స్ చేయాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రతి గర్భవతికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. అలాగే ప్రభుత్వ వైద్యులు సైతం గర్భవతుల ఆరోగ్యం, ప్రసవాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లోని గర్భవతులు సాధ్యమైనంతగా ప్రభుత్వ వైద్యశాలలోనే ప్రసవాలు జరిగేలా చూడాలని వైద్యులకు సూచించారు. వారి ఆరోగ్యం పట్ల ఎప్పటికీ అప్పుడు పరీక్షలు నిర్వహించి, వారిలోని లోపాలు, ఆరోగ్య సంబందిత విషయాలు, స్కానింగ్‌లకు పంపడం లాంటి చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో వైద్యాధికారులు, గౌనకాలజిస్టులు పాల్గొన్నారు.

# దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రధాన కార్యాలయానికి 1100 మంది సిబ్బంది

–దక్షిణ కోస్తా రైల్వే జోన్ నిర్వహణకై 1100 మంది సిబ్బంది...

–డి పి ఆర్ మేరకు దమరై నుండి 959 మంది నాన్ గెజిటెడ్ సిబ్బందితో సహా ఖాళీపోష్టుల బదిలీ ...

–ఆదేశాలు జారీచేసిన దమరై..

**గుంతకల్లు రైల్వే,మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని విశాఖపట్నం కేంద్రంగా త్వరలో ఏర్పడనున్న దక్షిణ కోస్తా రైల్వే ప్రధాన కార్యాలయంలో విధులు/ కార్యకలాపాలు నిర్వహించేందుకు అవసరమైన 1100 మంది సిబ్బందిని సర్దుబాటు చేయాలని రైల్వేశాఖ ఆదేశాలు జారీచేసింది. అకౌంట్స్,అడ్మినిస్ట్రేషన్, సివిల్ ఇంజనీరింగ్, కమర్షియల్,మెకానికల్, ఎలక్ట్రికల్, సిగ్నల్,టెలికాం,ఆపరేటింగ్,పర్సనల్, ,సెక్యూరిటీ తాత్కాలిక ప్రాతిపదికన దక్షిణ మధ్య రైల్వే జోన్ నుండి 22 మంది, తూర్పుతీరరైల్వే జోన్ నుండి మరో 20 మంది కలిపి మొత్తంగా 42 మందిని విశాఖ రైల్వేజోన్ కు ముందస్తుగా బదిలీ చేయాలని ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు ఇందుకు సంబంధించిన బదిలీ ఉత్తర్వులు జారీచేయాలని దక్షిణ మధ్య రైల్వే సంబంధిత ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేశారు.

దక్షిణ కోస్తా రైల్వే జోన్ త్వరలో ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వేలోని పైన పేర్కొన్న విభాగాలలో పనిచేస్తున్న 959 మంది సిబ్బందిని, అదనపు సిబ్బందిని, ఖాళీ పోష్టులను, దక్షిణ కోస్తా రైల్వే జోనల్ కార్యాలయ నిర్వహణ నిమిత్తం తక్షణం బదిలీ చేయాల్సిందిగా తాజాగా జారీచేసిన ఆదేశాల్లో పేర్కొన్నారు. ఈవిషయమై ఇప్పటికే దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ, దక్షిణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథూర్ ల మధ్య చర్చలు జరిపిన విషయం" నేటి దినపత్రిక సూర్య " పాఠకులకు తెలిసిందే.దక్షణ కోస్తా రైల్వే జోనల్ ప్రధాన కేంద్రంలో వివిధ విభాగాలలో, కేటగిరీల లోపనిచేసేందుకు 959 మంది సిబ్బందితోపాటు అదనపు సిబ్బందిని, ఖాళీపోష్టులను కూడా తాత్కాలిక ప్రాతిపదికన దక్షిణ మధ్య రైల్వే విజయవాడ,గుంతకల్లు, గుంటూరు డివిజన్ ల నుండి 22 మందికి దక్షిణ కోస్తా రైల్వేకు బదలాయించేందుకు నాటి సమావేశంలో సమావేశంలో నిర్ణయించారు. పాలన నిర్వహణ కార్యకలాపాలు సజావుగా సాగేందుకు ముఖ్యభూమిక పోషించే అవసరమైన నాన్–గెజిటెడ్ క్యాడర్ కు చెందిన సిబ్బంది లేకపోవడం రైల్వేబోర్డు ఆదేశాల దక్షణ కోస్తా రైల్వే జోనల్ ప్రధాన కార్యాలయంలో పనిచేసేందుకు ఆప్షన్స్ ఇచ్చిన సిబ్బందికి వారి ప్రాధాన్యతల మేరకు వెంటనే బదిలీలు చేయవలసిందిగా ఈమేరకు నిర్ణయించారు. దీంతో పైన పేర్కొన్న విభాగాల నుంచి దక్షిణ మధ్య రైల్వే నుండి శాశ్వత ప్రాతిపదికన 959 మంది, వాల్తేరు రైల్వే డివిజన్ నుండి 129 మంది, తూర్పు తీర రైల్వే జోన్ కేంద్ర కార్యాలయంలో పనిచేస్తున్న మరో 12 మందితో కలిపి మొత్తంగా 1100 పోష్టులను దక్షిణ కోస్తా రైల్వే జోన్ కు తక్షణం బదిలీ చేయాలని దక్షిణ మధ్య రైల్వేకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేశారు.

# డ్రైవర్లే ఆర్టీసీకి వెన్నెముక

## డ్రైవర్ల అప్రమత్తతతోనే ప్రమాదాల తగ్గుదల - ఎస్పీ





**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్..** అనంతపురం నగరం ఆర్టీసీ ఆవరణంలో జరిగిన ప్రమాద రహిత డ్రైవర్ల అభినందన సభలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూజిల్లాలో గతంతో పోలిస్తే రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గడానికి ఆర్టీసీ డ్రైవర్ల అప్రమత్తతే ప్రధాన కారణమని పి. జగదీష్ అన్నారు. జిల్లా స్థాయి రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, డ్రైవర్లు ఇలాగే బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కోరారు."డ్రైవర్ల జాగ్రత్త వల్లే అనేక ప్రాణాలు సురక్షితంగా ఉన్నాయి. సెల్‌ఫోన్ వాడుతూ వాహనాలు నడపడం ప్రమాదకరం. డ్రైవర్లు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి" అని పి. జగదీష్ సూచించారు. ఈ సందర్భంగా మోటారు వాహనాల ఇన్‌స్పెక్టర్ జె. సునీల్ కుమార్ మాట్లాడుతూ, కేంద్ర రోడ్డు రవాణా ల రహదారుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న గుడ్ సమారిటన్ పథకం వివరాలను తెలియజేశారు."గోల్డెన్ అవర్‌లో రోడ్డు ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన వారికి ప్రతి సంఘటనకు రూ.5,000 అవార్డు అందజేస్తారు. రక్షకులకు చట్టపరమైన రక్షణ ఉంటుంది. పోలీసులకు లేదా ఆసుపత్రులకు వ్యక్తిగత వివరాలు వెల్లడించాల్సిన అవసరం లేదు" అని తెలిపారు.డెప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ పి. రమేష్ బాబు మాట్లాడుతూ, డ్రైవర్లు డ్యూటీకి వెళ్లే ముందు బస్సులను పూర్తిగా తనిఖీ చేయాలని సూచించారు."బస్సులోని లోటుపాట్లను ముందుగానే సరిచేసుకుని, రక్షణాత్మక డ్రైవింగ్ చేస్తూ ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణం అందించాలి" అని ఆయన అన్నారు.జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ, ఆర్టీసీకి డ్రైవర్లే వెన్నెముక అని కొనియాడారు."రోడ్డు భద్రతా నియమాలు పాటించడం కేవలం విధి మాత్రమే కాదు, అది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత" అని ఆమె గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో డెప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ పి. రమేష్ బాబు, అనంతపురం డిపో మేనేజర్ బి. మురళీధర్, యూనియన్ నాయకులు, పెద్ద సంఖ్యలో ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## బాలికా విద్యతో
# సమాజ శ్రేయస్సు

-- సైకిళ్ల పంపిణీలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** బాలికలు ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారా సమాజ శ్రేయస్సుకు ఎంతో దోహదపడుతుందని ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలోని విద్యార్థినులకు శుక్రవారం ఆయన 40 సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జయప్రద అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చదువు ద్వారానే సంపదతో పాటు సామాజంలోను, కుటుంబంలోను, గౌరవం, శక్తి లభిస్తాయన్నారు. చదువుకునే దశలో చదువే ప్రపంచంగా ఇష్టంతో కష్టపడి చదవగలిగితే లక్ష్యాలను సులువుగా అధిగమించవచ్చన్నారు. 2014 నుండి 2019 వరకు చదువుల ఒడి పేరుతో అర్ధాంతరంగా చదువు ఆపేసిన వారిని తిరిగి బడిలో చేర్పించి ప్రోత్సహించినట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ జన్మదినం సందర్భంగా 75 మంది తల్లిదండ్రి లేని అనాథ బాలికలను చదివిస్తానని ఆయన హామీ ఇచ్చారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో మంజూరై నిరుపయోగంగా ఉన్న 40 సైకిళ్లను మరమ్మత్తులు చేయించి విద్యార్థినులకు ఆయన అందజేశారు. బాలికలు పాఠశాలకు రావడానికి అనువుగా సైకిళ్లను పంపిణీ చేయడం ఆనందంగా ఉందని ఆయన వెల్లడించారు. అంతకు ముందు విద్యార్థులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు బండి క్రిష్ణమూర్తి, కరెన్న, పొరాళు పురుషోత్తం, కిరణ్, కేడీమి తిప్పేస్వామి, పైతోట రామంజి, ఆనంద్, వై. వెంకటేశులు, బండి భారతి, బంగి శంకర్, కొండాపురం శ్రీనివాసులు , శ్రీరాములు, పైతోట సిద్దన్న , యల్లప్ప , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ మెడికల్ కళాశాల కు విచ్చేసిన ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వి. సి. డాక్టర్ పి.చంద్రశేఖర్

**అనంతపురం, మేజర్ న్యూస్** డాక్టర్ ఎన్టీఆర్ యు.హెచ్.ఎస్ వి.సి డాక్టర్ పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ వైద్య విద్యార్థులను మెడికల్ కాలేజీలో సీటు తెచ్చుకున్నందుకు ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి మెడికల్ కళాశాలకు మూడు లక్షల రూపాయలను అభివృద్ధి పనులకు కేటాయిస్తామన్నారు. ప్రతి కళాశాలకు గ్రౌండ్ ను ఏర్పాటు చేస్తామన్నారు. ఇంటర్ కాలేజ్ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. నూతనంగా బీఎస్సీ ఎమర్జెన్సీ మెడిసిన్ ను 20 సీట్లతో ప్రతి మెడికల్ కళాశాలలో ప్రారంభిస్తున్నామన్నారు.వైద్య సిబ్బందిని ఉద్దేశించి వైద్య విద్యార్థులకు ఆదర్శవంతంగా ఉండాలని కోరారు.మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ మాట్లాడుతూ పరిశోధనకు ఒక ప్రత్యేక రోజును కేటాయించడం పట్ల వైస్ ఛాన్సర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వాసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ డి.మల్లీశ్వరి మాట్లాడుతూ వైద్య విద్యార్థులు పరిశోధనల పట్ల అవగాహన పెంచుకోవాలని కోరారు. పెంచుకోవాలన్నారు. వైస్ ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎస్ షారన్ సోనియా మాట్లాడుతూ మెడికల్ కళాశాలలో వైద్య విద్యార్థులు ప్రతి ఏడాది పరిశోధనలు చేస్తున్నారు,వారి పరిశోధనలకు యూనివర్సిటీ తరఫునుంచి చక్కని గుర్తింపు కూడా వచ్చింది అని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ శంకర్ మాట్లాడుతూ కళాశాలలో లెక్చర్ హాల్స్ యొక్క అభివృద్ధి గురించి వైస్ ఛాన్సర్ దృష్టికి తెచ్చారు. వైస్ ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ టి.మధు మాట్లాడుతూ మెడికల్ కళాశాలలో పరిశోధన కమిటీ యొక్క పనితనాన్ని మెచ్చుకున్నారు.



## ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతున్న
# ది మెరీడియన్ పాఠశాల..

చర్యలు తీసుకోవాలని ఏ ఐ ఎఫ్ డి ఎస్ ఆధ్వర్యంలో ఆర్టీవో కు ఫిర్యాదు




**అనంతపురం విద్య మేజర్ న్యూస్** ఫిట్నెస్ లేని బస్సులను నడుపుతున్న ది వెరిడియన్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని అనంతపురం జిల్లా ఆర్టీవో కి శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య జిల్లా కార్యదర్శి సిద్దు మాట్లాడుతూ...అనంతపురం బ్రాహ్మణపల్లి వద్దనున్న ది వెరిడియన్ పాఠశాల యాజమాన్యం ఫిట్నెస్ లేని బస్సులను నడుపుతున్నారన్నారు. శుక్రవారం ఉదయం 8 గంటల సమయంలో విద్యార్థులను ఇంటిదగ్గర పాఠశాలకు తీసుకెళ్తున్న సమయంలో సరిగ్గా కండిషన్ లేక బస్సు దాదాపు ఒక గంట సేపు ముందుకు కదల్లేదు. నిలిచిపోయిన బస్సు ను విద్యార్థులు చేత నెట్టించడం జరిగిందని, విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలాది రూపాయలు బస్సు ఫీజు వసూలు చేసి, కండిషన్ లేని బస్సులు నడుపుతున్న ఈ పాఠశాల బస్సులను సీజ్ చేయాలని సిద్దు డిమాండ్ చేశారు.

## పశువుల ఆరోగ్య
# పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు

-మర్తాడు గ్రామ లో పశు ఆరోగ్య శిబిరాలను ఆకస్మిక తనిఖీ చేసిన.. పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ భూపాల్ రెడ్డి



**గార్లదిన్నె మేజర్ న్యూస్** రాష్ట్రవ్యాప్తంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి పశు ఆరోగ్య శిబిరాలను తనిఖీ చేయడానికి పశుసంవర్ధక శాఖ హెడ్ ఆఫీస్ విజయవాడ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కె భూపాల్ రెడ్డి శుక్రవారం అనంతపురం జిల్లాలో జరుగుతున్న పశు ఆరోగ్య శిబిరాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా గార్లదిన్నె మండల పరిధిలోని మర్తాడు గ్రామంలో జరుగుతున్న పశు ఆరోగ్య శిబిరం ను తనిఖీ చేయడం జరిగింది. గ్రామం వెలుపల ఎక్కడో అడవిలో ఉన్న గొర్రె మందలను సైతం వీక్షించడానికి డాక్టర్ కె భూపాల్ రెడ్డి ఎటువంటి ఇబ్బంది పడకుండా ఓపికతో సందర్శించడం జరిగినది. గ్రామంలోని పాడి పశువులకు, దూడలకు ఉచితంగా నట్టల నివారణ మందులు తాపుతున్న కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పాడి రైతులతో అయిన మాట్లాడుతూ.. ప్రభుత్వం పాడి పశువుల లన్నింటికీ ఉచితంగా నట్టల నివారణ మందులు ఇస్తున్నదని, ఈ మందులు మీ పాడి పశువులకు, దూడలకు వినియోగించుకోవడం వలన పశువును రక్షించుకొని తద్వారా అధిక పాల దిగుబడి పొందే అవకాశం ఉందని, తెలియజేయడం జరిగినది. అంతేకాకుండా ఆ గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని నిర్వహించి 12 జబ్బు బారిన పడినటువంటి పశువులకు ఉచితంగా వైద్యం అందించడం జరిగినది, తర్వాత 2 ఎదలో ఉన్నటువంటి పశువులకు లింగ నిర్ధారిత వీర్య ధారణ చేయడం జరిగినది. 20 పశువులకు చూడి పరీక్షలు నిర్వహించారు.గ్రామంలోని 3450 గొర్రెలకు ఉచితంగా నట్టల నివారణ మందులు ఇవ్వడం జరిగినది మరియు గ్రామంలోని 475 పశువులకు మరియు 107 దూడలకు ఉచితంగా నట్టల నివారణ మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమలో డై డివిజనల్ ఉపసంచాలకులు డాక్టర్ రమేష్ రెడ్డి , జిల్లా పశుగణాభివృద్ధి సంఘం, కార్యనిర్వహణాధికారి డాక్టర్ వెంకటేష్ , సింగనమల ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ పద్మనాభం,మండల పశువైద్యాధికారి డాక్టర్ రమేష్ మైథిలి, రాఘవి, భరత్, రామాంజనేయులు, నాగరాజు, స్వరూప, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను వెంటనే పరిష్కరించండి

**అధికారులకు ఎమ్మెల్యే కాలువ ఆదేశం**





**కనేకల్లు, మేజర్ న్యూస్** : ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం అధికారుల దగ్గరికి వచ్చినప్పుడు వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అధికారులకు సూచించారు. కనేకల్లు మండల కేంద్రంలో శుక్రవారం ఆయన ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జీల పరిష్కారంపై అధికారులకు ఆయన హితోపదేశం చేశారు. మీకు వచ్చిన అర్జీని మరో అధికారికి పంపించి పరిష్కారం చేశామంటే అది సరైన నిర్ణయం కాదని సూచించారు. అర్జీదారుడు ఆశించిన విధంగా పరిష్కరించినప్పుడే అది నాణ్యమైన పరిష్కారం అవుతుందన్నారు. పిజిఆర్ఎస్ విధానం ద్వారా ఈ అర్జీలను సంబంధిత ఉన్నతాధికారులు కూడా చూసుకోవడానికి వీలుగా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఎవరి శాఖలకు సంబంధించిన అర్జీలను వారు పరిశీలించి వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. అప్పుడే ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం పెరుగుతుందనీ, ప్రజలు కూడా సంతోషపడతారన్నారు. ఇప్పటివరకు నిర్వహించిన ప్రజాదర్బాల్లో 523 అర్జీలు స్వీకరించగా అందులో 73 శాతం పరిష్కరింపబడ్డాయని, ప్రోగ్రెస్ లో 125 ఉండగా వివిధ కారణాల వలన ఏడు పెండింగ్లో ఉంచడం జరిగిందన్నారు. పిజిఆర్ఎస్ విధానంలో త్వరగా సమస్యలు పరిష్కారమవుతాయన్న నమ్మకాన్ని, విశ్వాసాన్ని ప్రజల్లో కల్పించేలా అధికారులు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు మరియు అన్ని శాఖల అధికారులు కూడా పాల్గొన్నారు.

## మేనిఫెస్టోలోని హామీలను అమలు చేయాలి - ఎస్టియు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం ఏర్పాటయి సుమారు రెండేళ్లు కావస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో అలసత్వం వహిస్తోంది. అందువల్ల రాష్ట్రోపాధ్యాయ సంఘం పిఆర్సి కమిటీ ఏర్పాటు, ఐఆర్ మంజూరు, బకాయిల చెల్లింపు, సిపిఎస్ రద్దు, తదితర హామీల అమలు కోరుతూ దశల వారి పోరాటానికి పిలుపునిచ్చింది. అందులో భాగంగా బెలుగుప్ప మండల డిప్యూటీ తహసిల్దార్ మధుసూదన్ రావు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి గౌరవ మల్లికార్జున మండల నాయకులు రామస్వామి ముత్యాలప్ప రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిమ్స్ స్మశానంలో మొక్కలు నాటిన యువత



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ మండలం దర్గా, హోన్నూర్ గ్రామంలోని ముస్లిం స్మశానములో గ్రామ యువత శుక్రవారం మొక్కలు నాటారు. స్మశానంలో పచ్చదనం కోసమే ఈ మొక్కలు నాటుతున్నామని యువత తెలిపారు. ఈ కార్యక్రమంలో శర్మాస్, సాదిక్, భాష, బషీర్, లాలు, ఇబ్రహీం, షబ్బీర్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## వజ్రకరూరులో మహాత్మా గాంధీ వర్ధంతి



**వజ్రకరూర్, మేజర్ న్యూస్** : సత్యాగ్రహమే ఆయుదంగా అహింసా మార్గంలో పోరాడి, యావత్ భారత జాతికి స్వేచ్ఛా, స్వాతంత్రాలు అందించిన జాతిపిత మహాత్మా గాంధీ చిరస్మరణీయులని తహసిల్దార్ నరేష్ కుమార్, సర్పంచ్ మోనాలిసా, ఎస్సై నాగ స్వామి, డాక్టర్ సర్దార్ వలి తెలిపారు. వజ్రకరూరు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద సామాజికవేత్త, అంబేద్కర్ అవార్డు గ్రహీత బెంజిమెన్ ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్ముని విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ రుణపడి ఉన్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, సూపర్వైజర్ నాగ శంకర్, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, మరియాదాస్, ప్రాథమిక పాఠశాల చైర్మన్ శాంతా వర్ధన్, ఎస్సీ సీనియర్ నాయకులు సుకుమార్, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి మల్లికార్జున, పట్టా ఖాజాపీరా, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టం ముందు అందరూ సమానమే

**- తహసిల్దార్ సౌజన్య లక్ష్మి**

**లేపాక్షి మేజర్ న్యూస్:**- చట్టం ముందు అందరూ సమానమేనని తహసిల్దార్ సౌజన్య లక్ష్మి తెలిపారు శుక్రవారం రోజు సాయంత్రం మామిడి మాకులపల్లి గ్రామంలో పౌర హక్కుల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమం మామిడి మాకులపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో నిర్వహించడం జరిగింది , ప్రజలకు స్వేచ్ఛ హక్కు, వివక్షత వ్యతిరేకత హక్కు, ప్రాథమిక విద్య హక్కు, రక్షణ హక్కు, చట్టపరమైన రక్షణ, తదితర ముఖ్య చట్టాల గురించి కాలనీ వాసులకు వివరించడం జరిగింది , భారత రాజ్యాంగం పౌరులకు ప్రాథమిక హక్కు కల్పిస్తోందని తెలియజేశారు, పౌర హక్కుల పరిరక్షణ చట్టం 1955 , కుల వివక్షత, అంటరానితనం వాటిని నిషేధిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సై నరేంద్ర, ఆర్ఐ ప్రమీల, వీఆర్వో గంగరత్నమ్మ , జూనియర్ అసిస్టెంట్ పురుషోత్తం రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.




## పెన్షన్ పంపిణీ కార్యక్రమం నేడే



**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్** ప్రభుత్వం , కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని 14 పంచాయతీలలో శనివారం పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 పంచాయతీలలో 6,718మంది పెన్షన్ దారులకు (118 మంది సచివాలయ ఉద్యోగులచే) 2కోట్ల96 లక్షల 85 వేల 500 రూపాయలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 6:30 గంటలకు సాయంత్రం 5 గంటల వరకు పంపిణీ చేస్తామని తెలిపారు. 31వ తేదీన 90 శాతము పూర్తి చేస్తామని, మిగిలిన వారికి ఫిబ్రవరి రెండవ తేదీన పంపిణీ చేస్తామని తెలిపారు. పెన్షన్ దారులు ఎవ్వరు కూడా లంచం ఇవ్వరాదని, అలా ఎవరైనా అడిగితే మా దృష్టికి తీసుకొని రావాలని వారు స్పష్టం చేశారు. పెన్షన్ ఇచ్చే ఉద్యోగులు లబ్ధిదారుల ఇంటి వద్దకే వస్తారని తెలిపారు. కావున ఈ పెన్షన్ పంపిణీ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## పోస్ట్ ఆఫీస్‌లో పిల్లలకు ఆధార్ సంబంధిత సేవలు

**రామగిరి మేజర్ న్యూస్:** పేరూరు గ్రామ సబ్ పోస్ట్ ఆఫీస్ నందు 2 ,3 మరియు 4వ తారీకు వరుసగా మూడు రోజులు ఆధార్ క్యాంపులు నిర్వహించబడును. అనగా బయోమెట్రిక్ అప్డేట్ , మొబైల్ నెంబర్ లింక్ లేదా వేలిముద్రలు అప్డేట్ , అడ్రస్సు మార్పులు చేర్పులు మరియు 5 సంవత్సరాల లోపల పిల్లలకు బాల ఆధార్ తీయడం జరుగును. వీటికి తగిన ఆధారాలతో పేరూరు పోస్ట్ ఆఫీస్ ను సంప్రదించిన ఆధార్ యొక్క సేవలు అన్నియు అందించబడతాయి. ఈ అవకాశం 2వ తారీకు నుండి 4వ తారీకు వరకు మాత్రమే ఉంటుంది. నిర్ణయించిన రుసుము చెల్లించి ఆధార్ సేవలను వినియోగించుకోవాల్సిందిగా కోరడమైనది. కాబట్టి పేరూరు పరిసర గ్రామాల్లో ఉన్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకొని పేరూరు పోస్ట్ ఆఫీస్ ను సందర్శించి మీకు కావలసిన ఆధార్ సేవలను పొందగలరని పేరూరు సబ్ పోస్ట్ మాస్టర్ మురళి , ధర్మవరం పోస్టల్ ఇన్స్పెక్టర్ శ్రీ రాజేష్ మరియు హిందూపురం తపాలా సూపరింటెండెంట్ రెడ్డి భాషా ప్రజలను కోరడమైనది. సంప్రదించవలసిన నెంబర్ 9959463354..

## శ్రీ షిరిడి సాయి విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా వందేమాతరం వారోత్సవాలు...

**ప్రిన్సిపల్ సి ముత్యాలప్ప**



రామగిరి మేజర్ న్యూస్ : శ్రీ షిరిడి సాయి విద్యానికేతన్ లో శుక్రవారం వందేమాతరం వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. వారోత్సవాలను పురస్కరించుకొని పాఠశాల విద్యార్థిని విద్యార్థులను ఆంగ్ల అక్షరాలలో వందేమాతరం ఆకారంలో కూర్చోబెట్టి, వందేమాతరం గీతం యొక్క ప్రాముఖ్యత, బంకించంద్ర చటర్జీ భారత స్వాతంత్ర ఉద్యమంలో ప్రజలలో బ్రిటిష్ వాళ్లపైన పోరాటం చేయడానికి మీ జీవితాన్ని రచించి పత్రికల ద్వారా చైతన్యం తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్యాలప్ప పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పిల్లలు , పాఠశాల టీచర్స్ మూకుమ్మడిగా వందేమాతర గీతం ఆలపించి దేశభక్తిని చాటుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొనడం జరిగింది.

## ప్రమాదంలో ఉన్న వారిని రక్షించాలి..

**జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు ఓం ప్రకాష్ గౌడ్.**



**ధర్మవరంటౌన్, మేజర్ న్యూస్** ప్రమాదంలో ఉన్న వారిని రక్షించాలని జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు ఓం ప్రకాష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి ఘటన ప్రదేశంలో ఉన్నవారు తక్షణ సహాయం అందించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారిని మానవత దృక్పథంతో సహాయం చేసే వారిని కేంద్రప్రభుత్వంచె ప్రవేశ పెట్టిన రహవీర్ స్కీమ్ కింద రాహ్ వీర్లు గా కేంద్ర ప్రభుత్వం గుర్తించి రూ. 25 వేలు నగదు ప్రోత్సాహక బహుమతి అందిస్తూ ప్రశంస పత్రాన్ని కూడా ఇస్తారని తెలిపారు. పోలీస్ కేసులకు భయపడకుండా రోడ్డు ప్రమాదాల్లో గాయపడ్డ వారిని గోల్డెన్ అవర్లో ప్రాణాలను కాపాడడం కోసం, రోడ్డు భద్రతపై అవగాహన పెంచాలనే ఉద్దేశంతో ఈ పథకం ప్రారంభించినట్లు తెలిపారు.

## నేడే ఉప్పరహాల్‌కు ఎమ్మెల్యే రాక

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్** : బొమ్మనహాల్ మండలం ఉప్పరహాల్ గ్రామంలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా ఫింఛన్లను ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పంపిణీ చేస్తున్నారని మండల కన్వీనర్ బలరాం రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, అనుబంధ విభాగాల సభ్యులు, గ్రామ నాయకులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# పూర్తికాని అంగన్వాడీ భవనాలు

**పట్టించుకోని అధికారులు**

**ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు**





**కనేకల్, మేజర్ న్యూస్ :** కనేకల్ పట్టణంలో కొన్ని సంవత్సరాలుగా అంగన్వాడీ సెంటర్లకు సంబంధించిన భవనాలు నిరుపయోగంగా పడి ఉండటంపై స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. లక్షల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ఈ అంగన్వాడీ భవనాలు ఉపయోగంలోకి రాకుండా నిర్లక్ష్యంగా వదిలేయడం పట్ల అధికారులపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రి వెనుక భాగంలో మారెమ్మ గుడి సమీపంలో ఉన్న ఒకటో సెంటర్ భవనం, అలాగే ఒకటో వార్డులో మటన్ మార్కెట్ వెనుక భాగంలో ఉన్న మరో అంగన్వాడీ భవనం సంవత్సరాలుగా పాడైపోయి దుర్వాసనతో నిండిపోయిన పరిస్థితి నెలకొంది. ఈ భవనాలను మనుషులు, మూగజీవాలు మలమూత్ర విసర్జన కోసం ఉపయోగించు కుంటు న్నారని, అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. చిన్నారులకు ఉపయోగపడాల్సిన అంగన్వాడీ కేంద్రాలు ఇలా నిర్వీర్యంగా మారడం బాధాకరమని వారు పేర్కొన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ భవనాలకు మరమ్మత్తులు చేపట్టి, అంగన్వాడీ సెంటర్లను పునఃప్రారంభించాలని, చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# మ్యానిఫెస్టో హామీలకై ఉపాధ్యాయుల ధర్నా



**కుందుర్పి(మేజర్ న్యూస్)** ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టియు ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక శాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్సనర్లకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల తక్షణమే అమలు కోరుతూ ఎస్టియు కుందుర్పిమండల సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహాధర్నా కార్యక్రమానికి రాష్ట్రోపా ధ్యాయ సంఘం (ఎస్టియు) రాష్ట్రఉపాధ్యక్షులు కృష్ణమూర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 11వ పిఆర్సి గడువు పూర్తయి ముప్పై నెలలు గడిచిన,12వ పిఆర్సి కమిటీ ఏర్పాటు చేయక పోవడం ఏమిటన్నారు, తక్షణమే 12వ పిఆర్సి కమిటీ వేసి 30% ఐఆర్ ప్రకటిస్తూ,సిపియస్ ను రద్దుపై వెంటనేనిర్ణయం తీసుకొని పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్సనర్లకు పదవివిరమణ చేసిన ఉద్యోగులకు పదవీవిరమణ చేసిన మరుసటి రోజునే పెన్షన్ సౌలభ్యం కల్పించాలని, పెండింగ్ డిఎ లను ప్రకటిస్తూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయలకు టెట్ మినహాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్ల తో కూడిన వినతిపత్రాన్ని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అందించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్ష,కార్యదర్శిలు రేవణ్ణ, తిప్పేస్వామి,ఆర్థిక కార్యదర్శి మంజునాథ,జిల్లా ఉపాధ్యక్షు లు రాధాకృష్ణంరాజు,జిల్లా సహాయ ఆర్థికకార్యదర్శి చన్నరాయప్ప,జిల్లా కౌన్సిలర్స్ శివలింగప్ప,తిప్పే స్వామి,హనుమంతప్ప, క్రిష్ణమూర్తి,స్థానిక ఉపాధ్యాయులు మల్లికార్జున, రామాంజనేయులు,మండల సిపియస్ కన్వీనర్ గురుస్వామి, లింగరాజు, హనుమంతరాయుడు, నాగేష్ బాబు,శివకుమార్, మంజునాథ, వీరేష్. వాణిశ్రీ, రాజేశ్వరి, అరుణ, నాగవేణీ, రోచనాపాణి,భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

# కోవిడ్ అమరవీరులకు ఘనంగా నివాళులు

**- ఇండియన్ మెడికల్ అసోసియేషన్, సంకారపు నరసింహులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** భారతదేశంలో కోవిడ్ అనే వ్యాధి దేశ ప్రజలను దిగ్భ్రాంతులను చేసే సమయంలో, వైద్యులుగా వారి ప్రాణాలను అడ్డుపెట్టి ఎంతోమంది ప్రజలను దేశంలోని వైద్యులు కాపాడి తమ ప్రాణాలను అర్పించడం జరిగిందని, అందుకే వారికి ధర్మవరం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ శాఖ తరపున ఘనంగా నివాళులు అర్పిస్తున్నట్లు సంకారపు నరసింహులు తెలిపారు. వారు మాట్లాడుతూ తమ వృత్తిని పణంగా పెట్టి ప్రాణాలు కోల్పోవడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. అందుకే ప్రతి సంవత్సరం జనవరి 30వ తేదీన అమరవీరుల దినోత్సవాన్ని జరుపుకుం టున్నామని తెలిపారు. అప్పట్లో అకుంఠిత దీక్షతో కోవిడ్ మహమ్మారిని రూపుమాపుటలో వైద్యుల పాత్ర ఎంతో కీలకంగా దేశంలో మారిందని తెలిపారు. మృతి చెందిన వైద్యులందరినీ సంస్మరించుకుంటూ వారి జీవిత త్యాగాలను గుర్తించుకుంటూ వారికి ఘన నివాళులు వైద్యులందరూ అర్పించడం జరిగిందన్నారు. వీరి వారసత్వాన్ని మా గుండెల్లో నింపుకొని ముందుకు సాగుతామని వారు పునరాద్ఘాటించారు.

# గాంధీజీ వర్ధంతి వేళ మునిసిపల్ అధికారుల నిర్లక్ష్యంపై ఎస్ఎఫ్ఐ నిరసన



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలను కాపాడటంలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. అయితే, గాంధీ వర్ధంతి వంటి కీలకమైన రోజున మునిసిపల్ అధికారులు ప్రదర్శించిన నిర్లక్ష్యాన్ని ఎస్.ఎఫ్.ఐ తీవ్రంగా ఖండించింది. విగ్రహం పరిసరాలను శుభ్రం చేయకపోవడం, కనీసం పూలమాలలు వేసి నివాళులు అర్పించడంలో అధికారులు విఫలమయ్యారని మహాత్ముని విగ్రహం వద్ద పేరుకుపోయిన దుమ్ము, చెత్తను తొలగించడంలో మునిసిపల్ యంత్రాంగం పూర్తిగా విఫలమైంది అని తెలిపారు. జాతీయ పండుగలు, మహనీయుల వర్ధంతి/జయంతి కార్యక్రమాలను విస్మరిస్తున్న అధికారులపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. మరోవైపు గాంధీ మరణానికి కారణమైన గాడ్సేను స్వతంత్ర ఉద్యమకారుడి గా, దేవుడిగా చిత్రీకరిస్తూ యావత్తు ప్రజలను మోసపరిచే విధంగా బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనాథ్, ధర్మవరం పట్టణ అధ్యక్షులు అమన్, ఉపాధ్యక్షులు బాలాజీ, అఖిల్, గోవర్ధన్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత తగదు

**వజ్రకరూర్ లో కుష్టు వ్యాధి నివారణ పై అవగాహన**



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకుండా వారి పట్ల ప్రేమ, దయ, కరుణ చూపించాలని డాక్టర్ సర్దార్ వలి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్ తెలిపారు. వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని స్పర్శ ( కుష్టు) వ్యాధి నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని డాక్టర్ సర్దార్ వలి ఆరోగ్య సిబ్బందితో కలిసి జాతిపిత చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుష్టు వ్యాధి నిర్మూలనలో భాగంగా స్పర్శ కార్యక్రమాన్ని జనవరి 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు 15 రోజులపాటు కొనసాగుతున్నట్లు తెలిపారు. కుష్టు వ్యాధి గ్రస్తులను ముందస్తుగా గుర్తించి వారికి వైద్య సేవలు అందించడం కార్యక్రమం ఉద్దేశం అన్నారు. స్పర్శ లేని మచ్చలు ఉంటే కుష్టి వ్యాధిగా నిర్ధారించి వారికి తగిన వైద్యం అందజేయనున్నట్లు తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరికి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం ఎంతో అవసరమన్నారు. కుష్టి వ్యాధికి భయపడాల్సిన అవసరం లేదని, ప్రారంభ దశలో వ్యాధిని గుర్తిస్తే సులభంగా నయం చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమానికి గ్రామస్తులు సంపూర్ణ సహకారం అందించాలని పిలుపునిచ్చారు. గ్రామస్తులకు కుష్టు వ్యాధి లక్షణాలు, నివారణ మార్గాలు, చికిత్స సదుపాయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ కుమారస్వామి, డీపీఎంఓ మరియా దాసు, సూపర్వైజర్లు నాగ శంకర్, సుశీల, ఫార్మసిస్ట్ రామచంద్రనాయక్, హెల్త్ అసిస్టెంట్ లు సంపత్, నాగరాజు, ఏఎన్ఎం లు, శ్రీలక్ష్మి, రాజేశ్వరి ఆశా కార్యకర్తలు ఆనందలక్ష్మి, ప్రభావతి, మెరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 'స్పర్శ' కుష్ఠు నివారణ కార్యక్రమం ప్రారంభం



బొమ్మనహల్, మేజర్ న్యూస్ : వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కుష్ఠు నివారణ/నిర్మూలన కార్యక్రమం 'స్పర్శ' శుక్రవారం బొమ్మనహాళ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభమైంది. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమం ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు 15 రోజులపాటు కొనసాగనుంది. కుష్ఠు వ్యాధి గ్రస్తులను ముందస్తుగా గుర్తించడం, స్పర్శ లేని మచ్చలు ఉన్న వారిని గుర్తించి తగిన వైద్య సేవలు అందించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని బొమ్మనహాళ్ వైద్యాధికారి శ్రీలక్ష్మి తెలిపారు. మొదటి రోజు సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బొమ్మనహాళ్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం ఎంతో అవసరమని, కుష్ఠు వ్యాధిని భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఎ బీమా, ఏఎన్ఎం భాగ్య, సూపర్వైజర్ రుక్మిణి, ఆశ వర్కర్లు భాగ్య, సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గుంతల రహదారితో ప్రయాణికుల ఇక్కట్లు



బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ మండలం దర్గా, హోన్నూర్ నుంచి వన్నల్లి రహదారి గుంతలు పడడం తో ప్రయాణి కులు పడరాన్ని పాట్లు పడు తున్నారు. వాహనా ల్లో వెళ్లే చోదకులు గుంతలు ఉండడంతో ప్రయాణం నరకంగా సాగుతుంది. ఈ రహదారి మీద ఆర్టీసీ బస్సులు వాహనాలు తిరుగుతున్న సమయంలో గుంతల మయం కావడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం అన్ని రోడ్లకు గుంతలకు ప్యాచులు వేస్తున్నారు. అయితే ఈ రహదారికి గుంతలు మూసివేయడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ రోడ్లుకున్న గుంతలను ప్యాచులు వేయాలని పలువురు కోరుతున్నారు.



## మహాత్ముడి విగ్రహానికి పూలమాలలు వేసిన నాయకులు

**కదిరి అర్బన్, మేజర్ న్యూస్ :** మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పాత చట్టం పునరుదించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రాజీపేట స్కూల్లో ఉన్న మహా త్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం పాత పద్ధతుల్లోనే ఉపాధి హామీ చట్టం కొనసాగించాలని ప్రతిజ్ఞ చేశారు. నాయకులు మాట్లాడుతూ మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం పాద పద్ధతిలోనే కొనసాగించాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్నవిబి రాంజీ పేరు మార్చి 125 రోజులు పని కల్పిస్తామని కేంద్ర ప్రభుత్వం చెబుతుందన్నారు. ఇప్పటికే వంద రోజులు పని కల్పించకుండా అదనంగా పని కల్పిస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పడం చూస్తే చాలా విడ్డూరంగా ఉందన్నారు. కావున పాత పద్ధతిలోనే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని లేనిపక్షంలో దశలవారీగా ఆందో ళనలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి జగన్మోహన్,పట్టణ కమిటీ సభ్యులు బాబ్జాన్, రామ్మోహన్, శంకర్ రెడ్డి, నాయకులు సుధాకర్ రెడ్డి, ఆంజనేయులు, రఫీ, నాగరాజు, రామాని నాయక్, కృష్ణా నాయక్, మహిళలు రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి

**తలుపుల, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక మూడు రోడ్ల కూడలిలో మహాత్మా గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్ముడి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహాత్మాగాంధీ దేశ స్వాతంత్రం కోసం శాంతియుతంగా పోరాటం చేశారని అహింస మార్గంలో నడుచుకోవాలని తెలిపారన్నారు. గాంధీజీ చూపిన మార్గంలోని అందరూ నడుచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అభిమానులు ఎద్దుల రాముడు, నామ క్రిష్ణ ప్రసాద్, సుంకు నాగరాజు, టైలర్ రాజు,సుబ్బయ్య, రామయ్య, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి...రాధాక్రిష్ణారెడ్డి



**శింగనమల,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న ఇప్పటి వరకు ఉద్యోగ,ఉపాధ్యాయులకు సంబంధించిన బకాయిలపై ఎటువంటి ప్రకటన చేయకపోవడం బాధకరమని వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేట్ రాష్ట్ర ప్రెసిడెంట్ ఎ.రాధాక్రి ష్టారెడ్డి తెలియజేశారు.ఎన్నికల హామీలో భాగంగ ఉద్యోగులకు సంబంధించిన అన్ని బకాయిలను చెల్లిస్తామని హామి ఇవ్వడమే కానీ ఇంతవరకు డిఏ బకాయిలు, పిఆర్సీ,సరెండర్ లీవు, హెల్త్ కార్డు సమస్యలు మొదలైనవి ఏమి చెల్లించలేదని విమర్శించారు.కనీసం ఐఆర్ కూడా ప్రకటించలేదన్నారు.కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలను ఉద్యోగుల ద్వారా అమలుపరుస్తూ,ఉద్యోగులకు రావాల్సిన ప్రయోజనాలను ఏమాత్రం పట్టించుకోకుండా గాలికి వదిలేసిందని తెలిపారు.గత ప్రభుత్వం ఉద్యోగులకు అధికారంలోకి రాగానే 27 శాతం ఐఆర్ అందించి తగ్గించినప్పటికీ కనీసం ఐఆర్ 25 శాతం అందించడం జరిగిందన్నారు.కూటమి ప్రభుత్వం మొదటికే మోసం చేస్తోందని విమర్శించారు.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి 30 శాతం ఐఆర్ ప్రకటించి పిఆర్సీ కమిషన్ నియమించి పెండింగ్లో ఉన్న 30 వేల కోట్ల బకాయిలను రూట్ మ్యాప్ ప్రకటించి విడతలవారీగా చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించకపోతే ఐక్య ఉద్యమాలతో రాష్ట్రస్థాయిలో పోరాటాలు చేస్తామని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు.

# ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పై చేసిన తప్పుడు ఆరోపణపై తిప్పి కొట్టిన మండల తెదేపా నాయకులు

**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు మడకశిర శాసనసభ్యులు టిటిడి బోర్డు మెంబర్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు పై చేసిన ఆరోపణపై మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ సింగల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప మండల కార్యదర్శి మాజీ సర్పంచ్ శ్రీనాథ్ మూర్తి లాయర్ శివకుమార్ క్లస్టర్ ఇంచార్జ్ చిత్ర శేఖర్ ,ఎంపిటిసి వనజ శశిధర్ , మండల తెదేపా నాయకులు వీరు అందరూ మడకశిర సమన్వయ కర్త ఈరలక్కప్ప చేసిన తప్పుడు ఆరోపణ పై తిప్పి కొట్టారు మన ఎమ్మెస్ రాజు నీటి సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి గ్రామంలోనూ త్రాగునీటి సమస్య పై ప్రతి గ్రామం లోనూ త్రాగునీరు కొరత ఏ గ్రామంలో కూడా ఉండకూడదని ముఖ్య ఉద్దేశంతో ఎమ్మెల్యే సొంత నిధులతో బోర్లు వేసి నీటి సమస్యను చాలా వరకు సమస్యలను పూర్తి చేశారు ఇటువంటి మంచి నాయకుడు ఎమ్మెస్ రాజు ఎమ్మెల్యేగా రావడం మడకశిర నియోజకవర్గం ప్రజలు చేసుకున్న అదృష్టం అటువంటి నాయకుడి పైన



బురద చెల్లడం సరికాదు ఈరలక్కప్ప మీ గ్రామం సమీపాన ఎం జె పి కళాశాల మీ ప్రభుత్వ హయాములో నిలిచిపోయిన పనులను ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అన్న వచ్చినప్పుడు నుంచి శరవేగం గా పనులు జరుగుతున్నాయి రోజు నువ్వు చూస్తున్నావు కదా మరియు గుడిబండ చెరువులో కృష్ణా జలాలను 70% నింపిన ఘనత ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు కాదా త్రాగునీరు సమస్యపై సొంత నిధులతో బోర్లు వేసే త్రాగునీరు సమస్యను పరిష్కారం సీఎం రిలీఫ్ ఫండ్ , సిమెంటు రోడ్లు, పెన్షన్, రైతులకు అన్నదాత సుఖీభవ ఇతర ఎన్నో కార్యక్రమంలో ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలకు కోసం పోరాడుతున్న మడకశిర అభివృద్ధి చెందుతున్న చూసి ఓర్వలేక ఇలా మాట్లాడడం సరికాదు మండలం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు హెచ్చరించారు.

# రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరి బాధ్యత:-ఎస్పీ సతీష్ కుమార్

**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆర్టీసీ డిపో ప్రాంగణంలో డి పి టి ఓ మధుసూదన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా 37వ జాతీయ రోడ్డు భద్రత మాసం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రహదారులపై చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని, అందుకే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఆర్టీసీ డ్రైవర్లు అంటే ప్రజల్లో ప్రత్యేకమైన నమ్మకం ఉందన్నారు.ఎంత ఆలస్యమైనా సురక్షితంగా గమ్యం చేరుస్తారనే విశ్వాసంతోనే ప్రజలు ఆర్టీసీ ప్రయాణాన్ని ఎంచుకుంటున్నారన్నారు. ప్రైవేట్ బస్సులకు ధీటుగా ఆర్టీసీలో అన్ని ఆధునిక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు.డ్రైవర్లు అత్యున్నత స్థాయి శిక్షణ పొందినందువల్లే రహదారి ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయన్నారు. డ్రైవర్లు



ఆరోగ్యంగా, ప్రశాంతంగా ఉన్నప్పుడే ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చగలరన్నారు.రోడ్డు ప్రమాదాలను నివారించడానికి, వేగ నియంత్రణ పాటించడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం,మొబైల్ ఫోన్ వాడుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు.ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లాస్థాయిలో ముగ్గురు ఉత్తమ ప్రమాద రహిత డ్రైవర్లు, మరియు ఆరు డిపోలలో ఎంపిక చేసిన 18 మంది ప్రమాద డ్రైవర్లకు విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన, ఆర్టీసీ డ్రైవర్లను జిల్లా ఎస్పీ శాలువాలతో సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సువర్ణ, డిపో మేనేజర్ ఇనాయతుల్లా, అధికారులు హరిత, విజయానంద,ఆరు డిపోలకు చెందిన మేనేజర్లు, ట్రాఫిక్ మెకానికల్ ఇన్చార్జులు డ్రైవర్లు మెకానికల్ సిబ్బంది అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## పివికెకె డిప్లొమా కళాశాలలో ఘనంగా
# ప్రారంభమైన స్వాధ్యాయ 2026

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం రుద్రంపేట పివికెకె డిప్లొమా కళాశాలలో శుక్రవారం స్వాధ్యాయ–2026 పేరిట రెండు రోజుల జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం జిల్లా ఆర్. డి . టి మహిళా సాధికారిక డైరెక్టర్ విశాల ఫెర్రర్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 179 నమూనాలని తయారు చేయడం మామూలు విషయం కాదు. మీకున్న జ్ఞానాన్ని బయటకు పెట్టడానికి ఇది ఒక మంచి అవకాశం, విద్యార్థులు పుస్తకంలో బట్టి పట్టి చదవడమే కాకుండా పుస్తకాల్లోనే పరిజ్ఞానాన్ని బయటకు తీయడానికి ఆలోచన విధానాన్ని పెంపొందించడానికి సహాయం చేస్తుంది విద్యార్థులలో సైన్సు పట్ల ఆసక్తిని పెంపొందించడానికి, అన్వేషణ దృక్పథం పెరిగేందుకు ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్లు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. శ్రీ బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ డా. పల్లె వెంకట కృష్ణ కిషోర్ మాట్లాడుతూ చిన్నతనం నుండే విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకొని భవిష్యత్తులో ప్రజల అవసరాలకు తగ్గట్టు శాస్త్ర సాంకేతికతను కొత్త పుంతలు తొక్కించాలని ఆకాంక్షించారు. స్వాధ్యాయ అంటే స్వయంగా అధ్యయనం చేసుకోవడం, ఇది విద్యార్థుల ప్రదర్శించిన ప్రాజెక్టు అద్భుతంగా ఉన్నాయని, డిప్లొమా విద్యతో వారు భవిష్యత్తులో మరింత విజయవంతంగా ఉంటారని చెప్పారు. పివికెకె డిప్లొమా కళాశాల పిన్సిపాల్ డా.జి.యన్. యస్ వైభవ్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం స్వాధ్యాయ కార్యక్రమం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామన్నారు. ఈ సంవత్సరం 179 నమూనాలు ప్రదర్శనకు వచ్చాయి.




వీటిని 4500 మందికి పైగా వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు సందర్శించేందుకు వచ్చారు అని తెలియజేశారు.

### స్వాధ్యాయ 2026 ముఖ్య నమూనాలు

బేస్ ఐ సోలేటేడ్ సిస్టమ్, నివాస నిర్మాణం యొక్క ఎక్స్రే ఏఐ స్మార్ట్ గవర్నమెంట్ హాస్పిటల్, స్మార్ట్ స్టేషనరీ, విత్తనం విత్తే రోబోట్, కార్బన్ శు ద్దీకరణ,బ్లూటూత్ ఆపరేటర్ గ్రాస్ కట్టర్, ఆల్కహాల్ డిటెక్షన్ సిస్టమ్ మరియు ఇంజిన్ లాక్ జి ఎస్ ఎం జి పి ఎస్ మాడ్యూల్, ఆటోమేటిక్ వైపర్ కంట్రోల్ వీల్ చైర్, మెకానికల్ హామర్, ఈ నమూనాలు సందర్శకులను అబ్బురపరుస్తున్నాయి. కార్యక్రమంలో అకడెమిక్ డీన్ డా. వై. సంతోష్ కుమార్ రెడ్డి, పివికెకె ఐటీ కళాశాల ప్రిన్సిపల్ డా. బండి రమేష్ బాబు, కళాశాల ప్రిన్సిపాల్ డా. యం సుబ్బారావు, పివికెకె డిప్లొమా విభాగాధిపతులు, అధ్యాపక బృందం కూడా పాల్గొన్నారు. ఈ రెండు రోజుల కార్యక్రమంలో విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు. అలాగే, బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ప్రకటించారు.

## మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి..

**గుమ్మగట్ట,మేజర్ న్యూస్:** శనివారం గుమ్మగట్ట. మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల ఎంపీడీవో సందర్శించారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో ఎంపీడీవో మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించేందుకు ఉన్న నూరు రోజుల ప్రణాళికను ఉపయోగించి షెడ్యూల్ ప్రకారం పాఠ నా సారాంశాలను బోధిస్తూ, విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించి మంచి మార్కులతో ఉత్తీర్ణ సాధించేందుకు సహకరించాలని గుమ్మగట్ట ఎంపీడీవో జయరాములు సూచించారు. మార్చి 16 తేదీ నుండి జరిగే పదవ తరగతి పరీక్షలకు అభ్యర్థులకు నైపుణ్యాన్ని కలిగేలా విద్యా బోధనతో ఉపాధ్యాయులు తరచుగా తరగతులు నిర్వహిస్తూ, ప్రశ్నోత్తర కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, అబ్బాస్, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





## అవార్డు గ్రహీతలకు సన్మానం

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** గణతంత్ర దినోత్సవ సందర్భంగా సత్య సాయిజిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ చేతుల మీదుగా ఉత్తమ మండల విద్యాశాఖ అధికారిగా కే.వేమ నారాయణ, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మెసెంజర్ గా పనిచేస్తున్న నాగరాజు అందుకోవడం జరిగింది. శుక్రవారం నల్లమాడ మండల విద్యాశాఖ కార్యాలయంలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న సిబ్బంది ఇరువురికి పూలమాలలు వేసి దుశ్యాలవతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండ లంలో విద్యాశాఖ అధికారిగా ఎప్పటి కప్పుడు ప్రభుత్వం అందిస్తున్న సేవలను పేద విద్యార్థులకు అందించడంతోపాటు ప్రభుత్వ బడులలో నాణ్యతగా ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి కృషి చేయడం జరుగుతుందని, అందులో భాగంగానే విధి నిర్వహణలో ముక్కుసూటిగా ఉండి తమ వంతు కృషి చేయడం జరిగిందన్నారు. అందుకు ఉన్నతాధికారులు గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మరిన్ని ఉన్నత పదవులు పొంది మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది మహమ్మద్ రఫీ, నరేష్, మదర్ అలీ, ఆనంద నాయక్, శంకర్ నాయక్, శ్రీకాంత్, సాయి, నాగరాజు తదితరులు ఉన్నారు.

## ‘ ఫిబ్రవరి 16 నుండి గుంతకల్లు-హిందూపురం పాసింజర్ రైళ్ళురద్దు..”

### –మరికొన్ని పాక్షికంగా రద్దు...

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో జరుగుతున్న రైలుమార్గం సాంకేతికపనుల కారణంగా గుంతకల్లు-హిందూపూరం-గుంతకల్లు మధ్య తిరిగే పాసింజర్ రైలుసర్వీసులను రద్దు చేయడంతో పాటు,మరికొన్ని రైలుసర్వీసులను పాక్షికంగా రద్దుచేసినట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని గుంతకల్లు-గుత్తి- ధర్మవరం సెక్షన్ లో జరుగుతున్న నాన్ ఇంటర్ లాకింగ్ సాంకేతిక పనుల కారణంగా గుంతకల్లు నుండి హిందూపురం వెళ్ళే నంబర్ 77213 పాసింజర్ రైలును ఫిబ్రవరి 16 నుండి 22 వరకు, హిందూపురం నుండి గుంతకల్లు వెళ్ళే నంబర్ 77214 పాసింజర్ రైలు సర్వీసులను ఫిబ్రవరి 17 నుండి 23 రద్దు చేశామన్నారు. అదేవిధంగా బెంగళూరు సిటీ-అనంతపురం-బెంగళూరు సిటీ మధ్య తిరిగే నంబర్ 66559/60 రైలుసర్వీసులను ఫిబ్రవరి 17 నుండి 22 వరకు సత్యసాయి ప్రశాంతి నిలయం(పుట్టపర్తి)/హిందూపురం మధ్య పాక్షికంగా రద్దుచేశారు. అలాగే నర్సాపురం నుంచి ధర్మవరం వెళ్ళే నంబర్ 17247 ఎక్స్ ప్రెస్ ను ఫిబ్రవరి 20,21 తేదీల్లో, ధర్మవరం నుంచి నర్సాపురం వెళ్ళే నంబర్ 17248 ఎక్స్ ప్రెస్ ను ఫిబ్రవరి 21,22 తేదీల్లో కదిరి-ధర్మవరం మధ్య, మచిలీపట్నం-ధర్మవరం మధ్య తిరిగే నంబర్ 17215 ఎక్స్ ప్రెస్ ను ఫిబ్రవరి 20, 21 తేదీల్లో ధర్మవరం- మచిలీపట్నం మధ్యతిరిగే నంబర్ 17216 ఎక్స్ ప్రెస్ ను ఫిబ్రవరి 21,22 తేదీల్లో అనంతపురం,ధర్మవరం మధ్య, నాందేడ్-ధర్మవరం మధ్య తిరిగే నంబర్ 07189 ఎక్స్ ప్రెస్ ను ఫిబ్రవరి 20న, ధర్మవరం-నాందేడ్ మధ్య తిరిగే నంబర్ 07190 ఎక్స్ ప్రెస్ ను ఫిబ్రవరి 22న, కదిరి-ధర్మవరం మధ్య పాక్షికంగా రద్దుచేసినట్లు వారు తెలిపారు.

## జాతీయ ఉత్తమ సేవా రత్న అవార్డు అందుకున్న బంటనహల్ హనుమంతు

గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో శుక్రవారం శ్రీపతి చారిటబుల్ ట్రస్ట్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా శ్రీపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నరసింహయ్య, శ్రీ రాజరాజేశ్వరి పీఠాధిపతి స్వామీజీ చేతుల మీదగా జాతీయ ఉత్తమ సేవా రత్న అవార్డును బంటనహళ్ హనుమంతు అందుకున్నారు. అనంతపురం జిల్లా గుంతకల్లు నుండి ప్రాణదాత సేవా సమితి ద్వారా నిర్వహిస్తున్న సేవ కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డు ఇచ్చినట్లు హనుమంతు తెలిపారు. ఈ సందర్భంగా బంటనహల్ హనుమంతు మాట్లాడుతూ.. జాతీయ ఉత్తమ సేవా రత్న అవార్డుకు ఎంపిక చేసినందుకు చాలా సంతోషంగా ఉందనీ, ఈ అవార్డ్ నాకు రావడానికి సహకరించిన మా సభ్యులు. రక్తదాతలుకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి అంకితం చేస్తున్నట్లు తెలియజేశారు.




## నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తున్న ఏకైక ఎమ్మేల్ ఎమ్మేస్ రాజు.

### –భాజపా రాష్ట్ర నాయకులు సింగల్ విండో డైరెక్టర్ ఎస్ చంద్రశేఖర్.

మడకశిర, మేజర్ న్యూస్:నియోజకవర్గ అభివృద్ధి కి అహర్నిశలు కృషి చేస్తున్న శ్రీ సత్య సాయి జిల్లా తెదేపా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎమ్ ఎస్ రాజు పై మీడియా ముఖంగా అనిచిత వ్యాఖ్యలు చేసిన ఈరలక్కప్ప తన స్థాయిని మరిచి మాట్లాడడం మంచిది కాదన్నారు.ఇదే నెలలో 18 అభివృద్ధి కార్యక్రమాలను నియోజకవర్గం లో ఎమ్మెల్యే నిర్వహించాడని అవి నీ కంటికి కనబడలేదా అని ఆయన ప్రశ్నించారు. మీరు ఐదు సంవత్సరాల వ్యవధిలో కనీసం మడకశిర పావగడ రోడ్డు నుండి మధుగిరి రోడ్డు వరకు అలాగే రాజీవ్ గాంధీ సర్కిల్లో ఉన్నటువంటి విద్యుత్ యాంత్రికను తొలగించకపోవడం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యే అయినా తొలి మాసంలోనే ఆ విద్యుత్ యాంత్రికను తొలగించి నా ఘనత మా కూటమి ఎమ్మెల్యే ఎమ్మేస్ రాజు దేనని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ఆయన గెలిచినప్పటి నుండి నియోజకవర్గం లో ఎక్కడ కూడా నీటి సమస్య రాకుండా ఐదు మండలాల్లో దాదాపుగా 240 బోర్ బావులను తవ్వి గ్రామాల్లో నీటి సమస్య రాకుండా తగు జాగ్రత్త తీసుకున్న ఏకైక వ్యక్తి ఎమ్మెల్యే ఎమ్ ఎస్ రాజు అని ఆయన తెలిపారు.రాజకీయ లలో విమర్శలు ప్రతి విమర్శలు ఉండాలే తప్ప పచ్చకామర్లు ఉన్నవారికి ప్రపంచం



అంత పచ్చగా కనిపించినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. నియోజకవర్గంలో ని అర్హత కలిగిన లబ్దిదారులకు పదివేల పట్టాలు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారని,అదే మీ ప్రభుత్వమైతే పదివేల పట్టాలకు 20 లక్షల రూపాయలు వసూలు చేసేవారని, కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం లో ఎక్కడే కానీ ఒక పట్టాకు కూడా ఒక రూపాయి తీసుకోకుండా పేదలకు పట్టాలు పంపిణి చేసిన ఘనత ఎమ్మెల్యే ఎమ్మేస్ రాజుకే దక్కుతుందన్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా మనురు. హరే సముద్రం. మడకశిర చెరువులకు తీసుకువచ్చి అలాగే గుడిబండ అమరాపురం వరకు కూడా నీరు వదులుతామని ఎమ్మెల్యే తెలిపితే మీకు హేళనగా కనబడుతుందా దొంగే దొంగ అన్నట్లు మాట్లాడడం సరికాదన్నారు. ఏదైనా విమర్శ చేయాల్సి వస్తే ఉన్న వాస్తవాలను క్షుణ్ణంగా పరిశీలించి తెలుసుకొని ఎమ్మెల్యే ఎమ్ ఎస్ రాజు గురించి మాట్లాడాలే కానీ పిచ్చి పిచ్చిగా మాట్లాడితే నిన్ను ప్రజలు తిరస్కరిస్తారని ఉన్నది ఉన్నట్లే మాట్లాడాలని చంద్రశేఖర్ లక్కప్ప కోరారు. ఇలా అభివృద్ధి చేసుకుంటూ పోతున్నటువంటి ఎమ్మెల్యే కు బాసటగా నిలవాలి కానీ విషప్రచారం చేయడం మీ వైసీపీ నాయకులకే చెల్లుతుందని అయితే దానిని నియోజకవర్గం ప్రజలు నమ్మరని తెలుసుకోవాలని ఈ సందర్భంగా ఈరలక్కప్ప ను ఆయన కోరారు.

## ఉపాధి హామీ పథకంలో పాత విధానాన్నే కొనసాగించాలి

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గుంతకల్ పట్టణంలోని స్థానిక గాంధీ చౌక్ వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే. దేవేంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బి గోవిందు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్రస్వామీ, హమాలి రాష్ట్ర సహాయ కార్యదర్శి బి మహేష్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ..భారతదేశంలో గ్రామాల్లో ఉండు ప్రజలు ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు లక్షలాదిమంది ప్రజలు వలస పోతూ ఉంటే, గతంలో వామపక్ష ప్రత్యేకంగా సిపిఐ పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉద్యమాలు నడపగా 2004లో యూపీఏ ప్రభుత్వం అధికారంలో చేపట్టినప్పుడు వామపక్ష పార్టీలు అధికారంలో చేరకుండా దేశంలో ఇతర ప్రాంతాలకు ప్రజలు వలసలు పోకుండా అరికట్టేందుకు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ని ప్రవేశపెట్టాలని సిపిఐ ఇతర వామపక్ష పార్టీలు కోరగా దీనిపై అనేక అధ్యయనం చేసి, ఐఏఎస్ అధికారుల ద్వారా సవరణలు చేయించి ఈ




పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఎటువంటి అధ్యయనం చేయకుండా ఈరోజు ఎదీ జీ రామ్ జీ పేరు ను గత పార్లమెంట్లో ఆమోదం పొంది. ఎన్డీఏ ప్రభుత్వం దీనివల్ల అనేక మార్పులు ఉపాధి హామీ పథకంలో రాబోతున్నాయని దీనిని పాత విధానాన్ని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి రామంజినేయులు యధావు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు నావీణ గౌస్, సీపీఐ రాష్ట్ర నాయకులు కే.మురళీకృష్, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శి లు టీ. సురేష్, జి.ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.





## పాఠశాల నూతన గదిని ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సేవలు మరువలేము**
**ఉపాధ్యాయులు విద్యతో పాటు సేవలు చేయడం గొప్ప విషయం**
**ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ ను కొనియాడిన ఎమ్మెల్యే**
**ఉపాధ్యాయులకు అండగా ఉంటాం ఎమ్మెల్యే సురేంద్రబాబు**
**ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆదర్శంతో సేవా కార్యక్రమాలు - బద్దే నాయక్**



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మాకోడికి గ్రామంలో నూతన పాఠశాల గదిని ఎమ్మెల్యే సురేంద్రబాబు, జిల్లా విద్యా అధికారి ప్రసాద్ ప్రారంభించారు. నూతన పాఠశాల గదిలో మహాత్మా గాంధీ కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాకోడికి గ్రామంలో పాఠశాలకు అదనపు గది ను ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ నిర్మించి విద్యార్థులకు ఇవ్వడం సేవా కార్యక్రమానికి ఇదే నిదర్శనమని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ సేవలు మరవలేమని, ఒక ఉపాధ్యాయుడు పాఠశాల అభివృద్ధి కొరకు శ్రమించడం ఉపాధ్యాయ వృత్తికే గర్వకారణమని ఎమ్మెల్యే ట్రస్ట్ చైర్మన్ కొనియాడారు. నియోజకవర్గంలో ఉపాధ్యాయులకు ఎలాంటి



సమస్యలు వచ్చిన నా దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దె నాయక్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సురేందర్ బాబు చేస్తున్న సేవలకు ఆకర్షణీతులై ఇలాంటి సేవా కార్యక్రమాలను చేస్తున్నామని, గత 15 సంవత్సరాల నుండి నియోజకవర్గంలో సామాజిక సేవలతో పాటు, ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించినట్లు బద్దె నాయక్ పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో లంబాడి మహిళలతో నృత్యాలను ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆలకించారు.



## కుష్టు అంటువ్యాధి గురించి తెలుసుకోండి

పెద్దవడుగూరు మేజర్ న్యూస్: కుష్టు వ్యాధి అంటువ్యాధి కాదని వ్యాధిగ్రస్తులను అంటరాని వారిగా చూడరాదని డాక్టర్ పుష్పలత పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కాసేపల్లి గ్రామంలో కుష్టువ్యాధి పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఆమె మాట్లాడుతూ కుష్టు వ్యాధి స్పర్శ లేని మచ్చల వల్ల రావచ్చునని శరీరం పైన ఏవైనా మచ్చలు వచ్చినప్పుడు వాటిని స్పర్శ లేని మచ్చలుగా గుర్తిస్తే వెంటనే ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి వ్యాధిని నయం చేసుకోవచ్చని దీనిపట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సునీత సూపర్వైజర్ శ్రీనివాసులు హెల్త్ అసిస్టెంట్ బాలగంగాధర్ రెడ్డి ఎం ఎల్ హెచ్ పి అనిత అంగన్వాడి టీచర్ భాగ్యలక్ష్మి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి నాయకులు నివాళులు

**నల్లమాడ, మేజర్ న్యూస్** : నల్లమాడ మండలం చిల్లగూర్లపల్లి గ్రామా నికి చెందిన ఆర్డిటి ఉద్యోగి ఎస్టిఓ ఆదినారాయణ తల్లి గంగులమ్మ (70) మృతి చెందారు. విషయం తెలుసుకొని నాయకులు ఆర్డిటి సిబ్బంది గ్రామానికి వెళ్లి భౌతికేయని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఆదినారాయణ తల్లి మృతి పట్ల తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, సీసీలు చౌడప్ప, శ్రీనివాసులు, పల్లపు ప్రతాప్, ఓబు లేసు, సాంబశివ, పెద్ద శంకర, నాగేశ్వరయ్య, గంగయ్య, మునిస్వా మి, జనార్ధన్, చంద్ర, నాయకులు పాల్గొన్నారు.



## పెద్ద తండాలో పౌర హక్కుల దినోత్సవం

**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని గాజులవారి పల్లి పెద్దతండా గ్రామంలో శుక్రవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. కదిరి ఆర్డీఓ వీవీఎస్ శర్మ, డిఎస్పి శివనారాయణ స్వామి పౌరహక్కుల దినోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రం తనిఖీ చేయడం జరిగింది. పౌర హక్కుల దినోత్సవంలో భాగంగాస్మశాన వాటిక ఏర్పాటు, రహ దారి సమస్య, గ్రంథాలయం ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని పుస్తకాల కొరకు రూ. 10 వేలు సొంత నిధులతో డిఎస్పి శివ నారాయణస్వామి ఏర్పాటు చేస్తానని హామీఇచ్చారు. రహదారి సమస్యను స్మశాన వాటిక సమస్యను పరిష్క రించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాబురావు, ఎంపీడీఓ రామకృష్ణ, డిప్యూటీ ఎంపీడీఓ పద్మనాభ రెడ్డి, సీఐనాగేంద్ర, ఎస్ఐ సుమతి, స్థానిక సర్పంచ్ భూక్య శాంత మ్మ, కదిరి డివిజన్ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు బి. రాంప్రసాద్ నాయక్, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గంగులయ్య, వీఆర్వోలు చంద్రశేఖర్ ,అమినుల్లా, స్థానికులు సుధాకర్ నాయక్ తదిత రులు పాల్గొన్నారు.

## ముగిసిన పశు ఆరోగ్య శిబిరాలు

**అమడగూరు, మేజర్ న్యూస్:** మండలంలోని చీకరే వులపల్లిలో పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు వైద్య ఆరోగ్య శిబిరం



నిర్వహించారు. ఈ కార్యక్రమం ఇంచార్జ్ పశువై ద్యాధికారి బి.రవి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలో 186 పశువులకు గర్భకోశ వ్యాధులకు,594 పశువులకు సాధారణ చికిత్సలు చేసి ఉచి తంగా మందులు, 778 పాడి ఆవులకు దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగిందన్నారు. 19,115 గొర్రెలకు నట్టన నివారణ మందులు బొబ్బరోగం టీకాలు ఉచితంగా వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

## కూడేరులో రిసోర్స్ అంగన్వాడి సెంటర్ నందు సెక్టార్ మీటింగ్..

### సిడిపివో శ్రీదేవి. సూపర్వైజర్ సురేఖ..

**కూడేరు మేజర్ న్యూస్:-** స్థానిక మండల కేంద్రం లోని కూడేరులో శు క్రవారం,ఐసీడీస్ ప్రాజెక్ట్ ఉరవకొండ సీడీపీఓ శ్రీదేవి,సూపర్ వైజర్ సురేఖ ఆధ్వర్యంలో కే పీ ఐ ఇండికేటర్స్,లో 100 శాతం చేయాలిని, ఆన్లైన్ అఫ్ లైన్ ఒకేవిధంగా ఉండేలా ఫామ్ లో ఎలిజిబుల్ వున్నా గర్భిణీ లను రిజిస్ట్రేషన్ చేయాలిని అంగన్వాడీ కేంద్రంన కు ఉదయం,9 గంటలనుండి సాయంత్రం,4 వరకు ప్రతి ఒక్కరూ సమయ భావాన్ని పాటించాలని అంగనవాడి కార్యకర్తలకు సిబ్బందికి తెలియజేశారు. పాఠశాల సమయంనకు హాజరు కానిచో అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని. కావున ప్రతి ఒక్కరూ ప్రభుత్వం సమయమునకు అంగన్వాడి సెంటర్లకు హాజరుకావాలని తెలియజేశారు.అలాగే తక్కువ బరువుతో ఉన్న పిల్లలు ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించాలని, అంగన్వాడికార్యకర్తలుకు బాలవివాహాల




పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే బాల్య వివాహాలు చేసుకోకూడదని బాల్యవివాహాలను అరికట్టాలని బాల్య వివాహాలు అవగాహన కల్పించి అంగన్వాడి కార్యకర్తలు చేత ర్యాలీ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఐసీడీస్ సూపర్ వైజర్ సురేఖ బిపిసి కల్పనా అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీల కడుపు కొడుతున్న కేంద్రం..

### సిఐటియు, సిపిఎం నాయకులు

**ముదిగుబ్బ ,మేజర్ న్యూస్ :** లక్షలాది వ్యవసాయ కూలీలకు జీవనోపాధి కల్పిస్తున్న మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యంచేస్తూ వ్యవసాయ కూలీల కడుపు కొట్టడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టడం సిపిఎం, సిఐటియు నాయకులు దారుణమనివిమర్శించారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకంలో నూతనంగా చేపట్టిన విధానాలకు నిరసనగా శుక్రవారం మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించు కొని ఆయన చిత్రపటాన్ని ఆవిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో వ్యవ సాయ కూలీలు వ్యవసాయ పనుల అనంతరం జీవనోపాధి నిమిత్తం వలసలు వెళ్లకుండా, స్థానికంగా పనులు కల్పించడానికి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ఈ పథకాన్ని ప్రథమంగా కరోసీమ అయినా ఉమ్మడి అనంత జిల్లాలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. వర్షాభావ పరిస్థితులు ఉన్న ప్రాంతాలలో సంవత్సరానికి ఒక పంట సాగుచేయడం జరుగుతుందని, వ్యవ సాయ పనుల అనంతరం వ్యవసాయ కూలీలు జీవనోపాధి నిమిత్తం దూరప్రాంతాలకు వెళ్లి దుర్భర జీవనం



సాగించేవారన్నారు. వ్యవసాయ కూలీలకు సంవత్సరం పొడవునా స్థానికంగా పనులు కల్పించడం, వలసలు నిరోధించడానికి ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధిహామీ పథకం లో చేపట్టిన నూతన విధానాల కారణంగా కూలీలు పనులు లేక వలసలు పోవాల్సిన పరిస్థితి నెలకొంటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కూలీలకు జీవనోపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి కూలీకి 200 రోజులు పనిదినాలు, వేతన పెంపు చేపట్టాలని, నూతనంగా చేపట్టిన విధానాలను తక్షణమే ఉపసంహరించుకొని గత విధానాలను అమలు చేయాలని వారి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న, సీఐటీయూ మండల కార్య దర్శి బాబ్జాన్, పకీరప్ప, నౌషాద్, పెద్దన్న, టోపీ, అల్లా భ కాష్, ముస్తఫా, తాజుద్దీన్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## వ్యక్తిలోని ఊహాజనిత ప్రపంచమేచిత్రలేఖనం

### -వెంకటేష్ చౌదరి

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మానసిక వికాసానికి, వ్యక్తిలో దాగి ఉన్న ఊహాజనిత ప్రపంచానికి రూపు కల్పించేదే చిత్రలేఖనమని జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ దక్షిణ భారత రాష్ట్రాల గౌరవ అధ్యక్షులు బాసినేని వెంగమేష్ చౌదరి పేర్కొన్నారు.అనంతపురంకు చెందిన మాస్టర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో విజేతలైన విద్యార్థినీలకు వెంగమేష్ చౌదరి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయి చేరుకోవాలని, అలాగే తమలో దాగివున్న ప్రతిభను మెరుగుపరుచుకోవాలన్నారు. చిన్నారుల మానసిక వికాసానికి, ఊహాశక్తికి, రూపును కల్పించే చిత్రలేఖనాన్ని అభ్యసించాలని తద్వారా సుశిక్షి తులుగా రూపొందాలని ఆకాంక్షించారు. ప్రస్తుత పోటీ ప్రపం



చంలో విద్యాభ్యాసం చిన్నారుల మానసిక ఒత్తిళ్లకు గురిచేస్తోందని, ఆ ఒత్తిడి నుండి రిలీఫ్ పొందడానికి, మానసిక వికాసానికి ఏకాగ్రతకు చిత్రలే ఖనాన్ని సాధనంగా వినియోగించుకోవాలని కోరారు. గత మూడు రోజులుగా నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో విజేతలైన విద్యార్థులకు జ్ఞాపికలు, మెడల్సు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి, మండల ప్రత్యేక అధికారి జనార్ధన్ రావు, ఎంపీడీవో శకుంతల, ఏపిఎం హేమలత, పాఠశాల ఉపాధ్యా యులు సిబ్బంది పాల్గొన్నారు.

## చౌకదుకాణం ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా సంయుక్త కలెక్టర్ ఎం మౌర్య భరద్వాజ్

**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్ మోరియా భరద్వాజ్ శుక్రవారం కొత్తచెరువు మండలం లో గల 1251002 చౌక దుకాణంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 65 సంవత్సరాల వయసు గల



ఇద్దరు కార్డు దారులకు డోర్ డెలివరీ ద్వారా బియ్యం పంపిణి చేయడం జరిగింది. అలాగే పంపిణీ ఎలా చేస్తున్నారో జాయింట్ కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అనంతరం బుక్కపట్నం లో గల ఎంఎల్ఎస్ పాయింట్ ని తనిఖీ చేశారు. స్టాక్ మూమెంట్, డిస్పాచ్ వివరాలను ఎంఎల్ ఎస్ పాయింట్ ఇంచార్జి ని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డి ఎస్ ఓ వంశీకృష్ణరెడ్డి, బ డిఎం పౌర సరఫరా రాజు, తహశీల్దార్ బాలాంజినేయులు, నరసింహులు, సిఎస్ డిటి షబ్నామ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

**తలుపుల, మేజర్ న్యూస్:** కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పుట్టినరోజును పురస్కరించుకొని శుక్రవారం ఓబుళ రెడ్డి తలుపుల మండలంలోని కుర్లి గుండువా రిపల్లిలో 6 తరగతి నుండి 10 తరగతి వరకు చదువుతున్నవిద్యార్థులుకు నోట్ పుస్తకాలు, పాడ్స్, మండల కన్వీనర్ మేడ శంకర్ఆ ధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ గంగరాజు, సర్పంచ్ దేవేంద్ర నాయక్, గుండువారిపల్లి మాజీ సర్పంచ్ రామ్మోహన్, ఆదినారాయణ, శివారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రతి మున్సిపాలిటీలో ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించాలి



పన్నుల వసూలు సక్రమంగా చేపట్టాలి

కమిషనర్లు పనితీరు మెరుగు పరుచుకోవాలి..

మున్సిపాలిటీలలో అభివృద్ధిపై మేధోమధనం జరగాలి..

అనంతపురంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖ ప్రాంతీయ సమీక్షా సమావేశం

వర్చువల్ విధానంలో పాల్గొన్న రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఎస్.సురేష్ కుమార్..

సమావేశంలో పాల్గొన్న కమిషనర్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సిడిఎంఎ) సంపత్ కుమార్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ చీఫ్ (ఈ.ఎన్.సి) ప్రభాకర్



**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్:** అనంతపురం నగరంలోని జెఎన్టీయు రోడ్డులో ఉన్న ఆర్యభట్ట ఆడిటోరియం (డా.ఏపిజె.అబ్దుల్ కలాం న్యూ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్)లో శుక్రవారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖ ప్రాంతీయ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వర్చువల్ విధానంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఎస్.సురేష్ కుమార్ హాజరుకాగా, సమావేశంలో కమిషనర్, డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సి,డిఎంఎ) సంపత్ కుమార్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ చీఫ్ (ఈ.ఎన్.సి) ప్రభాకర్ రావు, ఎంఎస్పిటిబి జెడి అనురాధ, ఆర్డీఎంఎ రవీంద్రబాబు, అన్నాక్యాంటీన్ సిఈఓ వంశీధర్, ఏపి టిడ్కో ఎండి సునీల్ కుమార్ రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. ప్రతి మున్సిపాలిటీలలో ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించాలన్నారు. ప్రతి పౌరుడు ఆశించే ప్రాథమిక వసతులు, కనీస సౌకర్యాలు, తాగటానికి తాగునీరు, ఘన వ్యర్థాల నిర్వహణ (సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్), ?మురుగు నీటి పారుదల వ్యవస్థ, ?వర్షపు నీటి కాలువలు, ?మెరుగైన రోడ్లు మరియు వీధి దీపాలు ఏర్పాటు, మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాలన్నారు. మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ప్రజల నుంచి పన్నులు సక్రమంగా వసూలు చేయడం అవసరమని, అది రాజకీయంగా కొంత ఇబ్బంది అయినా అభివృద్ధికి ముఖ్యమని పేర్కొన్నారు. కమిషనర్లు బాధ్యత తీసుకోవాలని, పన్నులు వసూలు చేయాలన్నారు. ?అమృత్ వంటి పథకాల ద్వారా రాబోయే రెండేళ్లలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారని, దాంతో 99 శాతం తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. డ్రైన్స్ అన్ని పూర్తి చేయాలంటే 29 వేల కోట్ల రూపాయలు కావాలని, ఫేజ్ 1, 2, 3 దశల్లో పనులు పెట్టారని, అవసరమైన ప్రాంతాల్లో 100 శాతం రెండేళ్లలో డ్రైన్స్ ఏర్పాటు చేస్తామన్నారు. రోడ్లు, వీధి లైట్లు ఏర్పాటుకు జనరల్ ఫండ్ లో ప్రణాళిక రూపొందించాలన్నారు. ?జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కచ్చా డ్రైనేజీలను శాశ్వత డ్రైనేజీలుగా మార్చేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పరిశుభ్రత విషయమై? గతంలో గుర్తించిన 20,000 బ్లాక్ స్పాట్స్ (చెత్త పేరుకుపోయిన ప్రాంతాలు) ను గ్రీన్ స్పాట్స్ గా మార్చడంపై దృష్టి పెట్టామన్నారు. రోడ్ల శుభ్రత కోసం ఆధునిక మెకనైజ్డ్ స్వీపింగ్ మెషీన్లను వాడాలని సూచించారు. మున్సిపల్ అధికారులు తమ పరిధిలోని ప్రాంతాల్లో చెత్త నిర్వహణ మరియు డ్రైనేజీ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించాలన్నారు. ఎల్.ఆర్.ఎస్, బి.ఆర్.ఎస్ చాలా ముఖ్యం.. వీటిపై మున్సిపాలిటీలు దృష్టి సారించాలని, కమిషనర్లు వారి పరిధిలో వచ్చే గ్రీవెన్స్ ను పరిష్కరించాలన్నారు. అనంతరం సిడిఎంఎ వెబ్సైట్ ను మంత్రి వర్చువల్ గా ప్రారంభించారు. వర్చువల్ విధానం ద్వారా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఎస్.సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కమిషనర్లు వారి పనితీరు మెరుగు పరుచుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ ఇచ్చిన లక్ష్యాలను చేరుకోవడానికి మరింత మెరుగ్గా పనిచేయాలన్నారు. మనం అందరూ టీం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ లాగా బాగా పని చేయాలని, నిధుల ఖర్చులో జవాబుదారీతనం ఉండాలన్నారు. ఆయా మున్సిపాలిటీలకు కార్యాచరణ ప్రణాళిక ఉండాలన్నారు. మీ అందరికీ అవసరమైన మార్గదర్శకత్వం ఇస్తామని, క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సింది మీరేనని, ప్రతి ఒక్కరూ ప్రణాళికా బద్ధంగా పని చేయాలని సూచించారు. ప్రజా సానుకూల అవగాహనలో సమస్యలను అధిగమించి మరింత పురోగతి తీసుకురావాలన్నారు. టిడ్కో హౌసింగ్ పరిధిలో 1.80 లక్షల ఇల్లు జూన్ నాటికి పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రంలో గ్రీనరీ పెంచాలని, అర్బన్ ప్రాంతాల్లో పార్కులు పెంచాలని, అవెన్యూ ప్లాంటేషన్ చేయాలని, పచ్చదనం మరింత ఎక్కువగా పెంచాలన్నారు.






సమావేశంలో కమిషనర్, డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సంపత్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా అన్ని రీజియన్లలో ప్రాంతీయ సమావేశాలు నిర్వహిస్తున్నామని, మొదటిగా అనంతపురం రీజియన్‌లో ప్రాంతీయ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణ (సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్), ?ద్రవ వ్యర్థాల నిర్వహణ (లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్), టిడ్కో హౌసింగ్, ?టౌన్ ప్లానింగ్, ?ఆస్తి పన్ను సంబంధిత అంశాలు, ?స్వచ్ఛ సర్వేక్షన్, ?స్వచ్ఛ భారత్ మిషన్, ?అమృత్ పథకం, ?అన్న క్యాంటీన్లు, తదితర అంశాలపై పూర్తి స్థాయిలో చర్చ నిర్వహించామన్నారు. మున్సిపాలిటీలలో అభివృద్ధిపై మేధోమధనం జరగాలన్నారు. కమిషనర్లు వారి లోపాలను గుర్తించాలని, వాటిని సరి చేసుకుని, అభివృద్ధి, ఇతర కార్యక్రమాలు వేగంగా చేపట్టి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ యాక్టివిటీలో అన్నింటిలో వెనుకబడి ఉన్నామని, పనితీరు బాగుండాలంటే రాయలసీమకు సంబంధించిన మొత్తం జోన్ 42 యు.ఎల్.బిలలో 25 బాగా పనిచేయలేదని, పనితీరు మెరుగుపరచుకోవాలన్నారు. ఐవిఆర్ఎస్ ఫీడ్బ్యాక్ లో మీ పనితీరును మళ్లీ పరిశీలన చేసుకోవాలన్నారు. ప్లాస్టిక్ విషయంలో సీఎం చాలా సీరియస్ గా ఉన్నారని, ప్లాస్టిక్ ను తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, దీనిపై అవగాహన కల్పించాలన్నారు. అభివృద్ధి పనులు, కార్యక్రమాల్లో పురోగతి చూపించకపోవడం తగదని, లోపాలను సరిదిద్దుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ లు ఏఏ విభాగంలో వెనకబడి ఉన్నామో చూసుకుని వాటిని మెరుగు పరచాలన్నారు. పోటీతత్వాన్ని పెంచుకుని మున్సిపాలిటీలను అభివృద్ధి చేయాలని, సమస్యలను అధిగమించాలన్నారు. డోర్ టు డోర్ చెత్త సేకరణకు సంబంధించి చివరి 10 మున్సిపాలిటీలు పురోగతి మరింత మెరుగు పడాలన్నారు. ఆయా మున్సిపాలిటీలకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు పూర్తి స్థాయిలో నెరవేరేలా పని చేయాలన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ చీఫ్ (ఈ.ఎన్.సి) ప్రభాకర్ రావు, ఎంఎస్పిటిబి జెడి అనురాధ, ఆర్డీఎంఎ రవీంద్రబాబు, అన్నాక్యాంటీన్ సిఈఓ వంశీధర్, ఏపి టిడ్కో ఎండి సునీల్ కుమార్ రెడ్డి, తదితరులు వారి శాఖ పరిధిలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల గురించి వివరించారు. సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, రాయలసీమ రీజియన్ మున్సిపల్ కమిషనర్లు, ఆయా విభాగాల అధిపతులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి.. ఎస్టియు




**ఎన్.పికుంట, మేజర్ న్యూస్ :** ఉద్యోగ ,ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించిన సమస్యలను ఉన్నతాధికారులు,ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చొరవ చూపాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు గజ్జల హరిప్రసాద్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రామాంజినేయులు స్థానిక తహసిల్దార్ దేవేంద్ర నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్ష నర్లకు ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు కోరుతూ ఎస్టి యు దశలవారీ పోరాటా లకు పిలుపు నిచ్చిందని తెలిపారు. దశల వారి ఉద్యమ కార్యాచరణలో భాగంగా శుక్రవారం సమస్యల పరిష్కారం కోరుతూ తాసిల్దార్ కి వినతిపత్రం సమర్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ధనంజయ రెడ్డి,రమేష్ కుమార్, ఉపాధ్యక్షులు చరణ్, సందీప్, పర్వత రెడ్డి, పురుషోత్తం రెడ్డి, గంగాధర్ యాదవ్, శ్రీనివాసులు రెడ్డి, శివరాం, వెంకట్రా మిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ముషీర్ అహ్మద్, రమణయ్య, శంకర్, పూర్ణానంద రెడ్డి, హబీబుల్లా, రామ్మోహన్, లాలుసాబ్, యోగేంద్ర, మోహన్ కుమార్, రాణా ప్రతాప్, వెంకటేష్, కలందర్ తదితరులు పాల్గొన్నారు.

### మడకశిర సమన్వయకర్త ఈరలకప్ప పై విరుచుకుపడ్డ

## తెదేపా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్



**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం తెలుగుదేశం పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పై చేసిన ఆరోపణపై మాట్లాడుతూ మడకశిర సమన్వయకర్త ఈరలకప్ప పై ఖబర్దాస్ ఎమ్మెస్ రాజు గురించి మాట్లాడే స్థాయి నీకు ఉందా ఈరలకప్ప "నక్కకి నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది మడకశిర 18 నెలల్లో చేసిన అభివృద్ధిని చెబుతా నీ ఇంటికి వచ్చి బల్లగుద్ది చెబుతా అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తారా అని సవాల్ విసురుతూ" అభివృద్ధి అంటే మడకశిర లో ఎంతోమంది మంత్రులు అయ్యారు ఎవరు చేయలేని అభివృద్ధి మన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అన్న మడకశిర కి రెవిన్యూ డివిజన్ తేవడం, ప్రతి పంచాయతీ 20 లక్షలు చొప్పున సిమెంటు రోడ్లు, అదేవిధంగా బీటీ రోడ్లు ,సీఎం రిలీఫ్ ఫండ్ , త్రాగునీరు సమస్య అంటావా దాదాపు 216 వేసి తాగునీటి సమస్యను పరిష్కరించారు, చెప్పుకుంటూ పోతే ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న ఎమ్మెస్ రాజు అన్న చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక మాట్లాడుతున్నావా ఈరలక్కప్ప "అభివృద్ధి అంటే తెలుగుదేశం "మడకశిర నియోజకవర్గం అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి దక్కుతుంది గుర్తుపెట్టుకో ఈరలకప్ప అని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్ హెచ్చరిస్తూ సవాల్ విసరడం జరిగింది.



## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బసివిని, జోగిని స్త్రీల వినతులు స్వీకరించిన ఆర్డీవో వసంత బాబు

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణం లోని రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో శుక్రవారం పి జి ఆర్ ఎస్ (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసల్ సిస్టమ్) లో భాగంగా బసివిని, జోగిని మహిళల నుండి ప్రత్యేక పిర్యాదులు స్వీకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి వసంత బాబు డివిజనల్ స్థాయి లో తహశీల్దార్లు, యం.పీ.డి.ఓ లు, డివిజన్ స్థాయి అధికారులు కార్యాలయపు సిబ్బంది పాల్గొనడమైనది. కార్యక్రమం లో బసవిని,జోగిని స్త్రీ ల నుండి దాదాపు 25 అర్జీలను స్వీకరించడం జరిగినది. బసవిని,జోగిని స్త్రీలు ముఖ్యంగా పెన్షన్, ఇంటి స్థలం కావలెనని అర్జీల ద్వారా కోరడం జరిగినది. రెవెన్యూ డివిజనల్ అధికారి వారు ప్రజా సమస్యలను త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా డివిజన్ స్థాయి అధికారులకు, మండల స్థాయి అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగినది.

## టీడీపీ సీనియర్ నాయకుడిని పరమార్శించిన ధర్మతేజ

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** మండల పరిధిలో ని పాపంపల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ పాపంపల్లి కర్లకుంట రామాంజనేయులుకు అనారోగ్యంతో పావని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచనలతో ఆసుపత్రికి వెళ్లి పరమార్శించి వైద్యులతో మాట్లాడిన టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ వైద్యుల సూచనలతో మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించలని కుటుంబ సభ్యులకు తెలియజేశారు.

## గ్రామాలలో వీధి లైట్లు ఏర్పాటు చేసిన సర్పంచ్ వెంకట్రాముడు



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలోని వెస్ట్ నరసాపురం పంచాయతీ పరిధిలోని గురుగుంట్ల,వెస్ట్ నరసాపురం,నాగులగుడ్డం,చిన్నజలాలపురం గ్రామాలలో వీధి స్తంభాలకు ఎల్ఈడి బల్బులు వీధిలైట్లు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ గుజ్జల వెంకట్రాముడు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీలోని నాలుగు గ్రామాలలో 75 ఎల్ ఈడీ బల్బులు వీధిలైట్లు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.

## బంజారాల హక్కుల సాధన సమస్యల పరిష్కారమే ఏఐబిఎస్ఎస్ లక్ష్యం...

### ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బి చక్రి నాయక్



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** సమాజంలోని బంజారాల హక్కుల సాధనకు సమస్యల పరిష్కారమే దేయంగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ ( ఏఐబిఎస్ఎస్) పనిచేస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి చక్రి నాయక్ అన్నారు. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏఐబిఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పూజారి రంజిత్ నాయక్ బంజారాల అభ్యున్నతి కోసం నాడు స్థాపించాడని, ఆయన ఆశయాల సాధన కోసం తాము బంజారాలందరినీ ఏకతపై తీసుకొచ్చి ముందుకు నడిపిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా ఏఐబిఎస్ఎస్ రాష్ట్రం, జిల్లా, మండల, తాండ కమిటీ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బంజారాలకు ఎటువంటి సమస్య వచ్చిన తమ కుటుంబ సభ్యుల్లాగా ఏఐబిఎస్ఎస్ కమిటీ స్పందిస్తూ ప్రభుత్వపరంగా వ్యవస్థల పరంగా పరిష్కారం అయ్యే వాటిపై దృష్టి సారిస్తూ బంజారాలకు తమ వంతు సహాయం చేస్తున్నట్లు తెలిపారు. బంజారాలు ఐక్యమత్యంతో ఉండాలని రాజ్యాంగం కల్పించిన హక్కులను పొంది అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. ఈ ఈ సందర్భంగా ఏఐబిఎస్ఎస్ ఆవిర్భావ శుభాకాంక్షలు బంజారా ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు జటావత్ రాంబాబు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాలాజీ నాయక్ రవీంద్ర నాయక్ పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో గ్రామసభలు నిర్వహించిన సీఐ మారుతి శంకర్

### సైబర్ క్రైమ్ డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ట్రాఫిక్ ఫోక్సో చట్టాల గురించి అవగాహన




**కొత్తచెరువు మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండలం గుంటిపల్లి గ్రామంలో కొత్తచెరువు సీఐ మారుతి శంకర్ మరియు వారి సిబ్బందితో కలిసి గ్రామసభ నిర్వహించడం జరిగింది గ్రామంలోని పెద్దలకు మరియు మహిళలకు చట్టాల గురించి అవగాహన నేపథ్యంలో సైబర్ క్రైమ్ కు సంబంధించి కంప్యూటర్లు నెట్వర్కు లేదా స్మార్ట్ ఫోన్లు ఉపయోగించి చేసే చట్ట విరుద్ధమైన పనులను సైబర్ నేరాలు అంటారు ఇది ఆర్థిక మోసాలు దొంగతనం హ్యాకింగ్ మరియు వ్యక్తిగత గోప్యతను భగ్నం చేయడం వంటి రూపాల్లో ఉంటాయి ఇంటర్నెట్ ఆధారంగా జరిగే ఈ నేరాలు వ్యక్తిగత వ్యాపార మరియు ప్రభుత్వ భద్రతకు తీవ్ర ముప్పు కలిగిస్తాయని అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ అతిగా మద్యం సేవించి మత్తు పదార్థాల ప్రభావంతో వాహనాన్ని నడపడం చట్ట విరుద్ధం మరియు తీవ్రమైన నేరం ఈ చర్య రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం మరియు ప్రాణాపాయం కలిగించవచ్చు భారతదేశ చట్టం ( మోటార్ వాహనాల చట్టం -1988 సెక్షన్ 185) ప్రకారం ఇది జైలు శిక్ష మరియు భారీ జరిమానాకు దారితీస్తుంది అలాగే ఫోక్సో చట్టం గురించి కూడా అందరూ తెలుసుకోవాలని ఫోక్సు చట్టం 18 సంవత్సరాల లోపు బాల బాలికలను లైంగిక వేధింపులు మరియు అశ్లీలత నుండి రక్షించడానికి రూపొందించబడిన కఠినమైన శిక్ష అని చిన్నపిల్లల పైన తీవ్రమైన లైంగిక దాడికి పాల్పడితే 20 ఏళ్ల నుండి జీవిత ఖైదు వరకు శిక్ష విధించవచ్చు అని గ్రామాలలో శాంతి భద్రతలకు భంగం కలిగించే ఎటువంటివారినైనా వదిలి పెట్టేది లేదని సిఐ మారుతి శంకర్ వివరించారు ఈ కార్యక్రమంలో సిఐ మారుతి శంకర్ తో పాటు వారి సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## దేవదాయ శాఖ మంత్రి ఆనంపై చర్యలు తీసుకోవాలి..

### ఆపన్న ప్రదీపన బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు జ్వాలాపురం శ్రీకాంత్ డిమాండ్



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** శ్రీశైలంలోకరివేన బ్రాహ్మణ నిత్య అన్న దాన సత్రం కాంపౌండ్ గోడ తొలగింపు పై శ్రీ శైలం దేవాలయ ఏ ఈ.ఒ. శ్రీ చంద్ర శేఖర రెడ్డి, దేవదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిలపై తక్షణ చర్యలు చేపట్టాలని ఆపన్న ప్రదీపన బ్రాహ్మణ సేవా సంఘ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు జ్వాలాపురం శ్రీకాంత్ శుక్రవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో ఎప్పుడు అధికార తెలుగుదేశం పార్టీ ఉన్న బ్రాహ్మణులకు, దేవాలయాలకు, దేవాలయ ఆస్తులకు రక్షణ కరువతోందని ఆయన పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో హిందూ దేవాలయాలకు రక్షణ లేకుండా దేవదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ కుట్రపూరితంగా శ్రీశైలంలోని కరివిన్ బ్రాహ్మణ సత్రాన్ని అడ్డదారుల్లో కబ్జా చేసేందుకే ప్రయత్నిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వందలకోట్ల భూ కుంభకోణాల్లో వివాదాల్లో కూరుకుపోయిన దేవాదాయ శాఖ కమిషనర్ ను తక్షణం విధుల నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వంలో బ్రాహ్మణులకు హిందూ దేవాలయాలకు రక్షణ లేకుండా పోతోందని, తెలుగుదేశం ప్రభుత్వంలో ఉన్న ఎమ్మెల్యేలు మంత్రులు ప్రమేయంతోనే అధికారులు బరితెగించి బ్రాహ్మణులు మనోభావాలతో చెలగాటమాడుతున్నారని ఆయన పేర్కొన్నారు. గతంలో కూడా తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు విజయవాడలో ఎంతో ప్రాచీనమైన ఆలయానికి చెందిన మంటపాలను కూల్చివేసిన దుర్మార్గమైన పాలన చంద్రబాబుదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతో చరిత్ర కలిగిన కరివేన సత్రం రోడ్ విస్తరణకు 1000 గజాలు ఇచ్చినా ప్రభుత్వ అధినేతలు మాట ఇచ్చినా, ఎటువంటి సంజాయిషీ కోరుకుండా , ఉదయం 6 గంటలకే గోడలు పగలకొట్టడం దుర్మార్గమైన చర్య గా భావిస్తున్నాం.దీనికి సంబందించిన అధికారులు బాధ్యత వహించాలి దేవాదాయ శాఖ అధికారులు స్పందించాల్సినది గా కోరుతున్నామన్నారు. దీనిపై బ్రాహ్మణ సేవా సంఘశీ తీవ్ర నిరసన ను తెలియజేశారు. అధికార పార్టీ నేతలు తక్షణం బ్రాహ్మణ సమాజానికి క్షమాపణలు చెప్పాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బ్రాహ్మణులను కలుపుకుని ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు.

## వైసిపి సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేద్దాం

### నగర మేయర్ మహమ్మద్ వసీం



**అనంతపురం, మేజర్ న్యూస్ జనవరి 30:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేద్దామని నగర మేయర్ మహమ్మద్ వసీం పిలుపునిచ్చారు.పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా నగరంలోని 37వ డివిజన్ సచివాలయ కమిటీని కార్పొరేటర్ అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ పార్టీ నిర్మాణం వ్యవస్థబద్ధంగా, పారదర్శకంగా చేపడుతున్నామని పేర్కొన్నారు. మళ్ళీ వై ఎస్ జగన్మోహన్ రెడ్డి సిఎం కావడం ఖాయమని అందుకు పార్టీ బలోపేతం చేయడానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించడం జరిగిందన్నారు. పునాదులు గట్టిగా వున్నప్పుడే పార్టీ బలంగా వుంటుందని పార్టీ బలంగా వుండడానికి కష్టపడిన కార్యకర్తలను గుర్తించి, వారికి భాద్యతలు అప్పగించే దిశగా సచివాలయ స్థాయిలో సమావేశమై కమిటీల ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ప్రజలలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలలో పెరుగుతున్న వ్యతిరేకతను వైసిపి నాయకులు, కార్యకర్తలు అందించి పుచ్చుకొని గత వైసిపి ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేయాలని కోరారు. ప్రజా సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికి నగదు రూపంలో లబ్ది చేకూర్చే చర్యలు కేవలం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రమే చేపట్టిందని గుర్తు చేశారు. ప్రజలకు ఇదే విషయాన్ని మళ్ళీ, మళ్ళీ తెలియజేయాలని సూచించారు.కార్యక్రమంలో డివిజన్ పరిశీలకురాలు,వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీదేవి, వైసీపీ నాయకులు చింతకుంట మధు, రామాంజనేయులు రెడ్డి,చంద్రాయుడు, చంద్ర,విశ్వనాథ్ రెడ్డి,నాగభూషణ,పెద్దక్క తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది? ఇలాంటి వారి పైన చర్యలు తీసుకొనే అధికారులే కరువు!

**పరిగి మేజర్ న్యూస్:** మండల వ్యాప్తంగా ఇటుకబట్టిలు వందల సంఖ్యలో ఉన్నాయి అయితే ఇటుకలు ట్రాక్టర్లో తరలించే సమయంలో విచ్చలవిడిగా రహదారి పైన ఇటుకలు పడిపోతున్నాయి వాటి దుమ్ము ధూళి రోడ్డుమీద ప్రయాణించే వారికి నరకం కనిపిస్తుంది దీనికి తోడు మార్గం మధ్యలో ఇటుకలు కింద పడిపోవడంతో దీని వెనకాలే వస్తున్న ప్రయాణికులు కింద పడిన ప్రమాదమే. ఈ రహదారిలో ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఎంతైనా ఉంది ప్రమాదాలు జరిగితే నష్టపోయేది నిరుపేద కుటుంబాలే అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం శాసనకోట గ్రామానికి చెందిన నాసిర్ ద్విచక్ర వాహనంపై కాలువపల్లి వద్ద పరిగి వైపు స్పీడ్ గా వెళ్తున్న ఇటుక లోడుతో వెళుతున్న ట్రాక్టర్ నుంచి ఇటుకలు కింద పడడంతో వెనకాలే వస్తున్న ద్విచక్ర వాహనం ఒక్కసారిగా ప్రమాదం తప్పిపోయింది. ఇలా ఇష్టానుసారంగా ఇటుకలు రవాణా చేస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## యూఎంఈఈడి సెంట్రల్ పోర్టల్లో డ్యాకుమెంట్లు పొందుపరచడానికి సహకరించండి

-జిల్లా అదనపు వక్ఫ్ అధికారి జి.రామసుబ్బారెడ్డి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** డిజిటల్ రిజిస్ట్రేషన్, వక్ఫ్ ఆస్తుల పర్యవేక్షణ, నిర్వహణ కోసం వక్ఫ్ సవరణ చట్టం నిబంధనల ప్రకారం.. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన యూఎంఈఈడి సెంట్రల్ పోర్టల్లో ఉమ్మడి అనంతపురము జిల్లాలోని మసీదు, అశుర్ఖానా(పీర్లచావిడి)లు, దర్గా, ఇద్గా, శ్మశాన వాటికలకు సంబంధించిన డేటాను అప్లోడ్ చేయడానికి ముతవల్లిలు, మేనేజింగ్ కమిటి ప్రెసిడెంట్లు, మతపెద్దలు ..సహకరించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, అదనపు వక్ఫ్ అధికారి జి.రాముసుబ్బారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ ప్రభుత్వం, రాష్ట్ర వక్ఫ్ బోర్డు ద్వారా మసీదులు, అశుర్ఖానా, దర్గా, ఈద్గా,శ్మశాన వాటికలకు సంబంధించిన భూమి డ్యాకుమెంట్,లేద తహశీల్దార్ ద్వారా జారీ చేసిన పొసిజషన్ సర్టిఫికెట్, ఎండార్స్మెంట్ సర్టిఫికెట్,రెవిన్యూ దస్తావేజులు, ఫోటోలు, వక్ఫ్ డీడ్, నిర్వాహకుల ఆధార్కార్డు, వోటర్కార్డు, ఫోన్నెంబరు, ఈమెయిల్ ఐడి, ఫోటో సోసైటి, ట్రస్ట్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ రెండు సెట్లు జిల్లా వక్ఫ్ బోర్డు కార్యాలయంలో సమర్పించి యూఎంఈఈడి సెంట్రల్ పోర్టల్లో ఈ ఏడాది జూన్ 6 తేదీ లోపు నమోదుకు సహకరించాలని ఆయన తెలిపారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు అన్ని జిల్లాల రెవిన్యూ అధికారులకు ఇతర శాఖల అధికారులకు, జిల్లాల్లో ఉన్న మసీదులు, అశుర్ఖానా, దర్గా, ఈద్గా, శ్మశాన వాటికల వివరాలను నిర్ణీత పద్దతిలో తెలియజేయాలని ఆయన కోరారు. ఈ సమాచారంలో ఏమైనా సందేహాలుంటే.. సెల్ నెం. 9849209229,9966647586, 9032557006కు సంప్రదించాలని ఆయన తెలిపారు.

## గిరిజన సమస్యలపై చర్చా వేదికను జయప్రదం చేయండి

– జిపిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గర్మ మల్లికార్జున నాయక్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం జిపిఎస్ఎస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1న నగరంలోని ఎన్జీవో కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా గిరిజన సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, గిరిజనులు తరలివచ్చి జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ కుల సంఘాల నాయకులు, విద్యార్థులు, మహిళలు, గిరిజన ఉద్యోగస్తులు, ప్రతి ఒక్కరు తరలివచ్చి.. గిరిజన హక్కుల కోసం భవిష్యత్తు పోరాటాల రూపకల్పనలో భాగస్వాములు కావాలని మల్లికార్జున నాయక్ పిలుపునిచ్చారు.

## దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** కార్మిక హక్కులను రాసేలా కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన లేబర్ కోడ్స్ను రద్దు చేయాలని ఫిబ్రవరి 12న కార్మిక సంఘాలు దేశ వ్యాప్తంగా చేపట్టిన సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు రామాంజినేయులు పిలుపునిచ్చారు. శుక్రవారం అనంతపురం రూరల్ మండలం కందుకూరు పంచాయతీ పరిధిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థలో పనిచేస్తున్న హమాలీ కార్మికులతో కలసి సమ్మె కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు పోతులయ్య,యూనియన్ మేస్త్రీలు గోపాల్, ఆదినారాయణ,వెంకట్రాముడు, పోతలయ్య,నాగరాజు, రాము, ఎర్రి స్వామి, రామలింగమయ్య, శివ, గోడౌన్లో పనిచేస్తున్నటువంటి హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## మేనిఫెస్టో హామీలను నెరవేర్చండి

**పామిడి మేజర్ న్యూస్** ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్ల కు మేనిఫెస్టో లో హామీల అమలు కోరుతూ తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా యస్టీయు పామిడి మండల శాఖ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించి తహశీల్దార్ కి మెమోరాండం సమర్పించమైనది. ఈ సందర్భంగా యస్టీయు పామిడి అధ్యక్షులు యాదవ రామాంజనేయులు మాట్లాడుతూ 11 వ పి.



ఆర్. సి గడువు పూర్తయి 30 నెలలు గడిచినా 12 వ పి. ఆర్. సి కమిటీ ఏర్పాటు చేయక పోవడం దురదృష్టకరమని వెంటనే పి. ఆర్. సి కమిటీ వేసి 30% ఐ. ఆర్ ప్రకటించాలని. సి. పి. యస్ ను రద్దు అంశం పై వెంటనే నిర్ణయం తీసుకొని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల కు పదవి విరమణ చేసిన ఉద్యోగులకు పదవీ విరమణ చేసిన మరుసటి రోజునే పెన్షన్ సౌలభ్యం కల్పించాలని పెండింగ్ లో ఉన్న 4 డి.ఎ లను వెంటనే ప్రకటించాలని,మ.ఇన్ సర్వీస్ ఉపాధ్యాయ లకు టెట్ నుండి మినహాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ నాగభూషణ మరియు రాజశేఖర్ మండల అధ్యక్షులు రామాంజనేయులు సభ్యులు వి. చంద్రశేఖర్, వీరాంజనేయులు, నరసింహారెడ్డి, సుధాకర్, చంద్రశేఖర్, ఆనందకుమార్ పాల్గొన్నారు.

## పేదల పొట్టకొట్టే వీబీజీరామ్జీ పథకాన్ని రద్దు చేయాల్సిందే

-సీపీఐ జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఉపాధి కూలీలకు నష్టం చేసే విబి జి- రామ్- జి చట్టాన్ని రద్దుచేసి, పాత చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని నిరసన తెలిపారు. స్థానిక గాంధీ విగ్రహం నుండి ర్యాలీ నుండి టవర్క్లాక్ మీదుగా ఆర్ట్స్ కళాశాల వరకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన నిరసనలో ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి. సి మల్లికార్జున ,నగర కార్యదర్శి ఎన్ శ్రీరాములు, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఏ పద్మావతి హాజరై గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పి.నారాయణ స్వామి మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్నా బీజేపీ ప్రభుత్వం భారతదేశ చరిత్రలో గ్రామీణ కష్టజీవుల బతుకులకు ఎంతో మేలు చేసిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి ఒక చారిత్రక సందిగ్ధంలో పడేసిందన్నారు. ఉపాధి హామీని కాపాడుకోవడం కేవలం కూలీల బాధ్యతే కాదు ప్రజాస్వామ్యవాదులు, మేధావులు,రాజకీయ పార్టీలు, ఇతర ప్రజా





సంఘాలు అందరి బాధ్యత అన్నారు. ఈ పథకం ఉన్నప్పుడే వలసలు, ఆత్మహత్యలు తగ్గుతాయి. పేదవారి చేతుల్లో డబ్బులు చలామణి అయి కొనుగోలు శక్తి పెరుగుతుందన్నారు. పేదలకు సామాజిక న్యాయం ఆత్మగౌరవం కూడా పెరుగుతుందని,కొత్త బిల్లుకు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలన్నారు ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఎం. పార్వతి ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు. సి. లింగమయ్య, రమణయ్య, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై ఎల్ రామాంజనేయులు,' వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా నాయకులు సూర్యనారాయణ, నారాయణమ్మ, నగర సహాయ కార్యదర్శి వికే కృష్ణుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టం పునరుద్దరుణకు పూనుకుంటాం

–మహాత్మా గాంధీ 78వ వర్ధంతిలో సీపీఎం నాయకుల ప్రతిజ్ఞ

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : కేంద్రం ప్రభుత్వం రద్దు చేసిన.. గ్రామీణ వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించే... మహత్మ గాంధీ ఉపాధి హామీ చట్టంను తిరిగి పునరుద్దరణకు పూనుకుంటామని సీపీఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప, నగర కార్యదర్శి రామిరెడ్డిలు పేర్కొన్నారు. మహత్మ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని టవర్క్లాక్ వద్ద మహాత్మ గాంధ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ వ్యవసాయ కూలీల కోసం 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వాం వామపక్షాల మద్దతుతో పని గ్యారంటీ కల్పించే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తెచ్చిందన్నారు.ఈ చట్టం వల్ల ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీలు, సామాజిక తరగతులకు చెందిన భూముల అభివృద్ధి కోసం, సామూహిక మౌలిక సదుపాయాలు రోడ్లు, డ్రైనేజీలు, పాఠశాలలు, అంగన్వాడీ సెంటర్లు, సచి వాలయం ఒకటేమిటి గ్రామాల అభివృద్ధికి ఎంతో తోడ్పడిందన్నారు. అలాంటి జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని మోడీ ప్రభుత్వం వి బి జి రామ్ జి అనే





పేరుతో తెచ్చిన కొత్త చట్టం వల్ల పేదల హక్కుల ఉపాధిని దూరం చేస్తుందన్నారు.. కేంద్రం వాటాను తగ్గించి రాష్ట్రాలపై భారం మోపడం దుర్మార్గం అన్నారు.పేదలు, కష్టజీవులు అందరూ సమైక్యంగా పోరాటం చేయడం ద్వారా సాధించుకోవచ్చని మహాత్మా గాంధీ 78 వ వర్ధంతి సందర్భంగా ప్రతిజ్ఞ కార్యక్రమం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. ముత్తుజ, ఇర్ఫాన్ , ప్రకాష్ రెడ్డి ,వలీ నగర నాయకులు ఎన్జీఆర్ శ్రీను ,ఎర్రి స్వామి, వెంకటేశు ,జీవా, లతీఫ్, శంషాద్,శంకర, వరలక్ష్మి, లక్ష్మీనారాయణ, ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపండి

- ఎస్ టి యు

**హిందూపురం రూరల్ మేజర్ న్యూస్:-** ఉద్యోగ ,ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చొరవ చూపాలని ఎస్ టి యు , జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మునిసిపల్ అధ్యక్షుడు సమీవుల్లా ప్రధాన కార్యదర్శి రాము, మండల అధ్యక్షుడు డాక్టర్ రమేష్ బాబు నాయక్ స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు గ్రేడ్ 2 వీఆర్వో సూర్య నాగరాజు కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ప్రభుత్వం మేనిఫెస్టో లో ఇచ్చిన హామీల అమలు కోరుతూ ఎస్ టి యు దశల వారీ పోరాటాలకు పిలుపునిచ్చిందని అందులో భాగంగా శుక్రవారం సమస్యల పరిష్కారం చూపించాలని కోరారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరి 20 నెలలు కావస్తున్న నాటి ఎన్నికల హామీలను నెరవేర్చడంలో దాటవేటదోరణి అవలంబించడం సమంజసం కాదని తెలిపారు. 12 పిఆర్సీ రెండున్నర సంవత్సరాలు కాలాతీతమైన కనీసం పిఆర్సి కమిటీ వేయకపోవడం అన్యాయం అన్నారు. వెంటనే పిఆర్సి కమిషన్ నియమించి 30% మధ్యంతర భృతిని ప్రకటించి నష్ట నివారణా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు రావాల్సిన 30 వేల కోట్ల ఆర్థిక బకాయిలకు రోడ్ మ్యాప్ ప్రకటించి విడతల వారీగా ఉద్యోగుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ధరల సూచి ఆధారంగా ప్రతి ఆరు నెలలకు చెల్లించాల్సిన కరువు భత్యం కాలయాపన చేస్తూ నాలుగు డీఏలను పెండింగ్లో పెట్టారని వెంటనే ప్రకటించాలని డిమాండ్



చేశారు. పదవి విరమణ ఉద్యోగులు పదవీ విరమణ సౌలభ్యాల కోసం నెలల తరబడి ఎదురుచూపులు తప్పడం లేదని, ఉద్యోగికి పదవి విరమణ చేసిన మరుసటి రోజే పదవీ విరమణ సౌలభ్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. హామీ మేరకు సిపిఎస్ జిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మెమో 57 మేరకు 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని తెలిపారు.ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల జీవన భద్రతకు సంబంధించిన సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణి సరికాదని వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. లేనిపక్షంలో ఉద్యమ కార్యాచరణ ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వసీం జిల్లా కార్యదర్శి జబివుల్ల ,సురేష్ బాబు పిడి, మునిసిపల్ ఉపాధ్యక్షుడు రాయల్ హరి, తిరుపతయ్య పూర్వ ఆర్థిక కమిటీ సభ్యుడు రిటైర్డ్ ఉపాధ్యాయులు ప్రసాద్, గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్, విజయకుమార్ నాయక్, నూర్ మహమ్మద్,ఇమ్రాన్ అన్వర్,తులసి నాయక్, ఈశ్వర్ ఇజహార్ , పి ఫైరోజా , షహనాజ్, రిజ్వానా, మంజునాథ్, న రేంద్ర, మహేష్ ,రామతులసి , మహిళా ప్రెసిడెంట్ గాయత్రి,శ్యామ్, కిరణ్, నాగమణి, రవి నాయక్, మనోహర్ నాయక్, తదితర ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సన్మానం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. రమ పదవీ విరమణ కార్యక్రమం శుక్రవారం నగరంలో నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా జిల్లా గ్రంథాలయ చైర్మెన్ వడ్డేవెంకట్ , ట్రెజరర్ ఆఫీసర్ ఎస్తేరురాణి, జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నెహెమ్యా రెడ్డి వారి నాగరాజు సేవకులు మనష్షే, జాషువా జహంగీర్, జీవన్, శాంత వర్ధన్ , లాబాను, సురేష్ , విజయసింహా హాజరై గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి రమా దంపతులకు



శాలువా కప్పి, పూలమాలలు వేసి .. చిరు జ్ఞాపికను అందజేసి సన్మానించారు. దేవుని సేవకులు నెహెమ్యా నాగరాజు మాట్లాడుతూ విధి నిర్వహణలో 34 ఏళ్లుగా గ్రంథాలయాలు అభివృద్ధికి పి రమ ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం శేష జీవితాన్ని.. దేవుని సేవలోనూ ,ప్రజాసేవలోనూ గడపాలని దేవుడు తనకు దీర్ఘాయువును సుఖ జీవమును సంతోషమును.. సమాధానం ఇవ్వాలని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.